జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | ఆదివారం 9 ఆగస్టు 2026 | సంపుటి : 01 | సంచిక :206 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయనం సూర్యోదయం: 5.42 ; సూర్యాస్తమయం: 6.24 చంద్రోదయం: 1.46 ; చంద్రాస్తమయం: 2.20 తిథి: బహుళ దశమి ఉ. 11.13 వరకు, తదుపరి ఏకాదశి నక్షత్రం: రోహిణి మ. 3.18 వరకు, తదుపరి మృగశిర యోగం: ధ్రువం ఉ. 8.23 వరకు, తదుపరి వ్యాఘాతం తె. 5.20 వరకు, తదుపరి హర్షణం కరణం: భద్ర ఉ. 11.13 వరకు, తదుపరి బవ రా. 10.00 వరకు, తదుపరి బాలువ

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967


## వైసీపీవి దిగజారుడు రాజకీయాలు

- నిమ్మల రామానాయుడు
- డీఎస్సీ నియామకాలను అడ్డుకోవడానికి వైసీపీ 356 పిటిషన్లు వేయించిందన్న నిమ్మల
- జగన్ అండ్ కో రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని మండిపాటు
- ఐదేళ్ల పాలనలో ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయలేదో జగన్ చెప్పాలని డిమాండ్




**అమరావతి**

డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాలను అడ్డుకోవడానికి గతంలో 356 పిటిషన్లు వేయించిన వైసీపీ, ఇప్పుడు నిరుద్యోగుల పేరుతో ఆందోళనలు చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. పాలకొల్లు నియోజకవర్గంలో రూ.2 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఈరోజు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. డీఎస్సీపై - మిగతా3లో

## 'వికసిత్ భారత్' సాకారంలో యువతదే కీలక పాత్ర

- సవాళ్లే అవకాశాలుగా మారుతాయి
- నేర్చుకునే వాడు గెలుస్తాడు
- ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవంలో ప్రధాని మోదీ
- ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రతిష్టాత్మక పురస్కారాల ప్రదానం
- స్వావలంబన అనేది వికసిత్ భారత్ అభివృద్ధికి పునాది





## చైనా మ్యాప్ వార్‌కు భారత్ గట్టి కౌంటర్

- అరుణాచల్‌లో 27 ప్రాంతాలకు అధికారిక పేర్లు
- అరుణాచల్ ప్రదేశ్‌లో 27 ప్రాంతాలకు అధికారిక పేర్లు ఖరారు
- సర్వే ఆఫ్ ఇండియా మ్యాపుల్లో పేర్లను చేర్చిన కేంద్ర ప్రభుత్వం

## గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పటికప్పుడు
# తిప్పికొట్టాలి

- చేసిన మంచిని చెప్పకపోతే, తప్పుడు ప్రచారమే నిజమనుకుంటారు: చంద్రబాబు
- టీడీపీ యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం శిక్షణా తరగతులు
- ప్రభుత్వ పథకాలు, మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచన
- డీఎస్సీపై ప్రతిపక్షం చేసిన దుష్ప్రచారాన్ని సమర్థంగా ఎదుర్కొన్నామని వెల్లడి
- పార్టీలో క్రమశిక్షణ తప్పితే జీరో టాలరెన్స్ విధానం ఉంటుందని హెచ్చరిక



**అమరావతి**

ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో 'గొడ్డలి పార్టీ' చేస్తున్న కుట్రలు, దుష్ప్రచారాలను ఎప్పటికప్పుడు సమర్థంగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం నిర్వహించిన శిక్షణా తరగతులకు ఆయన హాజరై ప్రసంగించారు. కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకే ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి. అలా చేయకపోతే, తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే ప్రమాదం ఉంటుంది. అందుకే చిన్నపామునైనా పెద్ద కర్రతో కొట్టాలి. గొడ్డలి పార్టీ చేసే కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి" - మిగతా3లో

## దేశ స్వాతంత్ర్యం కోసం బీజేపీ, ఆర్ఎస్ఎస్ చేసిందేం లేదు



- నీతులు మాత్రమే చెబుతుంటారు
- స్వాతంత్ర్య ఉద్యమంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించింది
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శ
- బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు స్వాతంత్ర్య పోరాటంలో ఎలాంటి భాగస్వామ్యం లేదు
- రాహుల్ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారని ప్రశంస

# ఓటుకు ఈవీఎంలా.. బ్యాలట్ బాక్సులా?

- మున్సిపల్, పంచాయతీ ఎన్నికలు
- అతి త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగనుంది
- కోర్టు కేసుల్లో ఉన్న వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని సలహా
- అదేవిధంగా ఈ స్థానిక సంస్థల ఎన్నికలకు బ్యాలట్ బాక్సులు ఉపయోగించాలా? లేక ఈవీఎంలు వాడాలా? అన్న విషయంపై కూడా అధికారులు చర్చ
- ఎన్నికల తేదీ వచ్చేలోపే అంతా సిద్ధం చేసుకోవాలని ఎన్నికల కమిషనర్ ఆదేశం




**అమరావతి**

స్థానిక సంస్థల ఎన్నికల నగారా అతి త్వరలో మోగనుంది. దీనిపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అధికారులతో సమావేశమయ్యారు. 2021లో జరిగిన తీరును, ఇప్పుడు జరగనున్న విధానంపై చర్చించారు. కోర్టు కేసుల్లో ఉన్న వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని చెప్పారు. అదేవిధంగా ఈ స్థానిక సంస్థల ఎన్నికలకు బ్యాలట్ బాక్సులు ఉపయోగించాలా? లేక ఈవీఎంలు వాడాలా? అన్న విషయంపై కూడా అధికారులు చర్చించారు. ఎన్నికల తేదీ వచ్చేలోపే అంతా సిద్ధం చేసుకోవాలని ఎన్నికల కమిషనర్ ఆదేశించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ క్షణమైనా మున్సిపల్, పంచాయతీ ఎన్నికల నగారా మోగొచ్చని.. అధికారులు సిద్ధంగా - మిగతా3లో



## సరిహద్దులకు 1కి.మీ పరిధిలో విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయొద్దు

- కేంద్రం కొత్త మార్గదర్శకాలు జారీ
- ఎల్ఓసీ, ఎల్ఏసీ, అంతర్జాతీయ సరిహద్దులకు 1 కి.మీ. వరకు కొత్త ప్రాజెక్టులకు అనుమతి లేదు
- 50 కి.మీ. పరిధిని సున్నిత ప్రాంతంగా ప్రకటించిన కేంద్రం
- 50 కి.మీ.లోపు ప్రాజెక్టులకు హోంశాఖ అనుమతి తప్పనిసరి!

## ప్రభుత్వం పాలనను
# గాలికొదిలేసింది

- రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదు
- కూటమి ప్రభుత్వంపై షర్మిల ఫైర్
- ఏపీలో ఎల్‌నినో కారణంగా తీవ్ర వ్యవసాయ సంక్షోభం నెలకొందని షర్మిల ఆందోళన
- రాష్ట్రంలో 69 శాతం వర్షపాతం లోటు ఏర్పడిందని, 50 లక్షల ఎకరాలు ప్రభావితమయ్యాయని వెల్లడి
- రైతులకు నష్టపరిహారం, రుణాల రీషెడ్యూల్ సహా పలు డిమాండ్లు
- వెంటనే స్పందించకుంటే రైతులు, ఇతర వర్గాలతో కలిసి సర్కారు వెన్ను



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వ్యవసాయ సంక్షోభం నెలకొందంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఆమె విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు తాండవిస్తుంటే, ప్రభుత్వం రైతులను గాలికొదిలేసి రాజకీయాలు, పొగడ్త సభల్లో మునిగి తేలుతోందని ఆమె తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, కింజరాపు అచ్చెన్నాయుడితో పాటు ప్రధాని నరేంద్ర మోదీని ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియా వేదికగా ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ - మిగతా3లో




## మహిళా రిజర్వేషన్లకు షరతులెందుకు?

- రాహుల్, రిజిజు మధ్య మాటల యుద్ధం
- మహిళా రిజర్వేషన్ చట్టం అమలుపై కేంద్రాన్ని ప్రశ్నించిన రాహుల్ గాంధీ
- డీలిమిటేషన్ ప్రక్రియతో రిజర్వేషన్లను ఎందుకు ముడిపెడుతున్నారని ప్రశ్న

# ‘వికసిత్ భారత్’ సాకారంలో యువతదే కీలక పాత్ర

ప్రపంచం, సాంకేతికత వేగంగా మారుతున్నాయని, ఎవరైతే నిరంతరం నేర్చుకుంటారో వారే విజయం సాధిస్తారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. యువత నిత్య విద్యార్థుల్లాగా ఉంటూ, ఏదో ఒకటి తెలుసుకోవాలనే ఉత్సుకతను ఎల్లప్పుడూ సజీవంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. సవాళ్లను ఎదుర్కొనే ధైర్యం ఉన్నవారికి, అవే అవకాశాలుగా మారుతాయని పేర్కొన్నారు. భారత్ ప్రస్తుతం అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించే దిశగా అడుగులు వేస్తోందని, యువత కోసం కొత్త రంగాలు ఉద్భవిస్తున్నాయని చెప్పారు. దిల్లీ ఐఐటీ 57వ స్నాతకోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోదీ యువతను ఉద్దేశించి మాట్లాడారు. ఐఐటీ దిల్లీలో ప్రారంభించిన కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమాలకు మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఒకప్పుడు సెమీకండక్టర్ల రంగంలో భారత్ సత్తాను కొందరు శంకించారని, అయితే ఇప్పుడు తొలి సెమీకండక్టర్ యూనిట్‌లో ఉత్పత్తి ప్రారంభమైందని గుర్తుచేశారు. “ఈరోజు ప్రపంచం అత్యంత వేగంగా మారుతున్న తరుణంలో మీరు ఈ ఇన్‌స్టిట్యూట్ నుంచి బయటకు అడుగుపెడుతున్నారు. నేడు ప్రపంచ వ్యూహాత్మక సమీకరణాలు చాలా వేగంగా మారుతున్నాయి. గ్లోబల్ పవర్ బ్యాలెన్స్ కూడా అనుక్షణం మారుతోంది. దీని వెనుక ఉన్న అతిపెద్ద శక్తి టెక్నాలజీ వేగం. రానున్న 20 నుంచి 30 ఏళ్లలో ప్రపంచం ఎలా ఉంటుందని ఈరోజు ఎవరూ కచ్చితంగా చెప్పలేరు. కానీ , మార్పుల పర్వం వచ్చినప్పుడల్లా సవాళ్లు కూడా వస్తుంటాయి. అలాగే కొత్త అవకాశాలు కూడా పుట్టుకొస్తాయి. ప్రపంచం మారుతుంది, టెక్నాలజీ మారుతుంది, పరిశ్రమలు మారుతాయి, వృత్తులు కూడా మారుతాయి. కానీ వీటన్నింటి మధ్య నా మాట ఒకటి గుర్తుంచుకోండి. ఎవరైతే నిత్య విద్యార్థిగా ఉంటారో వారే గెలుస్తారు. జీవితంలో ఎప్పుడూ కుతూహలం కలిగి ఉండి,



వికసిత్ భారత్ కోసం విద్యార్థులు తమవంతు పాత్ర పోషించాలి. కొత్త సవాళ్లకు కొత్త పరిష్కారాలను కనుగొనే ధైర్యం ఎవరికైతే ఉంటుందో, ఆ సవాళ్లే వారికి అవకాశాలుగా మారుతాయి.”

**‘వికసిత్ భారత్’ సాకారంలో యువతదే కీలక పాత్ర**

‘వికసిత్ భారత్’ సాకారం చేయడంలో ?యువత తీసుకునే నిర్ణయాలే కీలక పాత్ర పోషిస్తాయని మోదీ పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా పురోగమిస్తున్నందున ప్రపంచ వ్యూహాత్మక సమీకరణాలు, అధికార సమతుల్యత నిరంతరం మారుతున్నాయని తెలిపారు. వికసిత్? భారత్ లక్ష్యాన్ని సాధించడానికి ఆర్థిక, సాంకేతిక, పారిశ్రామిక స్వావలంబన అవసరమని పిలుపునిచ్చారు. ప్రతి తరానికి కొన్ని సవాళ్లు, జాతీయ బాధ్యతలు ఉంటాయని, విద్యార్థులు తమ జీవితంలో రానున్న 35 ఏళ్లలో తీసుకునే నిర్ణయాలు ‘వికసిత్ భారత్’ ప్రయాణాన్ని ప్రభావితం చేస్తాయని తెలిపారు. యువ శక్తి తీసుకునే ప్రతి నిర్ణయం దేశానికి ఎలా ఉపయోగపడుతుంది, దేశ అవసరాలను ఎలా తీరుస్తుందనే కోణంలో ఉండాలని సూచించారు.

**స్వావలంబన అనేది వికసిత్ భారత్ అభివృద్ధికి పునాది**

ప్రతి రంగంలో స్వావలంబన అనేది వికసిత్ భారత్ అభివృద్ధికి పునాది అని మోదీ పేర్కొన్నారు. దేశంలో ‘చిప్ నుంచి షిప్’ వరకు ప్రతిదీ మన యువత చేతుల మీదుగానే తయారవుతుందని ఆయన నొక్కి చెప్పారు. డ్రోన్ వంటి సాంకేతిక రంగాల్లో యువత కొత్త అవకాశాలను సృష్టిస్తోందని తెలిపారు. వాటి సహాయంతో వ్యవసాయం, మందుల సరఫరా, దేశ రక్షణ, భద్రతలో సహాయపడుతున్నాయని చెప్పారు. యువ శక్తి ఆవిష్కరణల కోసం ఏఐ, డేటా కేంద్రాలు ఎదురుచూస్తున్నాయని, భారత్ సరికొత్త పరిశోధనలు కోరుకుంటోందని అన్నారు. అలాగే, అకాడమిక్ మౌలిక సదుపాయాలు మరింతగా పెంచామని, పరిశోధనల రంగానికి రూ.లక్ష కోట్ల నిధులు కేటాయించామని స్పష్టం చేశారు. కాగా, ఈ స్నాతకోత్సవంలో 587 మంది ్రాఎణ స్కాలర్లతో సహా మొత్తం 3వేల మందికి పైగా విద్యార్థులు తమ పట్టాలను అందుకున్నారు. విద్యార్థులకు రాష్ట్రపతి స్వర్ణ పతకం, డైరెక్టర్ స్వర్ణ పతకం, శంకర్‌దయాళ్ శర్మ స్వర్ణ పతకం, పర్‌ఫెక్ట్ టెన్ స్వర్ణ పతకాలను మోదీ బహుకరించారు.

**‘పరం ప్రజ్ఞ’ను ప్రారంభించిన ప్రధాని**

ఇదిలా ఉండగా, స్నాతకోత్సవ కార్యక్రమంలో భాగంగా ఐఐటీ దిల్లీ సోనిపత్ క్యాంపస్‌లో ఏఐ ఆధారిత సూపర్ కంప్యూటింగ్ కేంద్రమైన ‘పరం ప్రజ్ఞ’ను మోదీ ప్రారంభించారు. ఇది కృత్రిమ మేధ(ఏఐ) సామర్థ్యాలతో పనిచేసే అత్యంత ఆధునిక హై-పర్‌ఫార్మెన్స్ కంప్యూటింగ్ వ్యవస్థ. ఇది డేటా సైన్స్, అధునాతన కంప్యూటింగ్?, అంతర్విభాగ పరిశోధన రంగాల్లో సామర్థ్యాలను గణనీయంగా పెంచుతుందని ప్రధానమంత్రి కార్యాలయం పేర్కొంది.

# దేశ స్వాతంత్ర్యం కోసం బీజేపీ, ఆర్‌ఎస్ఎస్ చేసిందేం లేదు

బీజేపీ, ఆర్‌ఎస్ఎస్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ, ఆర్‌ఎస్ఎస్ ఎలాంటి పాత్ర పోషించలేదని ఆరోపించారు. స్వాతంత్ర్యం కోసం పోరాడింది కాంగ్రెస్ పార్టీయేనని, దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కూడా కాంగ్రెస్ నిరంతరం కృషి చేసిందని అన్నారు. ఈ మేరకు ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో శనివారం నిర్వహించిన బహిరంగ సభలో ఖర్గే పలు వ్యాఖ్యలు చేశారు

స్వాతంత్ర్యం పోరాటంలో బీజేపీ, ఆర్‌ఎస్ఎస్‌కు ఎలాంటి సహకారం లేదని ఖర్గే అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం జైలుకు వెళ్లిన ఆర్‌ఎస్ఎస్ సభ్యుడు ఎవరైనా ఉన్నారా? బీజేపీకి చెందిన వారు ఎవరైనా స్వాతంత్ర్యం ఉద్యమంలో జైలుకు వెళ్లారా? అంటూ ఆయన ప్రశ్నించారు. ఒకవేళ ఎవరైనా జైలుకు వెళ్లినా వారు తొలుత కాంగ్రెస్‌లో ఉండి ఆ తర్వాత అటువైపు వెళ్లిన వారై ఉంటారని వ్యాఖ్యానించారు. బీజేపీ నేతలెవరూ స్వాతంత్ర్యం ఉద్యమంలో పాల్గొన్న దాఖలాలు లేవని ఆరోపించారు.

**‘దేశభక్తిపై మాకు పాఠాలు చెబుతారా?’**

భారతదేశ చరిత్రలో స్వాతంత్ర్యం ఉద్యమంలో భాగస్వామ్యం లేకపోయినా బీజేపీ నేతలు కాంగ్రెస్‌కు దేశభక్తిపై పాఠాలు, నీతులు చెబుతుంటారని ఖర్గే విమర్శించారు. అసలైన దేశభక్తులు కాంగ్రెస్ పార్టీకి చెందినవారేనని అన్నారు. కాంగ్రెస్ ఎవరినీ భయపడదని, ఎవరూ తమను భయపెట్టలేరని స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం ఉద్యమంలో కాంగ్రెస్ పోషించిన పాత్రను ప్రజలు గుర్తుంచుకోవాలని ఆయన కోరారు.



**రాహుల్ గాంధీపై ప్రశంసలు**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటున్నారని ఖర్గే ప్రశంసించారు. యువత, రైతులు, విద్యార్థులు, పేదల సమస్యలను రాహుల్ గాంధీ నిరంతరం ప్రస్తావిస్తున్నారని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన దేశవ్యాప్తంగా ప్రజలను కలుస్తున్నారని పేర్కొన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ భారత్ జోడో యాత్ర చేపట్టారని ఖర్గే గుర్తు చేశారు. దేశ రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఆయన ప్రజల్లోకి వెళ్లారని అన్నారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు రాహుల్ నిరంతరం పర్యటిస్తున్నారని చెప్పారు. బీజేపీలో ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకునే నాయకుడు ఎవరైనా ఉన్నారా? అని ఖర్గే ప్రశ్నించారు.

**క్విట్ ఇండియా ఉద్యమంతోనే!**

1942 ఆగస్టు 8వ తేదీన మహాత్మా గాంధీ ప్రారంభించిన క్విట్ ఇండియా ఉద్యమాన్ని మల్లికార్జున ఖర్గే గుర్తు చేసుకున్నారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆ రోజు ఎంతో కీలకమైందని చెప్పారు. డూ ఆర్ డై, క్విట్ ఇండియా నినాదాలతో మహాత్మా గాంధీ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేశారని తెలిపారు. క్విట్ ఇండియా ఉద్యమంతో దేశ ప్రజల్లో బ్రిటిష్ పాలనపై వ్యతిరేకత మరింత పెరిగిందని అన్నారు. ప్రజలంతా ఒక్కటై స్వాతంత్ర్యం కోసం పోరాడారని చెప్పారు. చివరకు బ్రిటిష్ పాలకులు దేశాన్ని విడిచి వెళ్లాల్సి వచ్చిందని పేర్కొన్నారు. అలాంటి చారిత్రక రోజున హల్ద్వానీలో భారీ బహిరంగ సభ జరగడం ఆనందగా ఉందని అన్నారు.

**ఉత్తరాఖండ్ త్యాగాలను కొనియాడిన ఖర్గే**

ఉత్తరాఖండ్?ను దేవభూమిగా పేర్కొన్న మల్లికార్జున ఖర్గే, ఆ ప్రాంతానికి దేశ రక్షణలో కూడా ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. కుమావోం, గర్వాల్ రెజిమెంట్లు దేశవ్యాప్తంగా ఎంతో పేరు పొందాయని చెప్పారు. ఆ ప్రాంతం నుంచి ఎంతోమంది సైనికులు దేశ రక్షణ కోసం సేవలందించారని గుర్తు చేశారు. దేశానికి తొలి పరమ్ వీర్ చక్ర అవార్డు అందుకున్న వీర సైనికుడు కూడా ఆ ప్రాంతం నుంచే వచ్చారని ఖర్గే పేర్కొన్నారు. దేశ రక్షణలో ఉత్తరాఖండ్ ప్రజల పాత్రను ఆయన కొనియాడారు. సరిహద్దుల్లో దేశాన్ని కాపాడుకున్న సైనికులకు ప్రజలంతా గర్వపడాలని అన్నారు.

# సరిహద్దులకు 1కి.మీ పరిధిలో విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయొద్దు

దేశ సరిహద్దుల వెంబడి పునరుత్పాదక ఇంధన, విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. జాతీయ భద్రతకు ఎలాంటి ముప్పు తలెత్తకుండా సరిహద్దు ప్రాంతాల్లో సోలార్, విండ్, హైబ్రిడ్ ప్రాజెక్టుల ఏర్పాటును నియంత్రించాలని కేంద్ర హోంశాఖ నిర్ణయించింది. అందులో భాగంగా నియంత్రణ రేఖ, వాస్తవాధీన రేఖ, అంతర్జాతీయ సరిహద్దు నుంచి ఒక కిలోమీటర్ పరిధిలో కొత్తగా ఎలాంటి సౌర, పవన, హైబ్రిడ్ పునరుత్పాదక ప్రాజెక్టులను ఏర్పాటు చేయకూడదని శనివారం స్పష్టం చేసింది. సరిహద్దు నుంచి 50 కిలోమీటర్ల పరిధిని సున్నిత ప్రాంతంగా కేంద్ర హోంశాఖ గుర్తించింది. ఆ ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న అన్ని సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులకు కేంద్ర హోంశాఖ నుంచి భద్రతా అనుమతి తప్పనిసరి. అయితే సరిహద్దు నుంచి ఒక కిలోమీటర్ వరకు మాత్రం ఎలాంటి ప్రాజెక్టు కార్యకలాపాలకు అనుమతి ఉండదు. ఒక కిలోమీటర్ నుంచి 50 కిలోమీటర్ల మధ్య ప్రతిపాదించే ప్రాజెక్టుల భద్రతా అనుమతిని కేంద్ర హోంశాఖ కేసుల వారీగా పరిశీలిస్తుంది. అదే విధంగా అంతర్జాతీయ సరిహద్దు నుంచి ఒక కిలోమీటర్ నుంచి 20 కిలోమీటర్ల పరిధిలోని ప్రాజెక్టులకు రక్షణశాఖ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ అవసరం. ఆ అనుమతిని కూడా ప్రాజెక్టు స్వభావం, ప్రాంతం, భద్రతా పరిస్థితులను బట్టి కేసుల వారీగా పరిశీలిస్తారు.

**సరిహద్దు దేశాల సిబ్బందిపై ఆంక్షలు**

ప్రాజెక్టుల నిర్మాణం, అమలు కోసం సరిహద్దు దేశాలకు చెందిన ఇంజినీర్లు, సిబ్బంది, ఉద్యోగులు, కార్మికులను నియమించడంపైనా కేంద్రం ఆంక్షలు విధించింది. ముఖ్యంగా పాకిస్థాన్, బంగ్లాదేశ్, చైనాకు చెందిన వ్యక్తులను కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతి లేకుండా ప్రాజెక్టు పనుల్లో నియమించకూడదు. ప్రాజెక్టు అమలు సంస్థకు చెందిన సిబ్బందిని క్షేత్రస్థాయిలోకి పంపించే ముందు వారి వివరాలను ముందస్తుగా ధ్రువీకరించాల్సి ఉంటుంది. అంతర్జాతీయ సరిహద్దు వద్ద విధులు నిర్వహిస్తున్న స్థానిక పోలీసులు, సరిహద్దు భద్రతా దళం ఇచ్చే సూచనలను ప్రాజెక్టు సిబ్బంది తప్పనిసరిగా పాటించాలి. విదేశీ పౌరులు సరిహద్దు ప్రాంతాల్లోకి ప్రవేశించినప్పుడు వారి కదలికలను పర్యవేక్షించాలని మార్గదర్శకాల్లో కేంద్రం పేర్కొంది.

ప్రాజెక్టు నిర్మాణ పనులను పర్యవేక్షించేందుకు ప్రత్యేక పోలీసు ఔట్‌పోస్టును ఏర్పాటు చేయాలని కూడా సూచించింది.



సరిహద్దు ప్రాంతాల్లో ప్రాజెక్టుల కోసం కేటాయించిన భూమిని విదేశీ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా బదలాయించకూడదని హోంశాఖ స్పష్టం చేసింది. ఇందుకు కేంద్ర హోంశాఖ భద్రతా అనుమతి కూడా తీసుకోవాలి. ప్రాజెక్టులో విదేశీ పెట్టుబడులు ఉంటే అదనంగా పరిశ్రమల ప్రోత్సాహం, అంతర్గత వాణిజ్య విభాగం కు దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విధానానికి అనుగుణంగా సంబంధిత అనుమతులు పొందాల్సి ఉంటుంది.

**దరఖాస్తు ప్రక్రియలో మార్పులు**

సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న అన్ని సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులకు సంబంధించిన దరఖాస్తులను కేవలం కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖకే సమర్పించాలి. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయింపునకు ఇచ్చిన సూత్రప్రాయ ఆమోదంతో పాటు ప్రాజెక్టు ప్రాంతానికి సంబంధించిన పూర్తి వివరాలను కూడా దరఖాస్తులో పేర్కొనాలి. కొత్త, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖ ఈ ప్రతిపాదనలను భద్రతా అనుమతి కోసం హోంశాఖకు, అవసరమైన చీూజ కోసం రక్షణశాఖకు పంపుతుంది. హోంశాఖ భద్రతా అనుమతి, రక్షణశాఖ నుంచి చీూజ వచ్చిన తర్వాతే ప్రాజెక్టుపై తుది నిర్ణయాన్ని ప్రాజెక్టు ప్రతిపాదకులకు తెలియజేస్తారు. సరిహద్దు వెంబడి ప్రాజెక్టు నిర్మాణాలు చాలా దూరం వరకు అంతర్జాతీయ సరిహద్దుకు సమాంతరంగా విస్తరించకుండా భూమి కేటాయింపులు ఉండేలా చూడాలని కొత్త, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖకు సూచించారు.

**యాంటీ డ్రోన్ వ్యవస్థ తప్పనిసరి**

సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ప్రాజెక్టులు సమగ్ర భద్రతా ఏర్పాట్లు కలిగి ఉండాలి. యాంటీ డ్రోన్ వ్యవస్థ వంటి భద్రతా పరికరాలను ఏర్పాటు చేయాలి. వీటిని కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (జ×ూఫీ) లేదా రాష్ట్ర పోలీసులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి. ఆ భద్రతా పరికరాల ఏర్పాటు, నిర్వహణకు అయ్యే ఖర్చును మాత్రం ప్రాజెక్టు ప్రతిపాదకులే భరించాలి. అత్యవసర పరిస్థితుల్లో సరిహద్దు భద్రతా దళాలు, సాయుధ బలగాలు ఉపయోగించుకునేలా ప్రాజెక్టు ప్రాంతంలో తగినంత వెడల్పైన రహదారులను ఏర్పాటు చేయాలని కూడా కేంద్రం సూచించింది. సరిహద్దుకు సమీపంలోని సున్నిత ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలను ఆకర్షించే విధంగా వసతి గృహాలు, క్యాంటీన్లు, హౌసింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయకూడదని మార్గదర్శకాలు చెబుతున్నాయి. భద్రతా పరంగా సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న సౌకర్యాలను ఈ ప్రాంతంలో అనుమతించకూడదు. హోటళ్లు, వసతి సదుపాయాలు సరిహద్దు నుంచి కనీసం 5 కిలోమీటర్ల దూరంలో ఉండాలి. అయితే క్యాంటీన్లను ప్రాజెక్టు ప్రాంగణంలోనే ఏర్పాటు చేసుకోవచ్చు.

**నిర్మాణాల ఎత్తుపైనా పరిమితి**

సరిహద్దు ప్రాంతాల్లో సివిల్ నిర్మాణాల ఎత్తుపై కూడా కేంద్రం పరిమితులు విధించింది. సరిహద్దు నుంచి 1 నుంచి 8 కిలోమీటర్ల పరిధిలో నిర్మాణాల ఎత్తు గరిష్ఠంగా 3 మీటర్లు ఉండాలి. 8 నుంచి 20 కిలోమీటర్ల పరిధిలో 5 మీటర్లకు, 20 నుంచి 50 కిలోమీటర్ల పరిధిలో 15 మీటర్లకు ఎత్తును పరిమితం చేశారు. ప్రాజెక్టుల నిర్వహణ, కార్యకలాపాలకు సంబంధించిన సివిల్ మౌలిక సదుపాయాలకు ఆ నిబంధనలు వర్తిస్తాయి. ఆ కొత్త మార్గదర్శకాలు జారీ చేయడానికి ముందే కేంద్ర హోంశాఖ నుంచి భద్రతా అనుమతి పొందిన ప్రాజెక్టులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని హోంశాఖ స్పష్టం చేసింది. అలాగే రక్షణశాఖ నుంచి ఇప్పటికే చీూజ పొందిన ప్రాజెక్టులకు కూడా కొత్తగా దరఖాస్తు అవసరం లేదు. సరిహద్దు ప్రాంతాల్లో సౌర, పవన, హైబ్రిడ్ ఇంధన ప్రాజెక్టులకు సంబంధించి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తుండటంతో ఆ మార్గదర్శకాలను రూపొందించినట్లు హోంశాఖ తెలిపింది.

## ‘మహిళా రిజర్వేషన్లకు షరతులెందుకు?’

మహిళా రిజర్వేషన్ల అమలుపై అధికార, ప్రతిపక్షాల మధ్య మరోసారి మాటల యుద్ధం మొదలైంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ ఎలాంటి షరతులు లేకుండా మద్దతు ఇవ్వాలని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ఎంపీ రాహుల్ గాంధీ గట్టిగా స్పందించారు. మహిళలకు శాసనసభల్లో రిజర్వేషన్లు కల్పించే 2023 నాటి చట్టాన్ని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ల అమలును లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అయిన డీలిమిటేషన్‌తో ఎందుకు ముడిపెడుతున్నారని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా ఈ విషయం తనకు మరింత బాగా తెలిసి ఉండాలని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. 2023లో పార్లమెంటు ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టానికి కాంగ్రెస్ పూర్తి మద్దతు ఇచ్చిందని గుర్తుచేశారు. బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించే సమయంలో కాంగ్రెస్ తన వైఖరిని స్పష్టంగా వెల్లడించిందన్నారు. అయితే చట్టం ఆమోదమై దాదాపు మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఇప్పుడు దాని అమలును డీలిమిటేషన్‌తో అనవసరంగా ముడిపెట్టాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. 2023 నాటి చట్టాన్ని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

**అసలేం జరిగిందంటే?**

మహిళా శక్తి గురించి రాహుల్ గాంధీ మాట్లాడిన వీడియోను కాంగ్రెస్? ఎక్స్?లో విడుదల చేసింది. అందులో భారత మహిళల శక్తి బందీగా ఉండిపోయిందని, రాజకీయాలు, వ్యాపారాల్లోనే కాదు, సొంతింట్లో కూడా తమను తాము వ్యక్తపరచుకునే అవకాశం దొరకట్లేదని అన్నారు. కనీసం ఊహించుకునే స్వేచ్ఛ లేదని, వీధుల్లో సౌకర్యవంతంగా నడవలేకపోతున్నారని పేర్కొన్నారు. మహిళలు తమను తాము వ్యక్తపరచుకోలేని ఏ దేశమూ విజయం సాధించలేదని భావిస్తున్నట్లు చెప్పారు. మహిళల భాగస్వామ్యం లేకపోతే, వారి గళం వినిపించే అవకాశం రాకపోతే, మన దేశం అసంపూర్ణంగా, కుంటుపడిన స్థితిలోనే ఉంటుందని అన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా చేయడమే తాను చేసే రాజకీయాల్లో కీలకమైన అంశమని అన్నారు.

**రాహుల్ ఆలోచనా విధానంలో మార్పు : కిరణ్ రిజిజు**

దీనిపై కిరణ్ రిజిజు స్పందిస్తూ కాంగ్రెస్?పై విమర్శలు చేశారు. మహిళల విషయంలో రాహుల్ గాంధీ ఆలోచనా విధానంలో మార్పు కనిపిస్తోందని తెలిపారు. అదే స్ఫూర్తితో మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ షరతులు లేని మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ వ్యాఖ్యలకే రాహుల్ గాంధీ తాజాగా సమాధానమిచ్చారు. కాంగ్రెస్ ఇప్పటికే బిల్లుకు మద్దతు తెలిపిందని, కొత్తగా మద్దతు ప్రకటించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. బదులుగా ఆమోదించిన చట్టాన్ని అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు.

**మహిళలకు 33 శాతం రిజర్వేషన్**

2023లో తీసుకొచ్చిన నారీ శక్తి వందన్ అధినియమ్ ద్వారా లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ప్రతిపాదన ఉంది. మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచడం ఈ చట్టం ప్రధాన ఉద్దేశం. ఈ చట్టం పార్లమెంటులోని రెండు సభల్లోనూ ఆమోదం పొందింది. అయితే దాని అమలుకు సంబంధించిన తదుపరి ప్రక్రియ ముందుకు సాగలేదు. రాజ్యాంగ సవరణకు సంబంధించిన 131వ సవరణ బిల్లు లోక్‌సభలో అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ సాధించలేక ఏప్రిల్ 17న విగిపోయింది. మహిళా రిజర్వేషన్ల అమలును డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత చేపట్టాలన్న నిబంధనపై కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన రెండింటినీ ఒకదానితో ఒకటి అనుసంధానం చేయకూడదన్నది విపక్షాల ప్రధాన డిమాండ్. లోక్‌సభలో రాష్ట్రాల వారీగా స్థానాల సంఖ్యను పునఃపరిశీలించే డీలిమిటేషన్ ప్రక్రియపై కూడా విపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా జనాభా నియంత్రణలో ముందున్న రాష్ట్రాలకు భవిష్యత్తులో ప్రాతినిధ్యం తగ్గే అవకాశం ఉందన్న వాదనలతో ఈ అంశంపై రాజకీయ చర్చ కొనసాగుతోంది.

## చైనా మ్యాప్ వార్‌కు భారత్ గట్టి కౌంటర్..

అరుణాచల్ ప్రదేశ్ విషయంలో చైనా దూకుడుకు కళ్లెం వేస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 27 వ్యూహాత్మక ప్రాంతాలకు అధికారికంగా పేర్లను ఖరారు చేసింది. ఈ పేర్లను సర్వే ఆఫ్ ఇండియా మ్యాపుల్లో చేర్చనున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ జాబితాలో అప్పర్ సుబన్‌సిరి జిల్లాలోని లాంగ్జు, మాజా, బిసా వంటి కీలక సరిహద్దు గ్రామాలు ఉన్నాయి. వీటితో పాటు, జో లా, రిజా లా, పుకుర్ లా, థాగ్ లా అనే నాలుగు పర్వత కనుమలు, ఎత్తైన సంభో సరోవర్ సరస్సు, షేర్-ఎ-థాపా స్మారక చిహ్నం వంటి ప్రదేశాలు కూడా ఉన్నాయి. అంజావ్, చాంగ్‌లాంగ్, వెస్ట్ కామెంగ్, లోహిత్, తవాంగ్ జిల్లాల్లోని పలు ప్రాంతాలకు కూడా పేర్లను స్థిరీకరించారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని ప్రాంతాలకు చైనా పదేపదే కొత్త పేర్లు పెడుతూ వివాదం సృష్టిస్తున్న నేపథ్యంలో, భారత్ ఈ చర్యలు చేపట్టింది. ఈ ప్రాంతాలపై స్పష్టత ఇవ్వడం, ప్రజలకు అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని ప్రభుత్వం పేర్కొంది. ఈ ప్రదేశాల్లో చాలా వరకు ఇప్పటికే భారత సైనిక మ్యాపుల్లో ఉన్నాయని, ఇప్పుడు సర్వే ఆఫ్ ఇండియా మ్యాపుల్లో చేర్చడం ద్వారా ప్రాదేశిక సరిహద్దులపై ఎలాంటి అస్పష్టత లేకుండా పోతుందని అధికారులు వివరించారు. 1959 నాటి లాంగ్జు ఘటన, 1962 యుద్ధంతో సంబంధం ఉన్న చారిత్రక ప్రదేశాలు కూడా ఈ జాబితాలో ఉండటం గమనార్హం. పేర్లు మార్చినంత మాత్రాన అరుణాచల్ ప్రదేశ్ తమ అంతర్భాగమన్న వాస్తవం మారదని భారత్ ఎప్పటికప్పుడు స్పష్టం చేస్తూనే ఉంది. ఈ తాజా నిర్ణయంతో తన ప్రాదేశిక సమగ్రత విషయంలో భారత్ ఎంత దృఢంగా ఉందో మరోసారి స్పష్టమైంది.

## ఒక సగం అక్కడ, మరో సగం ఇక్కడ

## రెండు జిల్లాల బార్డర్‌లో ప్రైమరీ స్కూల్

ఆ స్కూల్ రెండు జిల్లాల సరిహద్దులో ఉంది. పాఠశాలలో కొంత భాగం ఒక జిల్లాలో, ఇంకొక భాగం మరో జిల్లాలో ఉంది. అలాగే ఆ పాఠశాలను నిర్వహిస్తున్న జిల్లాలోని విద్యార్థులు ఆ స్కూల్‌లో చదవట్లేదు. పొరుగు జిల్లా స్టూడెంట్స్ అందులో విద్యనభ్యసిస్తున్నారు. ఇంతకీ ఆ స్కూల్ పేరేంటి? అది ఎక్కడుంది? ఏయే జిల్లాల బార్డర్‌లో ఉంది? తదితర విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం. బిహార్‌లోని పట్నా, నలంద జిల్లాల సరిహద్దులోని దక్షిణ్‌పుర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉంది. పరిపాలనాపరంగా ఆ పాఠశాల పట్నా జిల్లాలోని బెల్చి-కొరారి పంచాయతీ పరిధిలోకి వస్తుంది. అయితే ఆసక్తికరమైన విషయమేమిటంటే ఇక్కడ చదువుతున్న విద్యార్థులందరూ నలంద జిల్లాలోని హర్నౌట్ ప్రాంతానికి చెందినవారు. దక్షిణ్‌పుర్ గ్రామంలోని ఈ ప్రాథమిక పాఠశాల తూర్పు భాగం పట్నా జిల్లాలో ఉండగా, పశ్చిమ భాగం నలంద జిల్లా పరిధిలోకి వస్తుంది. దశాబ్దాల క్రితం ఏర్పాటైన ఈ స్కూల్‌ను పట్నా జిల్లా యంత్రాంగమే నిర్వహిస్తోంది. ఈ విచిత్రమైన సరిహద్దు విభజన వల్ల విద్యార్థులు, గ్రామస్థులు, స్కూల్ టీచర్స్ గందరగోళానికి గురవుతున్నారు. దక్షిణ్‌పుర్ ప్రాథమిక పాఠశాలలో మొత్తం 52 మంది పిల్లలు చదువుతున్నారని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అంజలి కుమారి తెలిపారు. రోజువారీ హాజరు సగటున 40-43 మంది వరకు ఉంటుందని పేర్కొన్నారు. తాము పట్నా జిల్లాలో ఉద్యోగం పొందామని చెప్పారు. అయితే తమ స్కూల్‌లో చదివే విద్యార్థుల ఆధార్ కార్డులలో వారి చిరునామాలో జిల్లా పేరు నలంద అని ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థులందరూ నలంద జిల్లా నుంచి తమ స్కూల్‌కు చదువుకోవడానికి వస్తారని వెల్లడించారు. రెండు జిల్లాల బార్డర్‌లో ఉన్న ఈ గ్రామంలో సుమారు 50 కుటుంబాలు నివసిస్తున్నాయని అన్నారు. అయితే గ్రామస్థులు, విద్యార్థులు సరైన మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. “విద్యార్థులు స్కూల్‌కు రావడానికి సరైన రహదారి లేదు. వర్షాకాలంలో మట్టి రోడ్డు బురదమయమవుతోంది. అంతేకాకుండా గ్రామస్థుల్లో అవగాహన లోపం వల్ల దారి వెంబడి చెత్తాచెదారం పేరుకుపోతోంది. ఇంట్లో మరుగుదొడ్లు ఉన్నప్పటికీ వారు రోడ్డు పక్కనే బహిరంగంగా మలవిసర్జన చేస్తున్నారు. దీనివల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాతో పాటు మరో టీచర్ ఈ స్కూల్‌లో పనిచేస్తున్నారు. ప్రభుత్వం రోడ్డును వేయాలి. అలాగే స్కూల్‌లో ఉపాధ్యాయుల సంఖ్యను పెంచాలి” అని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అంజలి కుమారి విజ్ఞప్తి చేశారు.

# మళ్లీ పాత నియోజకవర్గాల కోసం డిమాండ్

**విజయవాడ :** వైసీపీ నేతలు తమ పాత నియోజకవర్గాలను కేటాయించాలని పార్టీ హైకమాండ్ పై వత్తిడి తెస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలంటే ఖచ్చితంగా కూటమి పార్టీలకు గట్టి పోటీని ఇవ్వాలంటే తమకు పాత నియోజకవర్గాలకు పంపాలని కోరుతున్నారు. ఈ వాయిస్ ఇటీవల కాలంలో పార్టీ అధినేత జగన్ వద్ద ఎక్కువగా వినిపిస్తుంది. జగన్ జిల్లాల పర్యటనలకు వచ్చినప్పుడు కానీ, తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశమయినప్పుడు కానీ ఇదే విషయాన్ని పదే పదే ప్రస్తావిస్తున్నారట. తమకు ఇష్టం లేని, పరిచయాలు లేని నియోజకవర్గాల్లోనే కొనసాగిస్తే లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీకి ఇబ్బందికరమైన పరిస్థితులుంటాయని హెచ్చరిస్తున్నారట. తర్వాత తమను నిందించి, ఓటమిని తమ ఖాతాల్లో వేయవద్దని కోరుతున్నట్లు తెలిసింది. 2024 ఎన్నికలకు వైసీపీ అనేక ప్రయోగాలు చేసింది. అందులో ఒకటి మంత్రులతో పాటు ఎమ్మెల్యేలను వారి సొంత నియోజకవర్గాల నుంచి తప్పించి కొత్త నియోజక వర్గాలకు అభ్యర్థులుగా పంపింది. కొత్త అభ్యర్థులయితే.. స్థానికంగా ఉండే అసంతృప్తి నుంచి బయటపడి గెలవచ్చని నాడు జగన్ తీసుకున్న నిర్ణయం ఫలించలేదు. ఒకరకంగా చెప్పాలంటే ఆ బదిలీ వ్యూహం వికటించిందనే చెప్పాలి. మంత్రులుగా ఉన్న విడదల రజని, తానేటి వనిత, మేకపాటి సుచరిత, ఆదిమూలం సురేష్, అనిల్ కుమార్ యాదవ్, వెల్లంపల్లి శ్రీనివాస్ తో పాటు అనేక మంది ఎమ్మెల్యేలను మార్చి జగన్ నాడు పెద్ద ప్రయోగమే చేశారు. కానీ ఇష్టం లేకుండానే అక్కడకు వెళ్లిన నేతలు దాదాపుగా అందరూ ఓటమి పాలయ్యారు. వైసీపీకి కేవలం పదకొండు స్థానాలకే పరిమితమై ప్రతిపక్ష కూడా హోదా దక్కకపోవడానికి ఈ మార్పిడి నిర్ణయమూ ఒక కారణమంటున్నారు... దీంతో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ లోజరగనున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలలో గెలవాలంటే తమ పాత నియోజకవర్గాలకు పంపాలని వైసీపీ నేతలు నాయకత్వానికి మొర పెట్టుకుంటున్నారు. కానీ జగన్ మాత్రం ఇప్పటి వరకూ దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. స్థానిక సంస్థల ఎన్నికల సమయం ముంచుకొస్తుండటంతో జగన్ విజయవాడ వచ్చినప్పుడల్లా కలసి తమ బాధను చెప్పుకుంటున్నారు. అయితే నవ్వడం మినహా జగన్ నుంచి నిర్ణయం వెలువడక పోవడంతో కొంత ఇబ్బంది కరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కొత్త నియోజకవర్గాల్లో ఓటమి తర్వాత ఆ నేతలు క్యాడర్ కు దూరంగా ఉంటూ వస్తున్నారు. అలాగే తమకు బలం ఎక్కడ ఉంది? ఎక్కడ ప్రతిపక్షం బలంగా ఉందన్న విషయం తెలియదని, అందుకే తమకు ఓల్డ్ ఈజ్ గోల్డ్ అని చెబుతున్న నేతల మొర జగన్ పట్టించుకుంటారా? లేదా? అన్నది చూడాలి.



**గెలుపే ధ్యేయంగా వైసీపీ వ్యూహం**

వచ్చే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా వైసీపీ వ్యూహం మార్చిందా అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో వైసీపీ నేతల వ్యాఖ్యలతో పాటే, నిరసనలు, ఆందోళనల్లో వినిపిస్తున్న ఆ పేరే.. దీనికి బలం చేకూరుస్తోంది. తాజాగా డీఎస్సీ అక్రమాలపై చేపట్టిన రిలే నిరాహార దీక్షా శిబిరాలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపిస్తూ వైసీపీ అధినేత వైఎస్ జగన్ చేసిన ట్వీట్‌లోనూ ఇదే పదం కనిపించడంతో.. రాజకీయ నిపుణులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. 2029 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యూహం మార్చిందా.. ఢిల్లీ ప్రభావం ఏపీలోని గల్లీపైనా పడిందా.. అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంపై ఢిల్లీ వేదికగా సాగిన జెన్ జీ ఉద్యమం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. చివరకు కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి.. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామాచేయించింది కూడా. ఈ ఉద్యమంతో రాజకీయాల్లో జెన్ జీ పాత్ర ఏమిటనే దానిపై పొలిటికల్ పార్టీలకు ఓ క్లారిటీ వచ్చింది. దీంతో అన్ని పార్టీలు కూడాజెన్ జీలను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. వారి సమస్యలపై ప్రధానంగా దృష్టి పెడుతున్నాయి. ఈ క్రమంలోనే ఏపీలోని యువతరాన్ని తమవైపు ఆకర్షించేందుకు వైసీపీ ప్రయత్నిస్తోంది. యువత, విద్యార్థుల సమస్యలను లేవనెత్తుతోంది. నీట్ తరహాలోనే ఏపీలో డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ వైసీపీ ఆరోపిస్తోంది. జెన్ జీ ఉద్యమం ముందు వరకూ డీఎస్సీలో అక్రమాలపై వైసీపీ సాగించిన పోరాటం.. ప్రధాన్ రాజీనామా అనంతరం దేశవ్యాప్తంగా మారిన పరిస్థితుల కారణంగా కొత్త రూపు తీసుకుంది. వైసీపీ చేసే నిరసన కార్యక్రమాలు, ఆందోళనలలోనూ జెన్ జీ పేరును వైసీపీ నేతలు ఎక్కువగా ప్రచారంలోకి తీసుకువస్తున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇటీవల పొగాకు రైతులను పరామర్శించేందుకు తూర్పుగోదావరి జిల్లా దేవరాపల్లిలో పర్యటించారు. జగన్ పర్యటనకు జెన్ జీల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని... యువతరం పెద్ద సంఖ్యలో జగన్ కార్యక్రమానికి హాజరయ్యారని వైసీపీ నేతలు సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇప్పుడు డీఎస్సీ అక్రమాలపై వైసీపీ చేపడుతున్న రిలే నిరాహార దీక్షల వద్ద జెన్ జీ ప్రస్తావన తేవడం మారిన వైసీపీ స్ట్రాటజీకి నిదర్శనమనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

# వచ్చే జనాలు ఓట్లుగా మారుతాయా

**కాకినాడ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్కడకు వెళ్లినా జనం పోటెత్తుతున్నారు. ప్రాంతాలకు అతీతంగా ఆయనకు జేజేలు కొడుతున్నారు. కానీ ఆ జేజేలు ఓట్ల రూపంలో మారతాయా? అన్నది పెద్ద డౌటు. ఎందుకంటే జగన్ పర్యటనలకు వచ్చిన జనం ఎన్నికల సమయంలో ఓట్లు వేస్తారన్న గ్యారంటీ లేదు. జన సమూహాన్ని చూసి ఇక తాము గెలిచినట్లేనని వైసీపీ సీనియర్ నేతలు మాత్రం మురిసి పోవడం లేదు. ఎందుకంటే జగన్ కు ఇప్పటి నుంచి కాదు. 2012లో వైసీపీ పార్టీ పెట్టిన నాటి నుంచి జగన్ ఎక్కడ పర్యటనలకు వెళ్లినా వేలాది మంది వస్తున్నారు. స్థానిక నేతలు వారిని తరలిస్తున్నారా? లేక స్వచ్ఛందంగా తరలివస్తున్నారా? అన్నది పక్కన పెడితే వారిని చూసి గెలిచేస్తామనుకుంటే అంతకు మించిన వెర్రితనం మరొకటి ఉండదన్న కామెంట్స్ వినపడుతున్నాయి. మరో మెగా డీఎస్సీ.. ఎప్పుడంటే? బయటకు వస్తే చాలు... గత పధ్నాలుగేళ్ల నుంచి జగన్ బయటకు వస్తే చాలు.. అది ఏ పర్యటన అయినా.. ఏ ప్రాంతమయినా తండోపతండాలుగా తరలి వస్తున్నారు. కానీ జగన్ గెలిచింది కేవలం 2019 మాత్రమేనన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. జగన్ కు వచ్చే జనాలను చూసిన వారికి ఎవరికైనా ప్రతి ఎన్నికల్లో జగన్ గెలుస్తారని భావిస్తారు. కానీ 2014, 2024లోదారుణ ఓటమికి గల కారణాలను మాత్రం ఇప్పటికీ వైసీపీ అధినేత జగన్ తెలుసుకోలేకపోతున్నారని అంటున్నారు. అనేక అంశాలు ఎన్నికలలో ప్రభావితం చేయనున్నాయి. కేవలం జన బలం మాత్రమే కాదు. యాటిట్యూడ్, విధానాలు, అభ్యర్థి ఎంపిక వంటి అంశాలు కీలకంగా పనిచేస్తాయి. అంతే తప్ప జనం వచ్చినంత మాత్రాన గెలిచినట్లు కాదని, రానంత మాత్రాన ఓడినట్లు కాదని కొందరు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. జగన్ పర్యటనల్లో జనసందోహాన్ని చూసిన వారు ఎవరైనా ఇంత ఫాలోయింగ్ ఏంటి సామీ అని ఆశ్చర్యపడకమానరు. ఇటీవల కాలంలో ఆయన వరసగా పర్యటనలు చేస్తున్నారు. శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల్లో జగన్ పర్యటనలు వైసీపీ నేతల మాటల్లో సూపర్ సక్సెస్ అయ్యాయి. నిజమే.. సూపర్ సక్సెస్ అయింది నిజమే కాని దాని వల్ల అధికారం లభిస్తుందా? అన్నది పెద్ద సందేహం. ఎందుకంటే ఎన్నికల్లో ఎలక్షనీరింగ్ ముఖ్యం. ఇందులో టీడీపీని కొట్టేవారు లేరు. ఒక స్కెచ్ ప్రకారం, చంద్రబాబు వ్యూహాల ప్రకారం ఎన్నికల వేళ ఫలితం తారుమారయ్యేటట్లు చేయగలరు. అందుకే జనాన్ని చూసి గెలిచామని ఊహించుకుని ఊహల లోకంలో విహరించడం కంటే ...క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ కమిటీలను బలోపేతం చేసుకోవడం, అభ్యర్థుల ఎంపిక సక్రమంగా చేయడం, ప్రత్యర్థుల ఎత్తులు ముందుగానే పసిగట్టి వాటికి పై ఎత్తులు వేస్తేనే గెలవగలమని ఉత్తరాంధ్ర సీనియర్ నేత ఆఫ్ ది రికార్డుగా వ్యాఖ్యానించడాన్ని ఎవరూ కాదనలేరు. ఈ విషయాన్ని జగన్ తెలుసుకుంటే మంచిదని అంటున్నారు. కొన్నిచోట్ల వైసీపీ పోస్టర్లపై జెన్జీ వార్ అంటూ ముద్రిస్తుండటం గమనార్హం. తాజాగా వైఎస్ జగన్ చేసిన ట్వీట్‌తో వైసీపీ వ్యూహం మారిందనే క్లారిటీ వచ్చిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. డీఎస్సీ అక్రమాలపై విజయవాడలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఎమ్మెల్యే, అతని అనుచరులు దాడి చేసి ధ్వంసం చేశారని జగన్ ఆరోపించారు. పోలీసుల కళ్లముందే, వారి సమక్షంలోనే టెంట్లు లాగిపడేశారని.. మా మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణుతో పాటు యువతను లక్ష్యంగా చేసుకుని రాళ్లు, కోడిగుడ్లు, టమాటాలతో దాడి చేశారని జగన్ ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా చాలా చోట్ల నిరసన శిబిరాలపై దాడులు చేశారన్న జగన్.. ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కును నిరుద్యోగ యువతకు లేకుండా చేశారని ఆరోపించారు. దీక్షా శిబిరాలను ధ్వంసం చేసి, నిరసనకారులను అరెస్టు చేసి, నిరుద్యోగ యువతలో రగులుతున్న ఆగ్రహాన్ని అణచివేయలేరని.. ఆంధ్రప్రదేశ్ గొంతును మూయలేరంటూ జగన్ ట్వీట్ చేశారు. ఈ నేపథ్యంలో జగన్ ట్వీట్ 2029 ఎన్నికలకు వైసీపీ స్ట్రాటజీని తెలియజేస్తోందని పొలిటికల్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వైసీపీ నిరసనలు, ఆందోళన కార్యక్రమాల వైపు యువతరాన్ని ఆకర్షించి, వారి భాగస్వామ్యులను చేసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడమే కాకుండా వచ్చే ఎన్నికల్లో విజయఢంకా మోగించాలనే ఆలోచనలో ఉన్నట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు



## తెరపైకి మంత్రివర్గ ప్రక్షాళన

**విజయవాడ:** రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి మంత్రివర్గ ప్రక్షాళన అంశం ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యాక ప్రభుత్వం కేబినెట్‌లో మార్పులు చేపట్టే అవకాశం ఉందనే ప్రచారం అధికార వర్గాలు, రాజకీయ విశ్లేషకుల మధ్య జోరుగా సాగుతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల మంత్రులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో పనితీరుపై స్పష్టమైన సందేశం ఇచ్చినట్లు రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఈ వ్యాఖ్యలను భవిష్యత్‌లో జరిగే మంత్రివర్గ మార్పులకు సంకేతాలుగా పలువురు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం స్థానిక ఎన్నికలను అత్యంత కీలకంగా భావిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రతి మంత్రి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత సమర్థంగా తీసుకెళ్లాలని సీఎం సూచించినట్లు సమాచారం. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించడంతో పాటు ప్రతిపక్ష విమర్శలకు వెంటనే సమాధానం ఇవ్వాలని ఆయన సూచించినట్లు ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వం చేసిన పనులు ప్రజలకు చేరకపోతే ఆశించిన రాజకీయ ఫలితాలు రావని ఆయన స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కొన్ని శాఖల్లో నిర్ణయాల అమలు ఆశించిన స్థాయిలో లేకపోవడం, ఫైళ్ల పరిష్కారంలో జాప్యం కనిపించడం, ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం తగ్గడం వంటి అంశాలపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. శాఖలపై పూర్తి పట్టు సాధించి ఫలితాలు చూపించాల్సిన అవసరం ఉందని ఆయన మంత్రులకు సూచించినట్లు సమాచారం. ప్రతి అంశంలో ముఖ్యమంత్రి జోక్యం అవసరం లేకుండా ఆయా శాఖల మంత్రులే ముందుండి పనిచేయాలని స్పష్టమైన సందేశం ఇచ్చినట్లు తెలుస్తోంది. జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రుల బాధ్యతల విషయంలో కూడా సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు సమాచారం. జిల్లాల్లో పార్టీ నాయకుల మధ్య సమన్వయం పెంచడం, అంతర్గత విభేదాలను తగ్గించడం, స్థానిక స్థాయిలో పార్టీని బలోపేతం చేయడం వంటి బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని ఆయన సూచించినట్లు చెబుతున్నారు. నాయకుల మధ్య సమన్వయం లేకపోవడంపై తన దృష్టికి ఫిర్యాదులు వచ్చినట్లు కూడా ఆయన ప్రస్తావించినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. స్థానిక ఎన్నికల్లో కూటమి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకోసం ప్రతి మంత్రి క్షేత్రస్థాయిలో చురుకుగా వ్యవహరించాలని సీఎం ఆదేశించినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాల తర్వాత మంత్రుల పనితీరును సమగ్రంగా సమీక్షించి అవసరమైతే కేబినెట్‌లో మార్పులు చేపట్టే అవకాశాన్ని కూడా పరిశీలించవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇప్పటివరకు మంత్రివర్గ విస్తరణ లేదా ప్రక్షాళనపై ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.

## ప్రభుత్వం పాలనను గాలికొదిలేసింది

-మొదటిపేజీ తరువాయి

పరిస్థితులను షర్మిల గణాంకాలతో సహా వివరించారు. జూలై చివరి నాటికి రాష్ట్రవ్యాప్తంగా సాధారణంతో పోలిస్తే 69 శాతం వర్షపాతం లోటు నమోదైందని తెలిపారు. జూన్ 1 నుంచి జూలై మధ్య వరకు 166.76 మి.మీ. వర్షం కురవాల్సి ఉండగా, కేవలం 86.51 మి.మీ. మాత్రమే నమోదైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే మూడు నెలల్లో సైతం 40 శాతం లోటు వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని, దీని ప్రభావం ప్రత్యక్షంగా 50 లక్షల ఎకరాలపై పడిందని అన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో కరవు ఛాయలు అలుముకున్నాయని, ఎటు చూసినా బీడు భూములే కనిపిస్తున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని షర్మిల ఆరోపించారు. “పాలనను గాలికొదిలేసి, కులమత కొట్లాటల్లో, కేసుల్లో, మోదీ పొగడ్త సభల్లో మీరు, మీ ఎమ్మెల్యేలు, ఎంపీలు బిజీగా ఉన్నారు. అటు వైసీపీ, ఇటు కూటమి రెండూ ఒకటే. వీరికి రాష్ట్రం, ప్రజల బాగోగులు పట్టవు” అని ఆమె వ్యాఖ్యానించారు. ఆరేడు నెలలుగా ఎల్‌నినో ముప్పు పొంచి ఉందని ప్రపంచవ్యాప్తంగా హెచ్చరికలు వస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం కనీస కంటింజెన్సీ ప్రణాళికలు కూడా సిద్ధం చేయలేదని దుయ్యబట్టారు. జిల్లాల వారీగా సమీక్షలు, రైతులకు మార్గదర్శకాలు, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేవలం క్వాంటం, డేటా సెంటర్లంటూ కబుర్లు చెబుతూ కాలం గడుపుతున్నారని, మిమ్మల్ని నమ్ముకున్న లక్షలాది రైతుల బతుకులు బుగ్గిపాలవుతున్నాయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో, రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఏపీ కాంగ్రెస్ తరఫున పలు డిమాండ్లను ఆమె ప్రభుత్వం ముందు ఉంచారు.

**కాంగ్రెస్ పార్టీ డిమాండ్లు:**

1. ఎండిపోయిన పంటలకు ఎకరాకు తగిన నష్టపరిహారం చెల్లించాలి.
2. తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ఉచితంగా లేదా సబ్సిడీపై అందించాలి.
3. రిజర్వాయర్ల నుంచి చివరి ఆయకట్టు భూములకు కూడా నీరందేలా చూడాలి.
4. వ్యవసాయ రుణాలను రీషెడ్యూల్ చేయాలి.
5. రైతులకు కొత్తగా వడ్డీ లేని రుణాలు అందించాలి.
6. ఎల్‌నినో నష్టాలను అంచనా వేసి ప్రతి రైతుకు ఉచితంగా పంటల బీమా వర్తింపజేయాలి.
7. పశుగ్రాసం కొరత తీర్చేందుకు పాడి రైతులకు ప్రత్యేక సబ్సిడీలు ఇవ్వాలి.

తక్షణమే మేల్కొని మంత్రులను, ప్రభుత్వ యంత్రాంగాన్ని రంగంలోకి దింపి రైతులను ఆదుకోవాలని షర్మిల సూచించారు. “ఇప్పటికైనా కళ్ళు తెరవకపోతే రైతులు, ఇతర వర్గాల ప్రజలతో కలిసి మీ సర్కారు వెన్ను విరిచి మరీ నిలదీస్తారని మరవకండి” అని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి

-మొదటిపేజీ తరువాయి

అని స్పష్టం చేశారు. ఇటీవల డీఎస్సీ పరీక్షల నిర్వహణలో గొడ్డలి పార్టీ దుష్ప్రచారం చేసేందుకు ప్రయత్నించిందని, అయితే దానికి ప్రభుత్వం గట్టిగా కౌంటర్లు ఇవ్వగలిగిందని గుర్తుచేశారు. “పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు జరగలేదని మేము వాస్తవాలు చెప్పడం వల్లే.. గొడ్డలి పార్టీ మినహా కొన్ని ఇతర పార్టీలకు చెందిన నేతలు కూడా తప్పులు జరగలేదని బహిరంగంగా చెబుతున్నారు. ఇప్పుడు అదే డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన టీచర్లే గొడ్డలి పార్టీ తీరును తప్పుపడుతూ ఆందోళనలు చేపట్టారు” అని చంద్రబాబు వివరించారు. ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి వాస్తవాలు ప్రజల ముందు ఉంచితే, కుట్రలను వారే ఛేదిస్తారని అన్నారు. దీనికి కర్నూల్‌లో టీచర్లు గొడ్డలి పార్టీకి వ్యతిరేకంగా చేస్తున్న ఆందోళనే నిదర్శనమని తెలిపారు. మంచి పనులు చేస్తే ప్రజలు సహకరించి భాగస్వాములు అవుతారనడానికి భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవమే ఉదాహరణ అని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఇటీవలే ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇచ్చానని, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వ్యవస్థలను గాడిలో పెడుతూ సంక్షేమం-అభివృద్ధిని సమంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. పార్టీ క్రమశిక్షణపై మాట్లాడుతూ, సాధారణ కార్యకర్త నుంచి అగ్ర నాయకుడి వరకు అందరికీ పార్టీనే సుప్రీం అని చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యకర్తలను పట్టించుకోని వారిని, పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వెళ్లే వారి విషయంలో ‘జీరో టాలరెన్స్’ పాటిస్తామని హెచ్చరించారు. ప్రతి నియోజకవర్గంలో ఏం జరుగుతుందో తాను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఉన్నానని అన్నారు. గొడ్డలి పార్టీ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా, ప్రతి బూత్‌లోనూ గత ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు సాధించాలని లక్ష్యంగా నిర్దేశించారు. ప్రభుత్వ అధికారి, ప్రజాప్రతినిధి, నాయకుడి ప్రవర్తన ఓట్లపై ప్రభావం చూపుతుందని, యూనిట్, క్లస్టర్ ఇంఛార్జ్‌లకు, మండల అధ్యక్షులకు తగిన గౌరవం దక్కేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## వైసీపీవి దిగజారుడు రాజకీయాలు

-మొదటిపేజీ తరువాయి


జగన్ అండ్ కో రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని, వారి కుట్రలకు ప్రభుత్వం తలొగ్గేది లేదని స్పష్టం చేశారు. పదేళ్ల పాటు అభ్యర్థులు కష్టపడి కోచింగ్ తీసుకుని ఉద్యోగాలు సాధిస్తే, వైసీపీ మాత్రం స్వార్థ ప్రయోజనాల కోసం నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆడుకుంటోందని నిమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రతి ఏటా డీఎస్సీ వేస్తానని హామీ ఇచ్చిన జగన్ మాట తప్పడమే కాకుండా... తన ఐదేళ్ల పాలనలో ఎందుకు ఉద్యోగాలు భర్తీ చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న జగన్ వెంటనే వైసీపీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని అన్నారు. చరిత్రలో 2 లక్షలకు పైగా టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని పేర్కొన్నారు.

## ఓటుకు ఈవీఎంలా..

## బ్యాలట్ బాక్సులా?

-మొదటిపేజీ తరువాయి



ఉండాలంటూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా అలర్ట్ చేశారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఇప్పటి వరకు చేసిన ఏర్పాట్లపై ముఖ్య అధికారులతో సమావేశం నిర్వహించారు. మున్సిపల్, పంచాయతీ ఎన్నికలకు పెండింగ్‌లో ఉన్న అంశాలు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై పురపాలక, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శులు, కమిషనర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోనే ఈ ఎన్నికలకు బ్యాలట్ బాక్సులు వినియోగించాలా, ఈవీఎంలు వాడాలా అనే అంశంపై కూడా చర్చించారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగర పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ చెప్పారు. కొన్ని చోట్ల కోర్టు కేసులు ఉన్నందున వాటిని పరిష్కరించే దిశగా కూడా చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చీఫ్ సెక్రటరీ వివరించారు. పెండింగ్‌లో 23 కోర్టు కేసులు ఉంటే వాటిల్లో నాలుగు పరిష్కారమయ్యాయి అని తెలిపారు. ఇక పంచాయతీల విషయానికి వస్తే రాష్ట్రంలో మొత్తం 13,359 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇందులో 2021లో 354 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించలేదని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే ఒక ప్రజంటేషన్ కూడా ఇచ్చారు. పురపాలకశాఖతో సమన్వయం చేసుకుని పెండింగ్ కేసులు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఓటర్ల తుది జాబితా ప్రచురణ, పోలీస్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపైనా సిబ్బందిని సన్నద్ధం చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ ఎన్నికలకు బ్యాలట్ బాక్సులు ఉపయోగించాలా? ఈవీఎంలు వాడాలా? అనే అంశంపై కూడా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అధికారులతో చర్చించారు. జిల్లాల వారీగా ఎన్ని బ్యాలట్ బాక్సులు ఉన్నాయి, ఎన్ని ఈవీఎంలు ఉన్నాయి అనే వివరాలను అధికారులు నివేదించారు. 2021లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రూ. 3.5 కోట్ల వరకు ప్రభుత్వం బడ్జెట్ కేటాయించగా.. ఈ ఏడాది ఎంత బడ్జెట్ అవుతుందో కూడా చర్చించారు

# రేఖపల్లిలో శరవేగంగా జనసేనపార్టీ కార్యాలయ నిర్మాణం!...









**24 గంటలు ప్రజాసేవకే కార్యాలయం నిర్మాణం!..**

**కార్యకర్తల విశ్రాంతి కోసం నిరంతర సేవలు!..**

**ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో కార్యాలయం!..**

**వి.ఆర్.పురం,ఆగస్టు7 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఆశయాలు, సమయస్ఫూర్తి, పార్టీ సిద్ధాంతాలు, ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు, వరరామచంద్రాపురం, మండల రేఖపల్లిలో జనసేనపార్టీ కార్యాలయ నిర్మాణంపనులు శరవేగంగా సాగుతున్నాయని, జనసేనపార్టీ అధ్యక్ష కార్యదర్శిలు,వీర మహిళా,ములకాల సాయికృష్ణ, బాగుల అంజన్ రావు,బాగుల ప్రమీలారాణి, స్పష్టం చేశారు. శుక్రవారం ఈసందర్భంగాపార్టీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ, స్వయంగా కార్యకర్తలు పనిచేస్తున్నారని,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఆశయ సాధన కోసం, గ్రామ స్థాయిలో పార్టీని బలంగా నిర్మించేందుకు ఈ కార్యాలయం దోహాధ పడుతుందని, ఆశాభావం వ్యక్తంచేశారు. ఒక చిన్న ప్రయత్నంతో ప్రజాసేవలో ఉండాలనేసంకల్పంతో నిరంతర సేవలను అందించడానికి ఈ కార్యాలయం వేదిక కానుందని, ప్రజలు, పవన్ కళ్యాణ్ అభిమానులు, పార్టీ కార్యకర్తలు మా ప్రయత్నాన్ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేసుకోవడంతో పాటు పరిపాలనా సౌలభ్యం కోసం ఈ కార్యాలయాన్ని నిర్మిస్తున్నట్లు ఆయనతెలిపారు. ప్రజా సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి పార్టీశ్రేణులు మరింత సమర్థవంతంగా పని చేసేందుకు ఈకార్యాలయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉండేలా సమావేశాలు, పార్టీ కార్యక్రమాలు, ప్రజాసమస్యలపై చర్చలు నిర్వహించేందుకు కార్యాలయం వేదికగా నిలుస్తుందని తెలిపారు. సెప్టెంబర్ 2వ తేదీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ రోజుకు కార్యాలయ నిర్మాణాన్ని పూర్తి చేసిప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన వెల్లడించారు. ప్రజలకు మరింత చేరువగాకార్యకర్తలకు మరింత అందుబాటులోగా, జనసేనపార్టీ కార్యాలయం నిర్మాణం కొనసాగుతోంది. ఆయన సూచించారు. జనసేన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి మంత్రి దుర్గేష్ ను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

**ఇక్కడనుండే పార్టీ నిర్మాణం!..**

ఇక నుండి ఇక్కడ నుండే లోతైన ఆలోచన, జన సేన పార్టీ విస్తరణ, కార్యక్రమాలు నిర్వహించేందుకు, సమయస్ఫూర్తితో నిర్వాహిస్తామని ,తెలిపారు. నిత్యం కార్యకర్తలు అందుబాటులో ఉంటారని సేవాకార్యక్రమాలు,చేస్తామని వివరించారు. ప్రజాసేవకు అవసరమైన అన్నీహంగులు ఉంటాయని, కార్యాలయంలో ఆఫీస్ బోయ్ అందుబాటులో ఉంటారని, ప్రజలకు ఏకష్టం వచ్చినా మేమున్నాం అంటూ అండగా నిలుస్తామని చెప్పారు.

**ఇకనుండి ఇక్కడనుండే ప్రజాసేవ,నిరంతర కార్యక్రమాలు!..**

ఎవరికీ ఏఅవసరం వచ్చినా ఆస్పిటల్ కోసంవచ్చినా ఉండటానికి ఏర్పాట్లు చేస్తామని, ఉచిత భోజన సౌకర్యాలు, మెడికల్ క్యాంపులు,ఏజెన్సీలో ఉచిత వైద్యసేవలు, ఏర్పాటు చేసేందుకు ప్రక్రియను ప్రారంభించామని,నిత్యం అందుబాటులో ఉంటామని వివరించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే కార్యాలయం నుంచి సేవాకార్యక్రమాలు ముమ్మరంగా చేస్తామని, వివరించారు. స్తోమత లేక విద్యాభ్యాసం మధ్యలో ఆపిన విద్యార్థులను, అక్కున చేర్చుకొని సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. ప్రతీ ఒక్కరి కష్టంలో పాలుపంచు కుంటామని,తోడ్పాటు అందిస్తామన్నారు. మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహకాలు, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి స్టడీసర్కిల్, ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తామని వివరించారు. రాత్రి వేళల్లో సుదూర ప్రాంతాల కార్యకర్తలు కోసం షెల్టర్,భోజనఏర్పాట్లు చేస్తామనితెలిపారు.

**పార్టీకార్యకర్తలే కూలీలుగా మారి పనిచేస్తున్నదృశ్యం!..**

స్వతహాగా కార్యకర్తలే పనివాళ్లగామారి పనులు చేస్తున్నామని, 80%పనులు కార్యకర్తలే చేస్తున్నారని వివరించారు. తలా ఒక చేయి వేసి ప్రతీ రోజు పని చేస్తున్నామని తెలిపారు. ఎవ్వరికీ చేతనైన పనులువారుచేస్తూ జనసేన పార్టీ కార్యాలయ నిర్మాణంలో భాగ స్వాములమైనామని పేర్కొన్నారు. ప్రజలే దేవుళ్ళు, కార్యాలయమే దేవాలయంగా భావించి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,ఆశయాలతో ప్రజల్లోకి వెళ్తామని స్పష్టంచేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,వీరమహిళ బాగులు ప్రమీళారాణి,యూత్ ప్రెసిడెంట్ పెదపట్ల పవన్ కళ్యాణ్, మండల సహాయ కార్యదర్శులు మాచర్ల వేణుబాబు,ముంజపు శ్రీరామ్,సీనియర్ నాయకులు మాదిరెడ్డి శ్రీనివాస్,కెచ్చల పోసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మనవరరామచంద్రాపురంలో బంద్ సూపర్ హిట్!..



**వి.ఆర్.పురం,ఆగస్టు8(ప్రజాజ్యోతి ప్రతినిధి)**మండల కేంద్రంలోని రేఖపల్లిలో,నిర్వహిస్తున్న మన్యంబంద్ కార్యక్రమంలో శనివారం, నిర్మాను సంగా మారింది, ప్రజా రాకపోకలు, వాహనాలు పూర్తిగా ఎక్కడికి అక్కడ స్తంభించాయి. దుకాణ దారులు,సహాకారం,హోటల్స్ మూతబడ్డాయి. బార్,బార్,షాపులు,పండ్లదుకాణాలు,కిరాణా షాపులు,బంద్ సంపూర్ణ మద్దతు అందించారు. బంద్ విజయవంతంగా కొనసాగుతోంది. మూడు రోడ్ల కూడలిలో ఆదివాసీ, సంఘం నాయకులు,అల్పాహారం తీసుకుంటున్నదృశ్యం.

## బాపట్లలో ఆదివాసీ దినోత్సవ వేడుకలు

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**బాపట్ల ఆగస్టు 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాపట్ల జిల్లాలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉదయం 10.30 గంటలకు జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని ఈటీసీ హాలులో వేడుకలు జరగనున్నాయి. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, అభివృద్ధి అంశాలను ప్రతిబింబించేలా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు, గిరిజన ప్రజలు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ కోరారు. ఆదివాసీ సమాజం అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ఈ సందర్భంగా అవగాహన కల్పించనున్నారు.

## ఎటపాక యువమోర్చా మండల అధ్యక్షుడిగా సాయికుమార్

### నియామకంపై గుండువారిగూడెం బీజేపీ కార్యకర్తల అభినందనలు



బీజేపీ యువమోర్చా ఎటపాక మండల అధ్యక్షుడిగా నియమితులైన మాలోత్ సాయికుమార్‌ను శాలువాతో సత్కరిస్తున్న గుండువారిగూడెం బీజేపీ కార్యకర్తలు

**ఎటపాక, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం గుండువారిగూడెం గ్రామానికి చెందిన మాలోత్ సాయికుమార్‌ను భారతీయ జనతా యువమోర్చా ఎటపాక మండల అధ్యక్షుడిగా నియమించారు. జిల్లా అధ్యక్షులు ఈక బల్లికొండల దొర, రాష్ట్ర కార్యదర్శి ఈ. స్వప్నకుమారి సమక్షంలో సాయికుమార్ నియామకాన్ని ప్రకటించారు. సాయికుమార్‌ను యువమోర్చా మండల అధ్యక్షుడిగా నియమించిన సందర్భంగా గుండువారిగూడెం గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ ఎటపాక మండల అధ్యక్షులు నల్లజాల శ్యాంప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు మాలోత్ సాయికుమార్ మాట్లాడుతూ తనకు యువమోర్చా మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు ఈక బల్లికొండల దొర, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఈ. స్వప్నకుమారి, ఎటపాక మండల అధ్యక్షులు నల్లజాల శ్యాంప్రసాద్, యువమోర్చా జిల్లా నాయకులు మూడే సతీష్ కుమార్‌తో పాటు మండలంలోని సీనియర్ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తిగా సద్వినియోగం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. యువతను పెద్దఎత్తున పార్టీలోకి తీసుకు వచ్చేందుకు, కార్యకర్తల సంఖ్యను పెంచేందుకు అహర్నిశలు శ్రమించి పనిచేస్తానని సాయికుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లావుడ్య రవీందర్, మాలోత్ విజయ్, మాలోత్ రవి, బోడ రవి, జరుపుల నవీన్, బానోతు వీరన్న తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధగా డియస్ సిఅక్రమాలకు నిరసనగా బనగానపల్లె పట్టణం వైఎస్సార్సీపీ కార్యాలయం ఎదురుగా మూడో వ రోజు రిలే నిరహార దీక్ష




**బనగానపల్లె :ఆగస్టు= 08 ప్రజాజ్యోతి** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారి ఆధ్వర్యంలో మూడొ రోజు ధగా డియస్సి అక్రమాలకు నిరసనగా రిలే నిరహార దీక్షలు చేపట్టిన అవుకు మండలమునకు చెందిన చెర్లోపల్లి తల్లం సుబ్రమణ్యం, మెట్టుపల్లె మేకల ఈశ్వర్ రెడ్డి, సింగనపల్లె పుల్లారెడ్డి, నిచ్చెనమెట్ల కిరణ్ కుమార్, మహేష్,అర్జున్ సుభాష్,లక్ష్మణ్, సాయి, రాజకుమార్, ఉప్పలపాడుకు చెందిన మొగల్ హాసన్,సురేష్, కార్తీక్, మహేష్, ఎం జి హాసన్,భూపాల్, మణి,మనోహర్, కంబ గిరిస్వామి, అవుకు కు చెందిన వాయునంద గౌడ్,నాగశేషు, చౌడయ్య,వలి, సాత్రి రాజు, హరిప్రతాప్,రాఘవ రెడ్డి,సూరి రిలే దీక్ష పరులకు పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి పేకాట ఆడిన వారికి స్పోర్ట్ కోట ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించిన కూటమి ప్రభుత్వం డియస్ సి ఉద్యోగాల్లో అక్రమాలకు నిరసనగా నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి లోకేశ్ రాజీనామా చేయాలని ,సిబి ఐ దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేసిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అలాగే రేపు 10 వ తేదీన కోవెలకుంట్లలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు ఈ కార్యాక్ర మంలో పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, అంబటి రవి రెడ్డి,సన్నల జనార్ధన్ రెడ్డి,ఎర్రగుడి రామసుబ్బారెడ్డి,గోపవరం గోపాల్ రెడ్డి,బలిజ రమణ ఆకుల జస్వంత్ రెడ్డి, మూర్తుజా హుస్సేన్,మెకానిక్ అబెద్,నందవరం శేఖర్ గౌడ్,హుస్సేనాపురం శివనారాయణ, అనిల్,నందివర్గం చంటి,నాగలింగప్ప,కుళాయి నాయుడు, దేవుడు, రఘునాథ రెడ్డి వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎల్ నినో ప్రభావంతో రైతులకు కష్టాలు,



**డోన్ ( ప్రజా జ్యోతి) ఆగస్టు 8** నంద్యాల జిల్లా డోన్ మండలంలోని వెంకటనా యునిపల్లె గ్రామం రైతులు ఎల్ నినో ప్రభావంతో వర్షాలు లేకపోవడంవల్ల రైతులు భార్యా పిల్లలు బిందెలతో నీరు మోస్తూ పొలాల్లోని మొక్కలకు నీళ్లు పోయడంతో రైతులు, స్థానికులు బిందెలతో మొక్కలకు నీళ్లు పోసి పంటలు పండించాల,ఎన్ని రోజులు కష్టపడాలో అని ఆవేదన చెందుతున్నారు వారి బాధను వ్యక్తం చేస్తున్నారు గ్రామంలో త్రాగడానికి నీళ్లు లేవు వర్షాలు లేక పొలాలు ,ఎండిపోతున్నాయి మా బాధ తీరేది ఎప్పుడు ఓరి దేవుడా,

## ప్రభుత్వ వైద్యశాలకు ఎక్స్ రే మిషన్ ఎర్పాటు



**కోవెలకుంట్ల:ఆగస్టు=08 ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల ప్రభుత్వ వైద్యశాల లో రేడియోగ్రాఫర్ ఉన్నా కాని ఎక్స్ రే మిషిన్ లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు, రోడ్ల మీద జరిగే చాలా మంది ఆక్సిడెంట్ లకు గురైన వారు, ఆర్థో విభానికి సంబంధించిన చాలా మంది వృద్ధులు, పేదలు ఈ వైద్యశాలకు వస్తుంటారు. వీరు ఇక్కడ ఎక్స్ రే మిషన్ లేక ప్రైవేట్ ను ఆశ్రయించి బయట సేవలు పొందుతు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర రెడ్డి గారి దృష్టికి ప్రత్యేకంగా తీసుకుపోవడం జరిగింది. ఈ విషయం పై డాక్టర్ చంద్రశేఖరెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించి పై అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి చాలా దూరం లో ఉన్న ఈ ఎక్స్ రే మిషన్ నుప్రత్యేక ట్రాన్స్పోర్ట్ ద్వారా రప్పించి ఈ రోజు మిషన్ ను ఫిక్స్ చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకొని రావడం జరిగింది. త్వరగా స్పందించి ఈ ఎక్స్ రే మిషన్ ను ప్రభుత్వ వైద్యశాల కు తెప్పించిన డాక్టర్ చంద్రశేఖర రెడ్డి గారికి కోవెలకుంట్ల పట్టణ, పరిసర గ్రామ ప్రజల తరపున ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాము. మీరు వచ్చిన తర్వాత ప్రభుత్వ వైద్యశాలలో అత్యధిక ఓపి నమోదు అవుతుంది, వైద్యసేవలు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటున్నాయి.

## ధగా డియస్ పి అక్రమాలకు నిరసనగా రేపు ఉదయం 9 గంటలకు బహిరంగ సభ



**కోవెలకుంట్ల:ఆగస్టు=08 ప్రజా జ్యోతి** ధగా డియస్ పి అక్రమాలకు నిరసనగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారి ఆధ్వర్యంలో రేపు 10-08-2026 వ తేది సోమవారం ఉదయం 9-00 గంటలకు కోవెలకుంట్ల పట్టణం నాగులకట్ట వద్ద బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున బనగానపల్లె నియోజకవర్గంలోని అన్ని మండలాల గ్రామాల వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, యువత, నిరుద్యోగులు,వైయస్సార్సీపి ప్రజా ప్రతినిధులు, అన్ని అనుబంధం సంఘాల కన్వీనర్లు, సభ్యులు, మాజీ సర్పంచ్ లు, మాజీ వార్డ్ మెంబెర్స్, సోషల్ మీడియా ప్రతినిధులు అందరు తప్పక హాజరు అయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకొంటున్నాను.

**గమనిక :-**ఉదయం 9-00 గంటలకు పాండురంగస్వామి ఆలయం వద్దకు అందరు చేరుకోవాలని కాటసాని రామిరెడ్డి పిలుపునిచ్చారు

## తిరుమలలో కోటపాడు 'శ్రీ వీరభద్ర భజన మండలి' ఆధ్యాత్మిక భజనలు



**నంద్యాల (సిరివెళ్ళ ):ఆగస్టు=08 ప్రజాజ్యోతి** తిరుమల తిరుపతి దేవస్థానముల ఆదేశాల మేరకు తిరుమలలో భజన కార్యక్రమం. సిరివెళ్ల మండలం కోటపాడు గ్రామానికి చెందిన 'శ్రీ వీరభద్ర భజన మండలి' సభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానంలో ఆధ్యాత్మిక భజన కార్యక్రమాలను శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. శనివారం నాడు వేకువజామున బ్రహ్మ ముహూర్తంలో సుప్రభాత సేవతో భక్తులను మేల్కొల్పుతూ, సాయంత్రం వేళ భక్తిగీతాలతో, ధూపదీప నైవేద్యాలతో శ్రీవారిని ఆరాధిస్తూ ఆధ్యాత్మిక సౌరభాన్ని వెదజల్లారు. దేవాలయాల్లో పూజలు చేయడమే కాకుండా భజనల ద్వారా భక్తిభావాన్ని చాటడం గొప్ప ఆధ్యాత్మిక సాధన అని, దేహమే దేవాలయమని, మనసును నిర్మలంగా ఉంచుకుని త్రికరణ శుద్ధితో దైవాన్ని ఆరాధించాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. భక్తులను ఎంతగానో ఆకట్టుకున్న ఈ భజన కార్యక్రమాల్లో భజన గురువు కల్లూరి శేషకృష్ణారెడ్డి, సభ్యులు నాగమల్లేశ్వర్ రెడ్డి, బుజ్జి తిమ్మయ్య, లీలావతి, మల్లీశ్వరి, సుజాత, నరసమ్మ, లక్ష్మీదేవి, రామక్క తదితరులతో పాటు పలువురు భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భజన కార్యక్రమం నిర్వహించడం ద్వారా మనసు సంతోషంగా ఉంటుందని అదేవిధంగా రక్తప్రసరణ బాగా జరుగుతుందని హిందూ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని వారు తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న 8 మందికి సొంత నిదులతో ప్రతి నెల పింఛన్



**బనగానపల్లె :ఆగస్టు=08 ప్రజాజ్యోతి** బనగానపల్లె నియోజకవర్గంలో, అనారోగ్యంతో బాధపడుతోన్న 8 మందికి, సొంత నిధులతో ప్రతి నెలా ఏడుగురికి రూ.3వేల మరియు ఒకరికి రూ.2 వేల చొప్పున పెన్షన్ అందిస్తోన్న మంత్రివర్యులు శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి గారి సతీమణి శ్రీమతి బీసీ ఇందిరారెడ్డి కైపాలో ముగ్గురు, సంకలాపురంలో ఇద్దరు, చెరువుపల్లెలో ఇద్దరు మరియు కొలిమిగుండ్లలో ఒక్కరు చొప్పున పెన్షన్ అందుకుంటున్నారు.

## నాయకపోడు సోదర సోదరీమణులకు తెలియజేయునది ఏమనగా!..

**ఆగస్టు9ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జయప్రదం చేయండి!..**

**చిన్నా,పెద్ద,సోదర,సోదరీమణులు తప్పకహాజరు కావాలి!..**

**నాయకపోడుసంఘం పోలవరంజిల్లా అధ్యక్షులు చిక్కాల బాలకృష్ణ(బాలు)!..**



**వి.ఆర్.పురం,ఆగస్టు 9(ప్రజాజ్యోతి ప్రతినిధి)** ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి నాయకపోడు పెద్దలు,సోదర సోదరీమణులు,హాజరు కావాలని,నాయకపోడుసంఘం పోలవరంజిల్లా అధ్యక్షులు చిక్కాలబాలకృష్ణ(బాలు)పిలుపునిచ్చారు. శనివారం,ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అనగా ఆదివారం నాడు ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్టు 9 ఉన్నందున రేఖపల్లి,కూడలిలోగల ఆదివాసీ నాయకపోడు దిమ్మవద్ద జెండా ఎగరవేసే కార్యక్రమం ఉంటుందని,పేర్కొన్నారు.నాయకపోడు,సోదర సోదరీమణులు, తప్పక హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమానికి ఆదివాసీనాయకపోడు, ఉద్యోగులు, నిరుద్యోగులు యువకులు, నాయకపోడు కుటుంబసభ్యులందరూ ఉదయం 8గంటల కల్లా దిమ్మెవద్దకు రావలసిందిగా కోరారు.జెండా ఎగరవేసిన అనంతరం,రేఖపల్లి సచివాలయ ప్రాంగణంలో అన్ని ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆదివాసి సభ ఉంటుందని సూచించారు.ఈ సభలో ఆదివాసి దినోత్సవం గురించి గిరిజన హక్కులు చట్టాలు,జీవో నంబర్3,1/70 చట్టం,పీసా,తదితర అంశాలపై,ఆదివాసిజాతికి జరుగుతున్న అన్యాయాలు గురించి పెద్దలు ప్రసంగిస్తారని,వివరించారు.ఈకార్యక్రమానికి అందరూ విధిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## తల్లిపాలే శిశువుల తొలి బలం

**బాపట్ల రామ్‌నగర్‌లో ముగిసిన తల్లిపాల వారోత్సవాలు**



**బాపట్ల ఆగస్టు 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి(** తల్లిపాల ప్రాముఖ్యత, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం శుక్రవారం పడమర బాపట్ల సెక్టార్ పరిధిలోని రామ్‌నగర్‌లో జరిగింది. సూపర్‌వైజర్ పద్మావతి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి సీడీపీఓ, లక్ష్మీపార్వతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు వారితోపాటు స్థానిక హెడ్మాస్టర్, సోషల్ వర్కర్ రజనీ హాజరయ్యారు.ఈ సందర్భంగా తల్లిపాల వల్ల శిశువులకు కలిగే ప్రయోజనాలను వివరించడంతో పాటు, పిల్లల కు జంక్‌ఫుడ్ అలవాటు చేయడం వల్ల ఎదురయ్యే అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పిం చారు. చిన్నారుల ఎదుగుదలకు అవసరమైన పౌష్టికాహారం అందించడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పెంపొందించడంపై తల్లిదండ్రులకు సూచనలు చేశారు.అనంతరం సోషల్ వర్కర్ రజనీ చిన్నారులకు వాటర్ బాటిళ్లు, గర్భిణులు, బాలింతలకు తాంబూలాలను అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, తల్లులు, బాలింతలు, స్థానికులు పాల్గొన్నారు.

## వై ఎస్సా ఆర్సీపీ రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శిగా నూతనఎన్నిక



**బనగానపల్లె :ఆగస్టు=08 ప్రజాజ్యోతి** అవుకు మండలం మెట్టుపల్లె గ్రామానికి చెందిన కోడూరు బాల నరసింహుడు (ఎర్రోడు) ను వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గా నియమించినందుకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారిని కలిసి పూల బోకెను అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసిన కోడూరు బాల నరసింహుడు తన మీద నమ్మకంతో రాష్ట్ర పదవిని అందించిన వైఎస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారికి,పదవి రావడానికి అన్ని విధాల సహకారం అందించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారికి రుణ పడి ఉంటాను అని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నాగముని,శేషు, బాల నాగయ్య, బక్కెన్న,మధుసూదన్, కిట్టు, జి.కిట్టు, మద్దయ్య,తదితరులు పాల్గోన్నారు

# ఊరంతా ఒక్కటయ్యారు!..

## ఐక్యమత్యమేమహాబలంమని సాటిచెప్పారు!..

## స్వచ్ఛందంగా రోడ్డు మరమ్మత్తులు చేసుకున్నారు!..

## ఏజెన్సీగుర్రంపేట గ్రామస్తులు!..



**వి.ఆర్.పురం,ఆగస్టు 8 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** రోడ్డు నిర్మించ లేదని ఆగ్రహం, ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి,రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించడంలో విఫలమైందని,గ్రామస్థులు తీవ్ర విమర్శలు చేశారు.శనివారం ఊరంతాఏకమై స్వచ్ఛందంగా శ్రమదానం చేసి గుర్రంపేట గ్రామానికి రోడ్డు మరమ్మత్తులు చేసి రహదారి నిర్మించుకున్నారు.గత 70 సంవత్సరాలుగా గుర్రంపేట పరిధిలోని రహదారికి సి.సి,రోడ్డు కానీ, బీ.టీ,రోడ్డు నిర్మించలేదని, కూటమి ప్రభుత్వం, గుర్రంపేట, గ్రామానికి సి.సి,లేదా బి.టి,రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పంచాయతీ అధికారులను ఎన్నోసార్లు కోరినప్పటికీ ఏఒక్కరూ స్పందించలేదని, పాలకులు, అధికారు ల నిర్లక్ష్యంవల్ల ఎదురవుతున్న తీవ్ర ఇబ్బందులను తట్టుకోలేక, ఈ రోజు సరిహద్దు ప్రాంతం లోని రహదారిని గ్రామస్తుల మైన మేమేస్వయంగా బాగుచే సుకు న్నామని వివరించారు. రోడ్డుకు అడ్డంగా ఉన్నతాటి చెట్లను,తొలిగించి రోడ్డుపై ఉన్న గుంతలను మట్టితో పూడ్చామని,తెలిపారు.?108 అంబులెన్స్ సేవలకు విఘాతంకలుగుతుందనే ఆలోచనతోనే అధ్వానంగా ఉందనే కారణంతో గుంతలు పూడ్చామని వివరించారు. అత్యవసర సమయాల్లో 108అంబులెన్స్ సిబ్బంది రావడానికి నిరాకరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రానికి,సరైనరవాణా సదుపాయంలేక గర్భిణులు,అత్యవసర వైద్యం కోసం,రోగులు తీవ్రనరకయాతన అనుభవిస్తున్నారని,? ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రభుత్వం తక్షణమే స్పందించి గుర్రంపేట గ్రామానికి పక్కా బి.టి,లేదాసి.సి,రోడ్డును మంజూరుచేసి నిర్మించాలని గ్రామస్తులుడిమాండ్ చేస్తున్నారు. ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,చొరవ తీసుకోవాలని, ఏజెన్సీ గిరిజన గ్రామానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# వి.ఆర్.పురం,మండలంలో బంద్ విజయవంతం!..

## పోలీసులు హెచ్చరికలు, ఎదుర్కొని బంద్ ను జయప్రదం చేసిన ఆదివాసీ గిరిజన సంఘాలు!..

## స్వచ్ఛందంగా మూతపడ్డ దుకాణాలు వాణిజ్య సముదాయాలు!..





**వి.ఆర్.పురం,ఆగస్టు 8(ప్రజాజ్యోతి ప్రతినిధి)**జీ.వో,నెంబర్3 పునరుద్ధరణ, ఏజెన్సీలో ,1/70 చట్టంపకడ్బందీగా, అమలు కోరుతూ ఆదివాసీ గిరిజనసంఘాల పిలుపు మేరకు శనివారం పూనెం ప్రదీప్ కుమార్,ఆధ్వర్యంలో చేపట్టిన ఏజన్సీబంద్ విజయవంతం అయింది.బంద్ జయప్రదం చేయాలని,ఆదివాసీ గిరిజన జిల్లా నాయకులు పులి సంతోష్ కుమార్,పిలుపునిచ్చిన నేపద్యంలో బంద్,మండలంలో ఆదివాసీ సంఘాల నాయకులు గిరిజన గూడేలు,గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో,పోలీస్ ఆంక్షలు మధ్య జరిగిన ఏజెన్సీ బంద్, మండలంఅంతా విజయవంతం అయ్యిందని చెప్పవచ్చు. చొప్పల్లి, రామవరం, సున్నం వారిగూడెం, అడవి వెంకన్న గూడెం,పెద్దమటపల్లి రేఖపల్లి, ఉమ్మడివరం, తదితర గ్రామాల్లోశనివారం ఉదయం నుండి గిరిజననాయకులు రోడ్లపైకి వచ్చి రహదారులు నిర్బంధించారు. పలుగిరిజన సంఘాలు తమపూర్తి మద్దతు తెలిపారు. మండలకేంద్రంలో బంద్ సందర్భంగా ఆదివాసి గిరిజన జిల్లా నాయకులు పులి సంతోష్ కుమార్, చిక్కాల బాలకృష్ణ, కొండారెడ్డి సంఘం, నాయకులు,ముర్ల కనకారెడ్డి, మాట్లాడారు. గిరిజనుల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ,జీ.వో, నంబర్ 3.1/70 ప్రతిష్టఅమలుకై,ఏజన్సీలో నూరుశాతం ఉద్యోగ అవకాశాలు గిరిజనులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక డీఎస్సీ తీసుకురావాలని ఏజెన్సీ ప్రాంత సమస్యల పరిష్కారంకోసం ఈమన్యం బంద్ కు పిలుపునిచ్చినట్లు తెలిపారు.బంద్ కు,ఆటో యూనియన్ రవాణా రంగాలు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు తెలపారని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎం.పీ.పీ కారం లక్ష్మి,గిరిజన సంఘం మండల,జిల్లా నాయకులు మండల అధ్యక్షులు కారం సుందరయ్య,మండల కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్,గిరిజన సంఘం సీనియర్ నాయకులు సున్నం రాజులు,సోయం చిన్న బాబు, గిరిజన సంఘం నాయకులు పాయం లక్ష్మణరావు, వేటగాని మల్లయ్య, సున్నం రాజు,పిట్ట రామారావు,పులి బుజ్జి, కారం సత్తిబాబు, మీడియం సీతయ్య, తుర్రం బాబురావు, తోడంరాజు, గొంది ధారయ,పీసా కమిటీ మండల కార్యదర్శి వేటగాని సూరిబాబు, ప్రజానాట్యమండలి వివిధ సంఘాల నాయకులు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జీవో నంబర్ 3, 1/70 చట్టంపై వైసీపీ వదంతులను నమ్మొద్దు

**--టీడీపీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అపక రాంబాబు**

**ఎటపాక, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** జీవో నంబర్ 3, 1/70 చట్టంపై వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాలు, వదంతులను ఆదివాసీ సమాజం నమ్మవద్దని టీడీపీ ఎటపాక మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు అపక రాంబాబు విజ్ఞప్తి చేశారు. కుసుమపల్లి గ్రామంలో శనివారం ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ సూచనల తో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఆదివాసీలను ఇతర పార్టీలతో రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. 1986లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు జీవో ఎంఎస్ నంబర్ 275 ద్వారా ఆదివాసీలకు ఉద్యోగ అవకాశాలు కల్పించే చర్యలు చేపట్టారని గుర్తుచేశారు. అనంతరం 2002 లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హ యాంలో జీవో నంబర్ 3 ద్వారా ఆదివాసీలకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్ కల్పించారని పేర్కొన్నారు. 2020లో జీవో నంబర్ 3ను సుప్రీంకోర్టు కొట్టివేసిన సమయంలో అప్పటి వైసీపీ ప్రభుత్వం ఆదివాసీల ప్రయోజ నాల కోసం తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆదివాసీల హక్కుల పరిరక్షణకు



కుసుమపల్లిలో నిర్వహించిన టీడీపీ ఎస్టీ సెల్ సమావేశంలో పాల్గొన్న నాయకులు

కట్టుబడి ఉందని అన్నారు. 1/70 చట్టం అమలు, ఐదో షెడ్యూల్ పరిరక్షణతో పాటు ఆదివాసీల హక్కులను కాపాడేం దుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. జీవో నంబర్ 3 స్థానంలో కొత్త జీవో రూపొందించే దిశగా ప్రభు త్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. ఈ విషయాలను ఆదివాసీ నాయకులు, ప్రజలు గమనించాలని అపక రాం బాబు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్టీ సెల్ నాయకు లు పూసం రాఘవయ్య, అపక వెంకటేష్, కొరస రాజయ్య, పొలమంచి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కౌతాళం టౌన్ ఎస్సీ కాలనీలో ఇంటింటి ప్రచారం

**:-కూటమి ప్రభుత్వం అభివృద్ధి పై ప్రచారం....**

**సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు**



**కౌతాళం, ఆగష్టు 08 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని కౌతాళం టౌన్ ఎస్సీ కాలనీలో జోరుగా సాగుతున్న ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతుందని సొసైటీ చైర్మన్ అల్లూరు వెంకటపతి రాజు పేర్కొన్నారు, ఇంటింటికి సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమం కౌతాళం టౌన్ ఎస్సీ కాలనీలో పాల్గొన్నారు, ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమ లు చేసిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి, కార్యక్రమాలు, పార దర్శక పాలన, అభివృద్ధి పనులను వివరించారు.ఈ కార్యక్ర మంలో కౌతాళం సొసైటీ చైర్మన్ వెంకటపతి రాజు, మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్, టౌన్ అధ్యక్షులు డాక్టర్ రాజా నందు, టిడిపి నాయకులు రాజబాబు, మైనారిటీ నాయకులు సుల్తాన్ సుభాన్, బూత్ ఇంచార్జీలు అమ్ముపలి, రేవన్న, ఈర న్న, రమేష్, గోపాల్, తదితర టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిలమత్తూరు మండల కేంద్రంలో 3వ రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నా రాష్ట్ర కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి

**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్:ఆగస్టు08: శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షల కార్యక్రమంలో భాగంగా చిలమత్తూరు మండల కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ టీఎన్ దీపికా వేణు రెడ్డి ఆధ్వర్యంలో 3వ రోజు రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి సీనియర్ నాయకులు వేణు రెడ్డి ఎం పి పి పురుషోత్తం రెడ్డి జోనల్ బూత్ కమిటీ సభ్యులు సురేష్ రెడ్డి కన్వీనర్ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా మధుమతి రెడ్డి మాట్లాడుతు డీ ఎస్ సి అభ్యర్థులకు న్యాయం చేయాలని మెగా డి ఎస్ సి పేరుతో జరిగిన




అన్యాయాన్ని ప్రభుత్వం సరిదిద్దాలని డిమాండ్ చేశారు ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు

# కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై ఆగస్టు 17న కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నాను విజయవంతం చేయండి

**: సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి**

**గుంతకల్లు ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, ఎన్నికల హామీలను విస్మరించిందని సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 6 నుంచి 14వ తేదీ వరకు నిర్వహిస్తున్న జీపు జాతలో భాగంగా శనివారం సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ అధ్యక్షతన గుంతకల్లు పట్టణంలోని ఏ సి ఎస్ మిల్లు కాలనీ నుంచి మెయిన్ రోడ్డు మీదుగా పాత గుంతకల్లు, బీరప్ప గుడి సర్కిల్, పొట్టి శ్రీరాములు సర్కిల్ వరకు సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి, ఏఐటి యూసీ జిల్లా అధ్యక్షులు మహేష్ స్థానిక సిపిఐ, ఏఐటియుసి, హమాలి యూనియన్ నాయకులు కార్యకర్తలతో కలిసి జీపు జాత యాత్రను నిర్వహించా రు. ఈ సందర్భంగా స్థానిక పొట్టి శ్రీరాములు సర్కిల్ నందు నిర్వహించిన బహిరంగ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణ స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి రావడానికి బహిరంగ సభల్లో వంద హామీలు చెప్పిందని అవేవీ నెరవేర్చలేదని, కార్పొరేట్ వర్గాలకు దేశ సంపదను దోచిపెడు తూ, కార్మికుల హక్కులను కాలరాస్తున్నా రని విమర్శించింది. నిత్యావసర సరుకులు మరియు గ్యాస్ ధరల విపరీతమైన పెరుగుదలను వెంటనే అరికట్టాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను తక్షణమే విరమించు కోవాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించ డంలో, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కేంద్రం విఫలమైందని అన్నారు. రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించా లని, ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తే ప్రశ్నించే వారి పైన కేసులు బనాయిస్తోందని, విద్యార్థు లకు మంచిగా చదువు అందడం లేదని మేము వస్తే విద్యార్థులుకు మేలు చేస్తామని చెప్పుకుం టుంది తప్ప నీట్ పేపర్ లిక్ అయిందని ఢిల్లీలో దేశవ్యా ప్తంగా విద్యార్థులు కదిలి ప్రభుత్వాన్ని కళ్ళు తెరిపిం చాయని అన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి కూడా రాజీనా మా చేయడం జరిగిందని, అలాగే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నికలో సూపర్ సిక్స్ పథకాల లో లక్షల మంది మహిళలకు 1500 వేస్తామని ఇంతవర కు వేయలేదని మండిపడ్డా రు. 50 సంవత్సరాల వయ సు గల వారికి పింఛన్ ఇస్తామని కల్ల బొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారూ అన్నారు. స్థానిక హంద్రీనీవా కాలువ



నుండి ఉపకాలవ ఏర్పాటు చేయాలని కసాపురం దగ్గర తూము ఏర్పాటు చేయడం జరిగిందని అది సిపిఐ ఘనత అలాగే రాగులపాడు దగ్గర ఉన్న కాలువ ను ఏర్పాటు చేయాలీనీ రైతుల స్వచ్ఛందంగా పార్టీలుకు అతీతంగా మున్సిపల్ కార్యాలయం ముందు నిర్వాదిక దీక్షలు చేపట్టడం జరిగిందని ఆ దీక్ష సందర్శించి గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జులై కల్లా పనులు మొదలుపెట్టే చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ జూలై పోయి ఆగస్టు వచ్చినా కూడా ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని అన్నారు. రాగుల పాడు నుండి కాలువ ఏర్పాటు చేస్తే గుంతకల్లు నియోజకవర్గం లో చెరువు లకు కుంటలకు నీరు ఉంటాయని వీటితో రైతులు మూడు లక్షల 45 వేల ఎకరాలకు పంట పొలాలు చేసుకోవచ్చని తెలిపారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పడి 12 సంవత్సరాలు అయినా ఏ ఒక్క సమస్య పరిష్కారానికి నోచుకోకపోగా, ఎన్నికల్లో చేసిన ఒక్క వాగ్దానాన్ని అమలు చేయలేదన్నారు. అధికారంలోకి రాకముందు నోటికొచ్చిన హామీలిచ్చి...గద్దె నెక్కిన తర్వాత ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. గతంలో ఎన్నడూలేనంతగా రోజు రోజుకూ నిత్యావసర ధరలు ఆకాశాన్నంటు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకే దేశం ఒకే ఓటు అన్నవారు రెండు, మూడు రకాల జీఎస్టీల బదులు ఒకే జీఎస్టీ ఎందుకు పెట్టడం లేదని, పెట్రోల్, డీజిల్, గ్యాస్‌ను జీఎస్టీలోకి ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. మహిళలను అగ్రభాగాన నిలబెడతామని మాటలు చెపుతూ, చేతల్లో మాత్రం మహిళా బిల్లు అమలును కావాలనే తాత్సారం చేస్తున్నారని విమర్శించారు. పాలనలో అన్ని విధాలా ఘోర వైఫల్యం చెందిన మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు పోరాటం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో మార్పు రావాలి... ప్రజాస్వామిక విధానాలు అమలు చేయడంలో మార్పు రావాలన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం మార్పు రావాలి. మతోన్మా దాన్ని వ్యతిరేకించడంలో మార్పు రావాలి. రాజ్యాంగ హక్కులు పరిరక్షించడంలో మార్పు రావాలి. ఎన్నికల విధానంలో మార్పు రావాలి. ధరల పెరుగుదలను అరిక ట్టడంలో మార్పు రావాలి. ఆర్థిక విధానాల అమలులో మార్పు రావాలి. కష్టించి పని చేసే శ్రమ జీవుల జీవితాల్లో మార్పు రావాలి. ఇవన్నీ జరగాలంటే 12 ఏళ్లుగా దిల్లీ గద్దెపై కూర్చుని నియంతృత్వ విధానాలు అమలు చేస్తున్న బీజేపీని అధికారం నుంచి మార్చివే యాలని రాజారెడ్డి అన్నారు. అనంతరం డిఎస్సి అక్రమాలపై వైయస్ ఆర్సీపీ స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు మూడవరోజు చేస్తున్న దీక్షకు సిపిఐ నాయకులు చేరుకొని తమ మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి.మహేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దేవేంద్ర, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పి సి కొల్లాయ ప్ప, సిపిఐ మండల అధ్యక్షులు కార్యదర్శులు రాము రాయల్, రామాంజ నేయులు, ఏఐటీయూసీ పట్టణ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాసులు, మండల్ నాయకులు ఈశ్వరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట నాయక్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జై నరసయ్య, ఏవైఎఫ్ నందు, హమాలి యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ కాలువలు లేక రోడ్లపై నిలిచిన వర్షపు నీరు





**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 8 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పురపాలక సంఘం పరిధిలోని తొట్టిగారిపల్లె గ్రామంలో డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో చిన్నపాటి వర్షానికే వర్షపు నీరు రోడ్లపైనే నిలిచిపోయి, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం కురిసిన వర్షాలకు గ్రామంలోని వీధి రోడ్లన్నీ జలమయమయ్యాయి. వర్షపు నీరు వెళ్లేందుకు సరైన కాలువలు లేకపోవడంతో, నీరంతా ఇళ్ల ముందు, రోడ్లపైనే నిలిచిపోయి చెరువులను తలపిస్తోంది. రోజుల తరబడి నీరు నిల్వ ఉండటంతో దోమలు విపరీతంగా పెరిగిపోయి, గ్రామంలో జ్వరాల బారిన పడుతున్నారని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారని వారు పేర్కొంటున్నారు. ఈ సమస్యపై మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి, తక్షణమే రోడ్లపై ఉన్న నీటిని తొలగించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే గ్రామంలో శాశ్వత డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టి, బ్లీచింగ్ పౌడర్ చల్లించి పారిశుధ్య చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి తమ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రపంచ ఆదివాసీ కోయ్‌తోర్ పండుమ్‌ను విజయవంతం చేయాలి

**-- ఆదివాసీ అఖిలపక్షం పిలుపు**



**కూనవరం, ఆగస్టు 8: ప్రజా జ్యోతి** ఆగస్టు 9న జరుపుకునే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా కూనవరం మండల కేంద్రంలో నిర్వహించే కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఆదివాసీ గిరిజనులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆదివాసీ అఖిలపక్షం నాయకులు బాబు బొర్రయ్య పిలుపునిచ్చారు. ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆదివాసీలను మూలవాసులుగా గుర్తించి, వారి ప్రత్యేకతను, హక్కులను, సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఆదివాసీలు తరతరాలుగా అడవులను, ప్రకృతి సంపదను కాపాడుతూ తమ ప్రత్యేకమైన ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతి, జీవన విధానాలను పరిరక్షించుకుంటూ వస్తున్నాని నాయకులు తెలిపారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఆదివాసీపై ఉందన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి గ్రామం నుంచి ఆదివాసీ మహిళలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కోయ్‌తోర్ పండుమ్‌ను ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని ఆదివాసీ అఖిలపక్షం నాయకులు పిలుపునిచ్చారు. ఆదివాసీ ఐక్యతను చాటుతూ ఆగస్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న మడకం పూర్ణయ్య, వెట్టి వినోద్,కరక రాజ్ కుమార్, పాయం సత్యనారాయణ, తమ్మయ్య, వుయిక కన్నయ్య,నాగమణి, అమ్మాజీ, జయసుధ, సోడే ముత్తయ్య, కారం కన్నారావు, జోడే రాజు,తదితరులు పాల్గొన్నారు

## న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే వరకు పోరాటం ఆగదు!

ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం
కూనవరం బంద్ విజయవంతం
జీఓ నంబర్ 3ను పునరుద్ధరించాలి
-- ఏజెన్సీ చట్టాలను కఠినంగా అమలు చేయాలి



**కూనవరం: ఆగస్టు 8. ప్రజా జ్యోతి** ఆదివాసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేవరకు పోరాటం కొనసాగిస్తామని ఆదివాసీ సంఘాల నాయకులు స్పష్టం చేశారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ, ఏజెన్సీ ప్రాంత చట్టాల అమలు, రద్దయిన జీఓ నంబర్ 3 పునరుద్ధరణ తదితర డిమాండ్లతో శనివారం కూనవరంలో చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల పట్ల అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ నాయకులు, కార్యకర్తలు బంద్ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ధర్మేంద్ర కు వినతిపత్రం అందజేశారు. బురదగూడెం, కూటూరు, రేపాక, కొండాయిగూడెం, దూగుట్ట, నర్సింగపేట తదితర గ్రామాల్లోనూ బంద్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ పాయం రంగమ్మ, జడ్పీటీసీ గుజ్జా విజయ, వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దయిన జీఓ నంబర్ 3ను పునరుద్ధరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదివాసీల హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు.ఆదివాసీల హక్కుల కోసం గిరిజన సంఘాలు పోరాటాలు చేస్తుంటే పోలీసులను అడ్డుపెట్టుకుని ఉద్యమాలను అణచివేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఆదివాసీల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపుతున్న సవతి తల్లి ప్రేమను నమ్మే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఏజెన్సీ ప్రాంత చట్టాలను కఠినంగా అమలు చేసి ఆదివాసీల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు.థింసా నృత్యాలతో గిన్నిస్ రికార్డులు సాధించిన ఘనత ఆదివాసీ బిడ్డలదేనని, అలాంటి ఆదివాసీ యువత భవిష్యత్తును కాపాడే చట్టాలు, జీఓలు ఎందుకు అమలుకు నోచుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిష్పక్షపాతంగా వ్యవహరించి ఆదివాసీల హక్కులను పరిరక్షించాలని కోరారు.సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో బాబు బొర్రయ్య, తెల్లం తమ్మయ్య, పాయం సీతారామయ్య, కరక రాజకుమార్, వెట్టి వినోద్, సున్నం అభిరామ్, మడకం పూర్ణయ్య, ఉయిక కన్నయ్య, లక్ష్మయ్య, మడకం సత్యనారాయణ, పాయం సత్యనారాయణ, కారం జయసుధ, అమ్మాజీ, నాగమణి, కారం కన్నారావు, సోడె ముత్తయ్య, విజయ్, బొగ్గరామారావు, గుండం బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు చేతుల మీదుగా చాందిని శ్రీ బే ఆఫ్ బాపట్ల

**కలెక్టర్ వినోద్ కుమార్ ప్రోత్సాహంతో రూపుదిద్దుకున్న వెబ్‌సైట్‌కు సీఎం ప్రశంసలు**





**బాపట్ల:** జిల్లా పర్యాటక, వాణిజ్య ప్రాధాన్యతను ప్రపంచానికి పరిచయం చేసేలా రూపొందించిన బే ఆఫ్ బాపట్ల ప్రత్యేక వెబ్‌సైట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చీరాలలో నిర్వహించిన నేతన్న నేస్తం సభలో ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ నేతృత్వంలో విన్నకోట చాందిని శ్రీ ఈ వెబ్‌సైట్‌ను రూపొందించారు. సూర్యలంక, చీరాల, నిజాంపట్నం తదితర పర్యాటక ప్రాంతాలతో పాటు వైద్యశాలలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, పోలీస్ సేవలకు సంబంధించిన సమాచారాన్ని వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ఏఐ సాంకేతికతతో వివిధ భాషల్లో సమాచారాన్ని అందుకునేలా దీనిని రూపొందించారు. వెబ్‌సైట్ వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చాందిని శ్రీ వివరించగా, ఆమె కృషిని సీఎం అభినందించారు.కలెక్టర్ ప్రోత్సాహంతో వెబ్‌సైట్‌ను రూపొందించినట్లు చాందిని శ్రీ తెలిపారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియా ప్రైమ్ 9. రిపోర్టర్ విన్నకోట శ్రీనివాసరావు కుమార్తె చాందిని శ్రీ బాపట్ల జిల్లా విశిష్టతను ప్రపంచానికి పరిచయం చేసేలా బే ఆఫ్ బాపట్ల వెబ్‌సైట్‌ను రూపొందించడం అభినందనీయమని ప్రెస్ క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. ఆమె ప్రతిభను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

## ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే దృష్టి

**ప్రజా దర్బార్‌లో అర్జీల వెల్లువ అధికారులకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు ఆదేశాలు**



**బాపట్ల ఆగస్టు 8 ( ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి )** బాపట్ల ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి సత్వర పరిష్కారం చూపించడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రజా దర్బార్ నిర్వహించారు. బాపట్ల మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోని నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ (పి-4) కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.తమకు ఎదురవుతున్న వ్యక్తిగత, స్థానిక సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా. ఆయన ప్రతి ఒక్కరి నుంచి అర్జీలను స్వయంగా స్వీకరించారు. సమస్యల తీవ్రత, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలపై ప్రజలను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ప్రజలు అందజేసిన అర్జీలను పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే మాట్లాడారు. ప్రజల సమస్యలను పెండింగ్‌లో పెట్టకుండా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం దిశగా తీసుకెళ్లడమే ప్రజా దర్బార్ ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## యువతకు ఉద్యోగాలు ఇవ్వడం వైసిపికి ఇష్టం లేదు

**..అందుకే డీఎస్సీ పై దొంగనాటకాలు**

**..మండల టిడిపి ఉపాధ్యక్షులు కుంచం రామకృష్ణారెడ్డి**



చెన్నూరు.. అమ్మ పెట్టదు అడుక్కుతినివ్వదు అన్న సామెత వైసిపి వారికి బాగా నచ్చినట్లు ఉంది, యువతకు ఉద్యోగాలు ఇచ్చి కూటమి ప్రభుత్వం చేయూతని అందిస్తుంటే అది ఓర్వలేకే వైసిపి కి డిఎస్సి పై అక్రమాలు అంటూ దొంగ దీక్షలు చేపడుతుందని మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కుంచం రామ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మెగా డీఎస్సీ నియామకల్లో ఉపాధ్యాయ ఉద్యోగ నియామకాల్లో అవినీతి జరిగిందంటూ వైసీపీ నాయకులు దొంగ రిలే దీక్షలు చేస్తున్నారని దీక్షలు చేస్తున్న వారిలో ఉద్యోగం రాని ఒక్క డీఎస్సీ అభ్యర్థి అయిన ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఒకసారి డిఎస్సీ కాదు మళ్ళీ డిఎస్సీని విడుదల చేస్తుందని, ఉద్యోగాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది అన్నారు. గత ఐదు సంవత్సరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో వైసీపీ ప్రభుత్వం ఒక్కసారి గాని డీఎస్సీ నిర్వహించలేదన్నారు. డీఎస్సీ గురించి మాట్లాడే అర్హత వైయస్సార్సీపి నాయకులకు అసలు లేదన్నారు. కొద్దిరోజుల క్రితం మంత్రివర్యులు నారా లోకేష్ డీఎస్సీ పై అక్రమాలు జరిగి ఉంటే వైసిపి వారు కోరిన చోట చర్చకు సిద్ధమని సవాలు చెశారని ముందుకు రాని గొడ్డలి పార్టీ మళ్ళీ ఈ దొంగ నాటకాలు ఏంటని ఆయన ప్రశ్నించారు. యువగలం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీ నిర్వహించి, అర్హత ఉన్నవారికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని ఉద్యోగాలు చేసుకుంటూ వారి కుటుంబాలు సాఫీగా సాగుతుంటే అది చూసి ఓర్వలేకే ఒకటిన్నర సంవత్సరం తర్వాత నానా యాగి చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. మెగా ఊజ పై ఎంత దుష్ప్రచారం చేసిన నిజాలు మారవు అన్నారు. ప్రశ్నప్రతాల భద్రత నుంచి మెరిట్ లిస్ట్ వరకు ప్రతిదీ రికార్డ్ లలో ఉందని అందుకే మెగా ఊజ పై కుట్రలు ,కుతంత్రాలు,తప్పుడు ప్రచారం ఎంత చేసిన ప్రజలు నమ్మరని తెలిపారు.

# నషా ముక్త్ భారత్‌తో యువతకు ఉజ్వల భవిష్యత్తు-ఎమ్మెల్యే సత్యప్రభ

--తల్లిపాలపై అవగాహన కార్యక్రమం
--బాల్య వివాహ రహిత గ్రామాలే లక్ష్యం..
--టీనేజ్ గర్భధారణలు లేని నియోజకవర్గంగా ప్రత్తిపాడు నిలవాలి
--మిషన్ వాత్సల్య లబ్ధిదారులతో ఎమ్మెల్యే సత్యప్రభ ముఖాముఖి
--బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ
--సీడీపీవోలు పర్వత వెంకటలక్ష్మి,టిడిఆర్ పద్మావతి ఆధ్వర్యంలో కార్యక్రమం..



**కాకినాడ జిల్లా ఆగస్టు 08( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేసి.. బాలికల రక్షణ,ఆరోగ్యం,విద్యకు ప్రాధాన్యం కల్పిస్తూ ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని టీనేజ్ గర్భధారణలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పిలుపునిచ్చారు. యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచి నషా ముక్త్ భారత్ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.ప్రత్తిపాడు లయన్స్ క్లబ్‌లో శనివారం ప్రత్తిపాడు,శంఖవరం సీడీపీవోలు టిడిఆర్ పద్మావతి,పర్వత వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త మేడిశెట్టి బాబీతో కలిసి ఎమ్మెల్యే సత్యప్రభ పాల్గొన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల ప్రాధాన్యాన్ని ఎమ్మెల్యే సత్యప్రభ వివరించారు.శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో కీలకమని,ప్రతి తల్లి బిడ్డకు తల్లిపాలు అందించేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.తల్లులు,కుటుంబ సభ్యులకు తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలపై నిరంతరం చైతన్యం తీసుకురావాలని పేర్కొన్నారు.మిషన్ వాత్సల్య స్పాన్సర్‌షిప్ పథకం లబ్ధిదారులతో ఎమ్మెల్యే ముఖాముఖి నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయం సక్రమంగా అందుతున్న తీరును,లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అవసరమైన సహాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. గ్రామాలను బాల్య వివాహ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు, అంగన్‌వాడీ సిబ్బంది,అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.బాలికలకు విద్య అందిస్తూ వారి భవిష్యత్తుపై తల్లిదండ్రుల్లో అవగాహన పెంచాలని,చిన్న వయసులో వివాహాల వల్ల ఎదురయ్యే అనర్థాలను వివరించాలని పేర్కొన్నారు.టీనేజ్ గర్భధారణలు లేని నియోజకవర్గంగా ప్రత్తిపాడును తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ అవసరమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.బాలికల ఆరోగ్యం, పోషకాహారం,విద్యపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు.యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటం తల్లిదండ్రులకే కాకుండా సమాజం మొత్తానికి బాధ్యతగా ఉండాలని సత్యప్రభ పేర్కొన్నారు.నషా ముక్త్ భారత్ లక్ష్యంతో యువతలో చైతన్యం తీసుకురావడంతో పాటు ఆత్మహత్యలు లేని సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.బాలికల రక్షణ నుంచి శిశువుల ఆరోగ్యం వరకు,యువత భవిష్యత్తు నుంచి కుటుంబ సంక్షేమం వరకు ప్రతి అంశంలో సమష్టి కృషితోనే ఆరోగ్యకరమైన,సురక్షితమైన సమాజాన్ని నిర్మించగలమని ఎమ్మెల్యే సత్యప్రభ స్పష్టం చేశారు.ఏలేశ్వరం ఎంపీడీవో రామరాజు వర్మ,రాచపల్లి,శాంతి ఆశ్రమం,పెద్దిపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ ఉషశ్రీ,డాక్టర్ రామ్‌కుమార్,డాక్టర్ యశస్వి,న్యాయవాది అవసరాల దేవి కార్యక్రమ ప్రాముఖ్యతపై వివరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పర్వత సురేష్,ఎంపీపీలు గొల్లపల్లి బుజ్జి,గంటిమళ్ల రాజ్యలక్ష్మి,బద్ది రామారావు, నియోజవర్గ సిబిఎన్ ఆర్మీ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్, ధర్మవరం,లింగంపర్తి సొసైటీ అధ్యక్షులు దాసం శేషారావు పెంటకోట మోహన్,బస్వా మహాలక్ష్మి ప్రసాద్,అంబటి బుజ్జి, వెలుగుల నాని,బొల్లు చిన్నా,శెట్టిబత్తుల వీరబాబు,బొమ్మిడి సత్తిబాబు,తటవర్తి సుబ్బారావు,యిటంశెట్టి భాస్కర బాబు, యర్రాబత్తుల గోవిందునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వరుపుల రాజా జయంతి సందర్భంగా మెగా జాబ్ మేళా

-ఎమ్మెల్యే సత్యప్రభ
--వికాస ఆధ్వర్యంలో ఆగష్టు 14న ప్రత్తిపాడులో నిర్వహణ..
--30-40 కార్పొరేట్ సంస్థలతో ఉద్యోగ అవకాశాలు..
--యువతకు అండగా మెగా జాబ్ మేళా
--జాబ్ మేళా పోస్టర్ల ఆవిష్కరణ..
--నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి..




**కాకినాడ జిల్లా ఆగస్టు 08(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 14న ప్రత్తిపాడులో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ తెలిపారు.దివంగత వరుపుల రాజా జయంతి సందర్భంగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో భాగంగా ఎమ్మెల్యే నివాసం వద్ద ఈ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.జాబ్ మేళాలో సుమారు 30 నుంచి 40 వరకు కార్పొరేట్ సంస్థలు పాల్గొని వివిధ ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నట్లు తెలిపారు. చదువుకున్న యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు అందించాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ప్రత్తిపాడు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సత్యప్రభ కోరారు. అనంతరం మెగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్లను జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ,కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే సత్యప్రభ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు,ఎంపీడీవో ఎంవీఆర్ కుమార్ బాబు,ఎంపీపీలు గొల్లపల్లి బుజ్జి,గంటిమళ్ల రాజ్యలక్ష్మి,గోళ్ళ క్రాంతి సుధాకర్, అన్నవరం ట్రస్ట్ బోర్డు సభ్యుడు పర్వత సురేష్,ధర్మవరం లింగంపర్తి,సొసైటీ అధ్యక్షులు దాసం శేషారావు,పెంటకోట మోహన్,కూటమి నాయకులు బద్ది రామారావు,అలమండ చలమయ్య,బస్వా మహాలక్ష్మి ప్రసాద్, గొంతిన సురేష్, మిరియాల శ్రీను,బొల్లు చిన్నా,రెడ్డి అమర్నాథ్, చక్కపల్లి నవీన్, యిటంశెట్టి భాస్కరబాబు,బొమ్మిడి సత్తిబాబు, యర్రాబత్తుల గోవింద నాయుడు,జువ్విన తిరుపతిరావు, తటవర్తి సుబ్బారావు,యువ నాయకులు అంబటి బుజ్జి, వెలుగుల నాని,శెట్టిబత్తుల వీరబాబు,శెట్టిబత్తుల నానిబాబు, పోలిశెట్టి శ్రీనివాస్, మెల్లిపాక నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన గ్రామస్తుల ప్రయత్నాలు...!

-వార్డెన్ దుర్గా పవన్ పై సస్పెన్షన్ ఎత్తివేత
-విధుల్లో అంకిత భావానికి ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపు
-గౌరీదేవిపేట హాస్టల్ లోనే మరలా బాధ్యతలు స్వీకరణ
-జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ , ఐటీడీఏ పిఓ శుభం నోక్వాల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు
-గౌరీదేవిపేట గ్రామ ప్రజానీకం
-ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు



గౌరీదేవిపేట హాస్టల్ వార్డెన్ దుర్గా పవన్ కుమార్‌పై సస్పెన్షన్ ఎత్తివేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు, ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు

**ఎటపాక ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** నీతి నిజాయితీ క్రమశిక్షణతో పనిచేసే అధికారులకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని గౌరిదేవిపేట గ్రామస్తులు పేర్కొన్నారు. ఒక నిజాయితీ గల అధికారి కోసం ఆ గ్రామస్తులు చేసిన ప్రయత్నాలు నేడు ఫలించాయి. వివరాల్లోకెళితే గత నెల 14వ తేదీన ఎటపాక మండల పరిధిలోని గౌరీదేవిపేట సాంఘిక సంక్షేమ శాఖ వసతిగృహం ప్రాంగణంలో విద్యార్థులతో వెట్టి చాకిరి పనులు చేయిస్తున్నట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ స్పందించి స్థానిక వార్డెన్ ఏ.దుర్గా పవన్ కుమార్ పై సస్పెన్షన్ వేటు వేసిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో గౌరిదేవిపేట గ్రామస్తులు స్థానిక సీనియర్ నాయకులు ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు ఆధ్వర్యంలో విధుల్లో అంకితభావానికి క్రమశిక్షణకు వార్డెన్ దుర్గా పవన్ కుమార్ మారుపేరని విద్యార్థులతో ఆయన ఎటువంటి వెట్టి చాకిరి పనులు చేపించలేదని పేర్కొంటూ మరలా తమ గౌరిదేవిపేట హాస్టల్లోనే వార్డెన్ గా దుర్గా పవన్ కుమార్ కు రి పోస్టింగ్ ఇవ్వాలని కోరుతూ ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ , చింతూరు ఐటీడీఏ పీవో శుభం నోక్వాల్ ఆదేశాల మేరకు సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఎంవిఎన్.మూర్తి ఏఎస్డబ్ల్యూవో జయలక్ష్మి , స్థానిక ఎంపీడీవో విజయదత్ ఎంఈఓ సరియం రాజులు గౌరిదేవిపేట హాస్టల్ లో విచారణ జరిపి విద్యార్థులతో వెట్టి చాకిరి పనులకు సంబంధించి ఎటువంటి ఆధారాలు లభించకపోవడంతో ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. దాంతో చింతూరు ఐటిడిఏ పిఓ శుభం నోక్వాల్ స్పందిస్తూ గౌరీదేవిపేట హాస్టల్ వార్డెన్ పవన్ కుమార్ రీ పోస్టింగ్ కు ఉత్తర్వులు జారీ చేస్తూ ప్రస్తుతం గౌరిదేవిపేటలో అదనపు బాధ్యతలను నిర్వహిస్తున్న చింతూరు సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ వార్డెన్ ఎం.తాతాజీరావు , ఆ హాస్టల్ పూర్తి బాధ్యతలను తక్షణమే వార్డెన్ దుర్గా పవన్ కుమార్‌కు అప్పగించి చింతూరు సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్‌లో తమ సాధారణ విధులను కొనసాగించాలని ఆదేశించారు. దాంతో వార్డెన్ ఏ దుర్గా పవన్ కుమార్ శనివారం నాడు ఇన్‌చార్జి వార్డెన్ ఎం.తాతాజీరావు నుండి పూర్తి బాధ్యతలు స్వీకరించారు. దాంతో గౌరిదేవిపేట గ్రామస్తులు ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చింతూరు ఐటిడిఏ పిఓ శుభం నోక్వాల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉలవల శివకనకరాజు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు అమరవరపు రాము గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ.. దగా డిఎస్సి.. మాజీ ఎమ్మెల్యే గంగుల

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రి జేంద్రారెడ్డి..



**చాగలమర్రి , ఆగస్టు 8 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మెగా డీఎస్సీ అంటూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగులను దగా చేసిందని మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి అన్నారు. శనివారం దీక్ష శిబిరానికి హాజరైన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ సూపర్ సిక్స్, సూపర్ హిట్ ప్రచారం చేస్తూ హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం నిరుద్యోగులను, రైతులను, మహిళలను మోసం చేసి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం కుంటి సాకులు చెబుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్, చక్రం బీడీ అధినేత మహమ్మద్ షబ్బీర్, మాజీ ఎంపీపీ వీరభద్రుడు, కుమార్ రెడ్డి, గణేష్ రెడ్డి, శేషు రమేష్, రామ్ గురు రెడ్డి వైసిపి యువ నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా మాజీ కౌన్సిలర్ పోలేపల్లి మధవ్ కుమార్ (మధు) బిజెపిలో చేరిక





**గుంతకల్లు ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):** 2014 నుండి 2021 వరకు గుంతకల్లు మున్సిపల్ కౌన్సిలర్‌గా వైఎస్సార్‌సీపీ తరపున కౌన్సిలర్ గా పనిచేసిన పోలేపల్లి మాధవ్ కుమార్ (మధు) కొన్ని అనివార్య కారణాలు మరియు వ్యక్తి గత సమస్యల కారణంగా కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉండడం జరిగింది. అయితే, కేంద్రంలో ప్రధాన నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం దేశ అభివృద్ధి కోసం నిరంతరం చేస్తున్న కృషిని గౌరవిస్తూ, బీజేపీ విధానాలకు ఆకర్షితుడై శనివారం భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంది రెడ్డి శ్రీనివాసులు, బీజేవైఎం రాష్ట్ర అధికారి ప్రతినిధి అశోక్ సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు పోలేపల్లి మాధవ్ కుమార్ (మధు) భారతీయ జనతా పార్టీ (బిజెపి) లో చేరినట్లు శనివారం విలేకరులకు తెలియజేస్తూ పత్రికా ప్రకటన ఇవ్వడం జరిగింది.

## పార్టీ కోసం కష్టపడితే గుర్తింపు లేదా? జనసైనికుల్లో పెరుగుతున్న అసంతృప్తి!

క్షేత్రస్థాయిలో అసంతృప్తి జ్వాలలు: గ్రూపు రాజకీయాలపై మండిపడుతున్న జనసైనికులు




**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం (ప్రజా జ్యోతి)** పిఠాపురం, నియోజకవర్గంలో జనసేనలో అంతర్గత విభేదాలు, గ్రూపు రాజకీయాలపై చర్చ జోరందుకుంది. పార్టీ కష్టకాలంలో జెండా మోసిన క్షేత్రస్థాయి కార్యకర్తలకు ప్రస్తుతం తగిన గుర్తింపు, ప్రాధాన్యం దక్కడం లేదనే అసంతృప్తి పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. తమను పక్కనపెట్టి కొత్తగా వచ్చిన వారికి పదవులు, ప్రాధాన్యం కల్పిస్తున్నారనే అభిప్రాయాలు కొందరు కార్యకర్తల నుంచి వినిపిస్తున్నాయి.

**కష్టకాలం గుర్తు లేదా?**

జనసేన ఆవిర్భావం నుంచి పార్టీ కోసం పనిచేసిన పలువురు కార్యకర్తలు 2019 ఎన్నికల సమయంలో గ్రామాలు, వార్డుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పోలింగ్ ఏజెంట్లను ఏర్పాటు చేయడం మొదలుకొని పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వరకు క్షేత్రస్థాయి సైనికులు కీలకంగా పనిచేశారని గుర్తుచేస్తున్నారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత అదే కార్యకర్తలకు తగిన గుర్తింపు లభించడం లేదనే ఆవేదన వ్యక్తమవుతోంది.మర్రి దొరబాబు వంటి క్షేత్రస్థాయిలో పార్టీ కోసం పనిచేసిన వారిని పక్కన పెడుతున్నారనే చర్చ కూడా స్థానికంగా జరుగుతోంది. కష్టకాలంలో పార్టీ జెండా మోసిన వారికి కాకుండా ఇటీవల పార్టీలోకి వచ్చిన వారికి ప్రాధాన్యం పెరుగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామాలతో కొందరు సీనియర్ కార్యకర్తలు సైతం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారనే ప్రచారం జరుగుతోంది. అయితే ఈ అంశాలపై పార్టీ నాయకత్వం అధికారికంగా స్పందించాల్సి ఉంది.

**అసలుప్రజా సమస్యల సంగతేంటి?**

గొల్లప్రోలు పట్టణంలో తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, ఉపాధి వంటి సమస్యలు ప్రజలను వేధిస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. వీటిపై ప్రజల తరఫున గట్టిగా పోరాడాల్సిన సమయంలో నాయకుల మధ్య నెలకొన్న అంతర్గత వ్యవహారాలే చర్చనీయాంశంగా మారడం ఆందోళన కలిగిస్తోందని రాజకీయ వర్గాలు అంటున్నాయి. నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం లోపిస్తే దాని ప్రభావం పార్టీపై పడే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలాన్ని కాపాడుకోవాలంటే అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.

**అధిష్ఠానం దృష్టి పెట్టేనా?**

పార్టీ కోసం కష్టపడిన సీనియర్, క్షేత్రస్థాయి కార్యకర్తలను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యం కల్పించాలని పలువురు కోరుతున్నారు. వ్యక్తిగత విభేదాలు, గ్రూపు రాజకీయాలకు స్వస్తి పలికి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచిస్తున్నారు. పిఠాపురం నియోజకవర్గంలో క్షేత్రస్థాయి పరిస్థితులపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించి కార్యకర్తల మధ్య నెలకొన్న అసంతృప్తిని చల్లార్చేందుకు చర్యలు తీసుకోవాలని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. పార్టీ బలోపేతానికి ఐక్యతే కీలకమని, అందరినీ కలుపుకొని నడిస్తేనే క్షేత్రస్థాయిలో జనసేన మరింత బలోపేతమవుతుందని కార్యకర్తలు చెబుతున్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని మర్యాద పూర్వకంగా కలిసిన జహాంగీర్ భాష



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 8 (ప్రజా జ్యోతి)**దరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సీమాంక్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ షేక్ జహంగీర్ భాష శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు ఈ సందర్భంగా బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నూతన ఇన్చార్జిగా నియమితులైన మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నూతనొత్తేజంతో నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రికి తెలిపామన్నారు అలాగే కార్యకర్తలు కూడా ఉత్సాహంగా పాల్గొంటున్నారని ప్రతి ఇంటి గడప కు వెళ్ళినప్పుడు ప్రజలు కూడా కూటమి పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలపై సంతృప్తిని వ్యక్తం చేస్తున్నట్లు ఆయన దృష్టికి తీసుకెళ్లామన్నారు అలాగే సీమాంక్ ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన నూతన పరికరాలను మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు.

## ఒంగోలు మహాసభ దద్దరిల్లాలి!

**మాదిగ ఉద్యోగులంతా భారీగా తరలిరావాలి**

**ఎంఈఎఫ్ నంద్యాల జిల్లా ఇన్చార్జి రామతీర్థం శేషు మాదిగ పిలుపు**



**నంద్యాల:ఆగస్టు 8,(ప్రజా జ్యోతి)** మాదిగ ఉద్యోగుల హక్కులు, సంక్షేమం, ఐక్యతను చాటిచెప్పేలా ఒంగోలులో ఈ నెల 9న నిర్వహించనున్న మాదిగ ఉద్యోగుల 5వ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని ఎంఈఎఫ్ నంద్యాల జిల్లా ఇన్చార్జి రామతీర్థం శేషు మాదిగ పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ అనంతరం జరుగుతున్న ఈ జాతీయ మహాసభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగ ఉద్యోగులు పెద్దఎత్తు న తరలిరావాలని ఆయన కోరారు.నంద్యాల జిల్లా నుంచి మహాసభకు భారీగా ఉద్యోగులను తరలించేందుకు జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ఇన్చార్జిలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి మండలం నుంచి అధిక సంఖ్యలో మాదిగ ఉద్యోగులు పాల్గొని ఒంగోలు మహాసభను విజయవంతం చేయాలని కోరారు.

**సంస్థాగత బలోపేతమే లక్ష్యం**

మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్)ను మరింత బలోపేతం చేయడంతోపాటు సంస్థాగత పునర్నిర్మాణానికి అవసరమైన కార్యాచరణను ఈ జాతీయ మహాసభలో రూపొందించను న్నట్లు శేషు మాదిగ తెలిపారు. మాదిగ ఉద్యోగుల సమస్యలు, హక్కులు, సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణపై సభలో విస్తృతంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు."మన ఐక్యతే మన బలం.. మన హక్కుల సాధనే మన లక్ష్యం" అనే నినాదంతో ప్రతి మాదిగ ఉద్యోగి ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం సంఘటిత శక్తిని చాటాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

**డ్రెస్‌కోడ్ తప్పనిసరి**

మహాసభకు హాజరయ్యే ప్రతి ఉద్యోగి తెల్ల చొక్కా, నల్ల ప్యాంటు ధరించి రావాలని సూచించారు. సమయపాలన పాటించడంతోపాటు ప్రతి ఉద్యోగి ఒక పాస్‌పోర్టు సైజు ఫొటో వెంట తీసుకురావాలని కోరారు. నంద్యాల జిల్లా నుంచి భారీ సంఖ్యలో ఉద్యోగులు తరలివచ్చి ఒంగోలు మహాసభను విజయవంతం చేయాలని రామతీర్థం శేషు మాదిగ పిలుపునిచ్చారు.

## ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే ముప్పిడి

**పెద్దేవం గ్రామంలో సంక్షేమ పథకాల అమలుపై ఆరా**



**తాళ్లపూడి, ఆగస్టు 8, ప్రజాజ్యోతి న్యూస్**కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.ముందుగా గ్రామస్తులతో మమేకమై కొద్దిసేపు చర్చించిన ఎమ్మెల్యే, అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి స్వయంగా వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. పెంచిన పెన్షన్లు, ఉచిత గ్యాస్, మహిళలకు ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం తదితర పథకాల లబ్ధి వివరాలపై ప్రజలతో వివరంగా మాట్లాడారు.ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు మహిళలు కొత్త పింఛన్లు ఎప్పుడు వస్తాయని అడిగారు. దీనికి సమాధానంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు నెలల వ్యవధిలో అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త పింఛన్లు అందుతాయని హామీ ఇచ్చారు. అనంతరం నాలుగు లక్షల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధ్యతలకు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు కోడి శంకరం, కొవ్వూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు తిగిరిపల్లి గోపి, బూత్ ఇన్చార్జిలు మల్లెపూడి హనుమంతరావు, గెడ్డం రాధాకృష్ణ, తిరిగిపల్లి పండు, ముప్పిడి రాజేష్, బోడపాటి గంగరాజు, జనసేన నాయకులు కల్లూరి సుబ్రహ్మణ్యం, నామన బూరయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు ఇందుగుల రామకృష్ణ, బట్టు రమేష్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి జొన్నకూటి రవితేజ, కూచిపూడి గణపతి, ప్రత్తిపాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# నారా చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వాల్మీకి నూతన విగ్రహాన్ని ఇస్తాం**

**మూడు సంవత్సరాల లో గుంతకల్లు నియోజకవర్గమును మరింత అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**





**గుంతకల్లు ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):** కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భం గా రెండేళ్ల నమ్మకం – సంక్షేమం – అభివృద్ధి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా శనివారం గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుంతకల్లు మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి కలిసి గుంతకల్లు పట్టణం లోని 5,మరియు 6 వార్డులలో ఇంటింటికి తిరిగి గత రెండేళ్ల కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. ముందుగా స్థానికంగా ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాల్మీకి మహర్షి సర్కిల్ ను మరింత అభివృద్ధి చెయ్యండి వాల్మీకి మహర్షి నూతన విగ్రహాన్ని నా సొంత నిధులతో ఇస్తానని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం హామీ ఇచ్చారు. అనంతరం వార్డులో ఇంటింటికి తిరుగుతూ మహిళలతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ బడికి వెళ్లే ప్రతి ఒక్కరికి ఇంటిలో ఎంతమంది ఉంటే అంత మందికి తల్లికి వందనం అందజేస్తున్నామని,ప్రతి వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతు న్నామని, ప్రజలందరూ గుంతకల్లు లోని వార్డుల అభివృద్ధిని చూసి సంతోషపడుతున్నారని అన్నారు. అనంతరం దోనిముక్కల రోడ్డులో గల కాలనీలో అమృత్2.0 పథకం 37 కోట్ల 11 లక్షలు రూపాయలతో పనులకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి పైప్ లైన్ మరియు ఓవర్ హెగ్డే ట్యాంకుల శిలాఫలక శంకుస్థాపన, నిర్మాణాన పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ మన రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి చెందుతుందని, అలాగే గుంతకల్లు లో రోడ్లు నిర్మాణాలు, కాలువల నిర్మాణాలు మరియు కాలనీలలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామ ని, గుంతకల్లులో ఎన్నడు చెరుగని అభివృద్ధి ఈ రెండేళ్ల కూటమి ప్రభుత్వం లో జరుగుతుందని, రానున్న మూడు సంవత్సరాలలో గుంతకల్లు నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం దోని ముక్కల రోడ్డు ఎన్టీఆర్ కాలనీవాసులు మాట్లాడు తూ గత ఐదు సంవత్సరా ల్లో మాకు తాగునీరు సమస్య ఉందని తెలియజే సిన పట్టించుకున్న నాయకు డు లేరని మేము మీకు అర్జీ ద్వారా పెట్టుకోవడంతో స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి మా సమస్యలు పరిష్కరించినం దుకు మా ఎన్టీఆర్ కాలనీవా సులు తరఫున హృదయ పూర్వక ప్రత్యేక ధన్యవాదా లు తెలియజేస్తున్నాము. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి ప్రభుత్వాన్ని నుంచి ఎవరు పోటీ చేసిన గెలిపించి తీరుతామని సభసమము ఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్, మరియు టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్.కృష్ణారెడ్డి, ఎంఈ ఇంతియాజ్, ఏఈలు సూర్యనారాయణ, హరికృష్ణ, మార్క్ఫెడ్ స్టేట్ డైరెక్టర్ కేసీ హరి, జి ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, అంజి, పట్టణ అధ్యక్షులు గుణశేఖర్, పాల మల్లికార్జున, మాజీ మార్కెట్ చైర్మన్ గుమ్మనూరు వెంకటేశులు, బండారు ఆనంద్, తలారి మస్తానప్ప, మాజీ కౌన్సిలర్ వై.సుధాకర్, కదిరప్ప, శ్రీరాములు, వార్డు ఇన్చార్జిలు కేశప్ప, శేఖర్, భాస్కర్, రమేష్, క్లస్టర్ ఇంచార్జి ఎన్. రవికుమార్, పార్టీ సెక్రెటరీ ఫజుల్, గుజిరి మహమ్మద్ ఖాజా, నగర డోనా వీరేష్, నందీశ్వర్, గుమ్మనూరు సుధాకర్, రాయల్ వెంకటేష్, పూల మల్లన్న, గారి మిద్ది శ్రీనివాసులు, బిజెపి నాయకులు కొలిమి రామాంజనేయులు, జనసేన నాయ కులు రంగా రాయల్ కూటమి మాజీ కౌన్సిలర్లు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

**కూటమి ప్రభుత్వం డీఎస్సీ అక్రమాలతో నిరోద్యోగులను దగా చేసింది**







**కౌతాళం, ఆగస్టు 08 ప్రజా జ్యోతి** డీఎస్సీ--2025 నియామక ప్రక్రియలో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి, నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. ఆగస్టు 6 నుంచి 9 వరకు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా శనివారం చేపట్టిన డీఎస్సీ ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో సంవత్సరాల తరబడి శ్రమించిన నిరుద్యోగ యువతలో ప్రస్తుతం నెలకొన్న ఆందోళనకు ప్రభుత్వం బాధ్యతాయుతంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. నియామక ప్రక్రియపై అభ్యర్థులు లేవనెత్తుతున్న సందేహాలను నివృత్తి చేయడంతో పాటు, ఆరోపణలకు సంబంధించి సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన ఒక్క అభ్యర్థికి కూడా అన్యాయం జరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని కోరారు.డీఎస్సీ అభ్యర్థుల సమస్య కేవలం ఉద్యోగ నియామకానికి సంబంధించిన అంశం కాదని, వేలాది కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న విషయమని పేర్కొన్నారు. అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారి వెంట నిలిచి ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.యువత భవిష్యత్తును ప్రభావితం చేసే ఉద్యోగ నియామక ప్రక్రియలో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం ఉండాల్సిన అవసరం ఉందన్నారు.డీఎస్సీ అభ్యర్థుల్లో నెలకొన్న ఆందోళనను ప్రభుత్వం అర్థం చేసుకుని,వారి సందేహాలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని కోరారు. నియామక ప్రక్రియపై సమగ్రంగా సమీక్షించి అర్హులైన అభ్యర్థుల ప్రయోజనాలను కాపాడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. జైపాల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. డీఎస్సీ అభ్యర్థులు తమ హక్కుల కోసం శాంతియు తంగా ఉద్యమిస్తున్నారని, వారి ఆందోళనలను ప్రభుత్వం సానుకూల దృక్పథంతో పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నా రు. యువత, విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం వారి పక్షాన నిలుస్తుందని తెలిపారు.డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.దేశాయి ప్రహ్లాద ఆచారి గారు మాట్లాడుతూ డీఎస్సీ--2025 నియామక ప్రక్రియపై వచ్చిన ఆరోపణలు, అభ్యర్థులు వ్యక్తం చేస్తున్న అభ్యంత రాలపై నిష్పాక్షికంగా, సమగ్రంగా విచారణ నిర్వహించి వాస్త వాలను వెలుగులోకి తీసుకురావాలని నాయకులు డిమాండ్ చేశారు. అర్హత కలిగిన అభ్యర్థుల ప్రయోజనాలను కాపాడటం తో పాటు, భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు తలెత్తకుండా నియామక ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించా లని ప్రభుత్వాన్ని కోరారు.డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారి పక్షాన నిలిచి పోరాటా న్ని కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. మంత్రాలయంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షకు డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగ యువత, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వైయస్ఆ మంత్రాలయం నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు మండల యువజన విభాగం అధ్యక్షులు తదితర నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, ఎమ్మెల్యే పిఎ వెంకటరామిరెడ్డి, మాబుసాబ్,మాజీ సర్పంచ్ పాల్ దినకర్,ఏకాంబరం రెడ్డి, రౌడూర్ ఆర్ఎం,సుధా కర్ రెడ్డి, నదిచాగి లింగన్న గౌడ్ సూలేకేరి ఆదినారాయణ రెడ్డి,తహేర్ వలి, ఇద్రుస్,జైపాల్, మంత్రాలయం సోషల్ మీడియా తోవి గౌతమ్,సక్రి శ్రీరామ్,వడ్డే నరసింహ, రామ కృష్ణ, ఎన్టీఆర్ నగర్ భాషా,జీడి. ఖదీర్,అనీఫ్ సుధాకర్, బసవ మరియు సోషల్ మీడియా మండల కన్వీనర్ ఖాదర్ లింగ మరియు మండలం యువజన విభాగ అధ్యక్షులు కార్యదర్శులు కౌతాళం మండల వివిధ గ్రామాలుకు సంబంధించిన సర్పం చులు నాయకులు కార్యకర్తలు అభిమానులు వారి అందరికీ సంఘీభావం తెలిపారు

# దుర్గాడ శివాలయంలో వైభవంగా పందిరి రాట మహోత్సవం.. ప్రారంభమైన స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాలు!

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)**దుర్గాడ గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామివారి ఆలయం శనివారం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. ఈ ఆలయ ప్రతిష్ఠాపన జరిగి 50 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, ఈ ఏడాది స్వామివారికి అత్యంత ప్రతిష్టాత్మకంగా "స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాలు" నిర్వహిస్తున్నారు. ఈ మహత్తర ఉత్సవాలకు శనివారం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది.బ్రహ్మోత్సవాల ప్రారంభ సూచికగా ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో "పందిరి రాట" మహోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య, మంగళ వాయిద్యాల నడుమ భూమి పూజ చేసి పందిరి రాటను ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంతో దుర్గాడ స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవ వేడుకలు అధికారికంగా ప్రారంభమయ్యాయి.ఆలయ ప్రతిష్ఠాపన యాభై ఏళ్లు పూర్తి చేసుకున్నందున, ఈ ఏడాది ఉత్సవాలను మునుపెన్నడూ లేని విధంగా అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సర్వసన్నద్ధమైంది. ఇందులో





భాగంగా ఈసారి ఆలయంలో విశేషంగా 108 భజన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భజన బృందాలతో ఈ కార్యక్రమాలు భక్తులను అలరించాయి. శనివారం జరిగిన ఈ పందిరి రాట మహోత్సవంలో స్థానిక భక్తులు, మహిళలు, భజన సమాజాల సభ్యులు, మరియు ఆలయ సేవా సమితి బృందం పాల్గొన్నారు. స్వామి వారికీ, అమ్మవారికీ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భజన బృందాల కీర్తనలు, మంగళ హారతులు, ఆధ్యాత్మిక ప్రసంగాలతో ఆలయ పరిసరాలన్నీ శివనామస్మరణతో మారుమోగాయి. ఉత్సవాలు ముగిసే వరకు ప్రతిరోజూ ఆలయంలో ప్రత్యేక ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ఆలయ సేవా సమితి ప్రతినిధులు తెలిపారు.

# గొడ్డలి పార్టీ ఈ రాష్ట్రానికి అవసరం లేదని గుర్తించండి





**అభివృద్ధి పనుల శంఖుస్థాపన సభలో మంత్రి నిమ్మల రామానాయుడు.**

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగస్టు 8.** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే సంక్షేమము, అభివృద్ధిని సమ ప్రాధాన్యతతో చేస్తూ సంపద సృష్టించడానికి అనువైన పారిశ్రామీకరణ, ప్రాజెక్టులు పూర్తి చేయడం వంటి వాటితో ముందుకు వెళుతున్నదని ఇక ఈ రాష్ట్రానికి గొడ్డలి పార్టీ అవసరం లేదని రాష్ట్ర ప్రజల గుర్తించాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు నియోజకవర్గం పరిధిలో పోడూరు, యలమంచిలి పాలకొల్లు మండలాలలోని పలు గ్రామాలలో ఒక కోటి 95 లక్షల వ్యయంతో నిర్మించనున్న పలు సి సి రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలకు శనివారం కూటమి నాయకులతో కలిసి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా పాలకొల్లు మండలం వెలివెలలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన సభలో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా పలు సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం మన రాష్ట్రంలో అమలు చేస్తున్నదన్నారు. నెలవారీ పింఛన్లకై మూడు వేల కోట్ల రూపాయలు నెలకు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు గత పదవీకాలంలోను ఇప్పుడు రెండు లక్షల టీచర్ ఉద్యోగాలు ఇచ్చారన్నారు. జగన్ తన ఐదేళ్ల పాలల్లో డీఎస్సీ లో టీచర్ ఉద్యోగాలు భర్తీ చేయకపోగా డీఎస్సీ నియమకాలను వ్యతిరేకించటం, నేడు నిరుద్యోగుల పేరుతో ఆందోళన చేయడం అంతా రాజకీయ డ్రామా అని మంత్రి పేర్కొన్నారు. నిరుద్యోగుల భవిష్యత్తును రాజకీయాలకు వాడుకోవడం వైసిపి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాజకీయ డ్రామాలకు తలోగ్గేది లేదని స్పష్టంచేశారు. టీచర్ రిక్రూట్మెంట్ ను అడ్డుకోవాలని కోర్టులో 356 రిట్ పిటిషన్లు వేసి నిరుద్యోగులపై గొడ్డలివేటు వేసింది జగన్ ను ఎవరూ క్షమించరన్నారు. డీఎస్సీ నియమకాలపై ప్రశ్నించే ముందు తమ హయాంలో ఎందుకు ఉద్యోగాలు భర్తీ చేయలేదో జగన్ సమాధానం చెప్పాలన్నారు. యువతకు ఉద్యోగాలు ఇచ్చే ప్రభుత్వానికి అండగా నిలవాలి.. ఉద్యోగాలపై రాజకీయాలు చేసే గొడ్డలి పార్టీని నిలదీయాలన్నారు. ప్రతి ఏడాది డీఎస్సీ ,మెగా డీఎస్సీ అంటూ హామీలు ఇచ్చి మాట తప్పిన జగన్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలన్నారు. యువత భవిష్యత్తు కు బాటలు వేస్తూ 16 వేల డీఎస్సీ పోస్టులు భర్తీకి శ్రీకారం టీచర్ల పోస్టులు ఇస్తుంటే గొడ్డలి పార్టీ అడ్డుకుంటున్నదని విద్యార్థుల భవిష్కత్తును మరింత తీర్చిదిద్దడానికి టీచర్ పోస్టులు భర్తీ చేయాలనుకుంటే వాటిని అడ్డుకొని విద్యార్థులను విద్యా వ్యవస్థను పాడు చేయడానికి చూస్తున్నారన్నారు. జగన్ హయాంలో పేదల కడుపు నింపే అన్నా కాంటీన్లను మూసివేసి వారి కంచాలను లాక్కోవడం ధర్మమా అని మంత్రి ప్రశ్నించారు కూటమి ప్రభుత్వం నడుపుతున్న అన్నా క్యాంటీన్ లలో రోజుకి ఐదు లక్షల మంది పేదలు రూ 5. భోజనంతో కడుపు నింపుకుంటున్నారన్నారు. ఎన్నికలలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఎంత మంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు తల్లికి వందనం అమలు జరుగుతున్నదన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వం నిధులతో చేస్తున్న అభివృద్ధి పనులతో పాటు పలు కంపెనీలను అభ్యర్థించి వారు నమ్మకంతో ఇస్తున్న నిధులతో నియోజకవర్గంలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ గ్రామాలలో కైలాస వనం సుందరీకరణ వంటి అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ తనకు అసరాగా ఉండి తాను చేస్తున్న అభివృద్ధి చూసి వచ్చే ఎన్నికలలో ఇటు వంటి వ్యక్తి మనకు ఉండటం అవసరమని గుర్తించి విజయం చేకూర్చాలన్నారు. టిడిపి మండల అధ్యక్షులు పాముల రజని కుమార్, బీజేపీ రాష్ట్ర నాయకులు యు. కపర్ధి మండల గ్రామ టిడిపి బిజెపి జనసేన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాలకొల్లులో శ్రీ కృష్ణదేవరాయల పట్టాభిషేక వేడుకలు

**మండలి శతజయంతి స్మారక సాహితీ సభ.**



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగస్టు 8.** దేశభాషలందు తెలుగు లెస్స అంటూ., తెలుగు భాష గొప్పదనాన్ని ఎలుగెత్తి చాటిచెప్పిన శ్రీ కృష్ణ దేవరాయల 518 వ పట్టాభిషేకం వేడుకలు తెలుగు జాతిరత్న, దివిసీమ గాంధీ మండలి వెంకట కృష్ణారావు శతజయంతి స్మారక వేడుకలు శ్రీ కృష్ణ దేవరాయ సాంస్కృతిక విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పాలకొల్లు లయన్స్ కమ్యూనిటీ హాల్ లో ఘనంగా జరిపారు. ఈసందర్భంగా జరిగిన సాహితీ సభలో ఆంధ్రప్రదేశ్ నాటక పరిషత్ ల సమాఖ్య అధ్యక్షులు బుద్దాల వెంకట రామారావు మాట్లాడుతూ పాలకొల్లులో శ్రీ కృష్ణదేవరాయల పట్టాభిషేక మహోత్సవం జరగటం తెలుగు భాష కు, రాయలు రచించిన ఆముక్త మాల్యాద మహా కావ్యానికి, పట్టాభిషేక మహోత్సవం జరుపుతున్నట్లు ఉందని ఈ కార్యక్రమం ఎంతో సంతోషకరమని సాహితీ ప్రియుల హర్షధ్వనుల మధ్య ప్రస్తుతించారు. కళారంజని నాటక పరిషత్ అధ్యక్షులు జవ్వాది ధాశరధి శ్రీనివాస్ మాట్లాడుతూ విజయనగర సామ్రాజ్యము కీ.శ.1336 నుండి 1665 వరకు ఎందరో రాజులు పరిపాలించినా 1509 నుండి 1529 వరకు పరిపాలించిన ఓటమిఎరుగని విజేత, సాహితీ సమరాంగాణ సార్వభౌముడు శ్రీ కృష్ణదేవరాయలు ఎనలేని కిర్తికెక్కారని, అలాగే మాజీ మంత్రివర్యులు, నిరాడంబర ప్రజా నాయకుడు, ప్రపంచంలో వున్న తెలుగు భాషాభిమానులు అందరిని ఏకం చేసి 1975 ప్రపంచ తెలుగు మహాసభలకు సారద్యం వహించారన్నారు. విజయవంతం చేసి తెలుగు భాషకు, తెలుగు వారికి గౌరవాన్ని చేకూర్చిన తెలుగు జాతిరత్న,దివిసీమ ప్రజల గుండెల్లో కొలువైవున్న, కీ. శే. మండలి వెంకట కృష్ణారావు గారి శత జయంతి స్మారక సాహితీ సభ శ్రీ కృష్ణ దేవ సాంస్కృతిక విజ్ఞాన కేంద్రం పాలకొల్లు లో నిర్వహించడం అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. ఈ సభకు అధ్యక్షత వహించిన సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు యర్రంశెట్టి వెంకట రత్నం మాట్లాడుతూ చారిత్రక మహనీయులను గౌరవించడం, పూజించడం, స్మరించడం మన తెలుగు వారి సంప్రదాయం అన్నారు. చరిత్రలో మరుగున పడిన చారిత్రక సత్యాలను పరిశోధించడం మన భాద్యత అని, ఆచరిత్రక సత్యాలను వెలికితీసి భవితరాలకు, సమాజానికి తెలియజెప్పడం సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో అసమానతలు లేని సమసమాజ నిర్మాణానికి అవగాహన కల్పించడమే మా ధ్యేయం అని అయన అన్నారు. మండలి వారి శతజయంతి వేడుకను ప్రభుత్వ పండుగగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆయన ధన్యవాదములు సభాముఖంగా తెలియజేశారు. ముఖ్య అతిధులు, అభిమానులు మండలి వెంకట కృష్ణారావు చిత్ర పటానికి, శ్రీ కృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగం గా విద్యార్థినులు తో " భువనవిజయం " సాహితీ రూపకం, ప్రజాగాయకులు చైతన్య ప్రసాద్ అభ్యుదయగీతాలు, నాట్యచార్యులు ప్రసాద్, పాలేశ్వరి, ప్రశాంతి ల కూచిపూడి నృత్య ప్రదర్శనలు సభికులను రంజింపజేసాయి. కళాకారులందరిని గౌరవ అధ్యక్షులు పెనుమాక రాంమోహన రావు, సంగీనీడి వెంకట రంగారావు, కామిశెట్టి అయ్యప్పనాయుడు ఘనంగా సత్కరించారు. సమాజానికి విశిష్ట సేవలంధించిన డా. పెద్దిభోట్ల లక్ష్మీనారాయణ, వంగా నరసింహారావు, మేడికొండ శ్రీనివాసరావు చౌదరి, పెన్మత్స సత్య నారాయణరాజు (బాబు శ్రీ ) శ్రీమతి డా. మల్లుల జ్ఞానేశ్వరి సురేష్, తటవర్తి సుధాకర్, డా. చిన పెద్దిరాజు కోలాటి లకు ఘనంగా ప్రతిభా సత్కారించి, జ్ఞాపికలు అందించారు. సంస్థకార్యదర్శి కొమ్ముల మురళీ కృష్ణ స్వాగతం,కోశాధికారి జక్కంపూడి మదన్ వందన సమర్పణ చేసారు. ఈకార్యక్రమంలో సంస్థ కార్యవర్గ సభ్యులు సభ్యులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి

- విద్యా శాఖా మంత్రి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి
- నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి
- డీఎస్సీ పరీక్షను తిరిగి పారదర్శకంగా నిర్వహించాలి
- నిరుద్యోగ భృతిని తక్షణమే చెల్లించాలి
- పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,వసతి దీవెన బకాయిలను వెంటనే చెల్లించాలి
- ఈ నెల 10 న జరగబోయే నిరసన ర్యాలీని విజయవంతం చేయాలి
- వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్ ) దుంపల రామారావు







**ఇచ్ఛాపురం, ప్రజాజ్యోతి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన మెగా డీఎస్సీ 2025 పై ఉపాధ్యాయ నియామక పరీక్షల్లో జరిగిన అక్రమాలు , అవకతవకలపై సీబీఐ సమగ్ర దర్యాప్తు చేపట్టాలని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్ ) , రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు అన్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గశీ లో ఏపీ జెన్ జెడ్ వార్ రిలే నిరహార దీక్ష ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త సాడి శ్యాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్ ), ఇచ్ఛాపురం పరిశీలకులు దుంపల రామారావు మాట్లాడుతూ అధికారం చేపట్టిన వెంటనే మెగా డీఏసీ పై సంతకం పెట్టి భారీగా ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం చివరకు దానిని దగా డీఎస్సీగా మార్చిందన్నారు. పారదర్శక అంటే వైఎస్సార్సీపీ అని గతంలో భర్తీ చేసిన రెండు లక్షల సచివాలయం ఉద్యోగాలపై ప్రతిపక్షం ఒక్క ఆరోపణ కూడా చేయలేకపోయారన్నారు. కానీ ప్రస్తుతం కూటమి హయంలో నిర్వహించిన మెగా డీఎస్సీపై ఎన్నో ఆరోపణలు వినిపిస్తున్నా యని ,డీఎస్సీ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవక తవకలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని కోరారు. ప్రభుత్వ బాధ్యతారహితం వల్ల వేలాది మంది ఉద్యోగులు నష్టపోయారన్నారు. డీఎస్సీ పరీక్షను రద్దు చేసి తిరిగి పారదర్శ కంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన నిరుద్యోగులందరికీ ప్రతి నెలా రూ. 3,000 నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్ మెంట్ వసతి దీవెన బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలని ఈ నిరసనల ద్వారా డిమాండ్ చేసారు. ఈ నెల 10 న జరగబోయే డీఎస్సీ అక్రమాలపై నిర్వహించే నిరసన ర్యాలీకి నిరుద్యోగులు, నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీ లు మాజీ సర్పంచ్ లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రావణమాసం సందర్భంగా ఆలయ డిప్యూటీ కమీషనర్,కార్య నిర్వహణ అధికారి శ్రీమతి వాణి ఆధ్వర్యంలో మమ్మరంగా పనులు ప్రారంభం....



**కౌతాళం,ఆగష్టు 08 ప్రజా జ్యోతి** మండలంలోని ఉరుకుంద గ్రామంలో వెలిసిన శ్రీ నరసింహ ఈరన్న స్వామి శ్రావణమాసం సందర్భంగా ఆలయ డిప్యూటీ కమీషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి శ్రీమతి వాణి ఆధ్వర్యంలో వేగంగా పనులు మొదలు పెట్టారు. ఈ సందర్భంగా ఆలయ డిప్యూటీ కమీషనర్ శ్రీమతి వాణి మాట్లాడుతూ నెల రోజుల పాటు జరిగే శ్రావణమాసం మహోత్సవం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా దగ్గరుండి పనులు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే భక్తులకు రాక,పోకలు ఇబ్బంది కలవకూడదని. ఉద్దేశంతో రోడ్డు పనులు కూడా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా రోడ్డు ఇరు వైపులా అడ్డంగా ఉన్న చెట్టును కూడా తొలగిస్తున్నామని తెలిపారు. ఏది ఏమైనా భక్తుల శ్రేయస్సే మాకు ముఖ్యమని తెలిపారు. ఈ శ్రావణమాసం మహోత్సవం ప్రతి ఒక్కరు సహకారంతో ముందుకు వెళ్లి జయప్రదం చేయాలని ఆలయ డిప్యూటీ కమీషనర్, కార్య నిర్వహణ అధికారి శ్రీమతి వాణి తెలిపారు.

## పోడూరులో గరగలమ్మ అమ్మవారికి ఘనంగా సారె మహోత్సవం.



**పోడూరు.ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.ఆగస్టు 8.** పోడూరులో వేంచేసియున్న గరగలమ్మ అమ్మవారికి శనివారం ఘనంగా సారె మహోత్సవం జరిపారు. మహిళా భక్తులు, భక్తులు వివిధ రకాల స్వీట్స్ తో కూడిన సారె లు తీసుకుని వందలాది మహిళా భక్తులు మెయిన్ రోడ్డు కు చేరుకోగా అక్కడినుండి సన్నాయి మేళాలు గరగ నృత్యాలతో గ్రామోత్సవం జరుపుతూ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. పూజల అనంతరం అమ్మవారి ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. కవురు ఈశ్వరరావు, హిమరత్నం దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## గవర్నమెంట్ శక్తి యాప్, చట్టంగురించి విద్యార్థినులకు వివరంగా చెప్పిన సీఐ



**డోన్ ( ప్రజా జ్యోతి) ఆగస్టు 8** నంద్యాల జిల్లాడోన్ టౌన్ సీఐ ఇంతాజ్ భాష ఆధ్వర్యంలో శనివారం శక్తి టీం సిబ్బందివివేకానంద ఇన్స్టిట్యూట్ లో విద్యార్థి, విద్యార్థినులకు ప్రతిష్టత్మాకంగా గవర్నమెంట్ కల్పించిన శక్తి యాప్ గురించి తెలియజేస్తూ శక్తి యాప్ నంబర్ 7993485111 ను తెలుపుతూ ప్రస్తుతం సమాజంలో మహిళల కోసం ఏర్పాటుచేసినఆ చట్టాల వల్ల వాళ్లకు కలిగే రక్షణ గురించి తెలుపుతూ, ముఖ్యంగా ఫోక్సో చట్టం గురించి తెలియజేయడం సమాజంలో ఎవరన్నా మీతో అసభ్యంగా లేదా దురుసుగా ప్రవర్తించినప్పుడు మీరు పోలీసువారికి తెలియపరిస్తే మీకు పోలీస్ వారు రక్షణగా ఉంటారని, అలాంటి ఆపద సమయాల్లో ఎమర్జెన్సీ నెంబర్స్ అయినా 112,100 కి కాల్ చేసి సమాచారం ఇస్తే పోలీసు వారు వెంటనే అక్కడికి వస్తారు అని తెలియజేయడం,అలాగే బాల్యవివాహాలు చిన్న పిల్లలపై నేరాలు జరిగినచో 1098 ఫిర్యాదు చేయవలెనని,వుమన్ వెల్ఫేర్ 181 గురించి, గంజాయి మాదక ద్రవ్యలు బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలుపుతూ, అలాగే సైబర్ క్రైమ్ గురించి తెలుపుతూ క్రైమ్ జరిగిన 2 గంటలలోపల సమాచారం ఇస్తే వారు పోగొట్టుకున్నానా డబ్బులు తిరిగి పొందడానికి అవకాశం ఉంటుంది అలాంటి అప్పుడు వెంటనే 1930 కి ఫోన్ చేసి కంప్లైంట్ చేయాలి, అందరు ఇంటికి వెళ్ళాక అమ్మ నాన్న మొబైల్స్ నందు శక్తి యాప్ ఇన్స్టాల్ చేసుకొనవలెనని, అవేర్నెస్ కలిపిస్తూ ప్రోగ్రాము చేయడం అని తెలిపారు, ఈ కార్యక్రమంలో శక్తి టీం మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

## అనారోగ్యంతో ఉన్న కరెకోటి బలయ్యను పరామర్శించిన వై.నైరుతి రెడ్డి



**గుంతకల్లు ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలం పులిగుట్టపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ పామన్న తండ్రి కరెకోటి బలయ్య అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి శనివారం పులిగుట్టపల్లి గ్రామానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా కరెకోటి బలయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిం చారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు పాటిల్ జయరామిరెడ్డి, శివయ్య, పాపన్న, వన్నూరప్ప, మండల ప్రసార అధ్యక్షులు బి.రామాంజనేయులు, శివ, రామచంద్ర, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి మండలంలో ఆదివాసి గిరిజనబంద్ విజయవంతం

**జీ.వో నెం 3. ఆర్డినెన్స్ జారీచేసి ప్రత్యామ్నాయ జి. వో అమలు చేయాలి.**

**1/70. చట్టం కఠినంగా అమలుపర్చాలి.**

**సీ.ఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి. గిరిజన సంఘాలు డిమాండ్.**



**అనంతగిరి మండలం. ఆగస్టు 8. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. చిలకల గడ్డ పంచాయితీ వెంకయ్యపాలెం గ్రామ రోడ్డు కూడలి వద్ద అఖిలపక్ష నాయకులు మరియు ప్రజాసంఘాలతో శనివారం నాడు చేపట్టిన రాష్ట్ర ఆదివాసి గిరిజన బంద్ విజయవంతం అయింది. బంద్ కార్యక్రమం ఉదయం 6. గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషాల వరకు బంద్ కొనసాగింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సి.పి.ఎం పార్టీ. ఆదివాసి గిరిజన ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు జ.డ్పి.టి.సి దిసరి గంగరాజు ఎం.పీ.పీ టి.మిత్రుల మాజీ ఎం.పీ.పీ శెట్టి నీలవేణి వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు కొర్ర సూర్యనారాయణ వైయస్సార్సీపి మండల పరిశీలకులు మాజీ సర్పంచ్ సేంబి సన్యాసి రావు. సర్పంచ్ ఫోరం అధ్యక్షులు పాంగి అప్పారావు. మండల ప్రధాన కార్యదర్శి శెట్టి లక్ష్మణ్. ఎస్టీ సెల్ అధ్యక్షులు రేగబోయిన స్వామిపాల్గొన్నారుఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ ఆదివాసులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు 1/70. చట్టం. జీ.వో నెంబర్ 3. గిరిజనులకు అత్యంత ప్రధానమైన అంశమని జి.వో నంబర్ 3. రద్దు పై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ మైదాన ప్రాంతానికి చెందిన చేబోలు నీలా ప్రసాద్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడంతో జీ.వో నెంబర్ 3. రద్దయిందని దీనివల్ల ఆదివాసి గిరిజన ప్రాంతాల్లో 100%. ఉద్యోగ అవకాశాలు ఆదివాసులకు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చెందారు. దీనివల్ల ఆదివాసి గిరిజన నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని గత ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జి. వో నెంబర్ 3. కి ప్రత్యామ్నాయ తీసుకువస్తానని చట్టం తీసుకువస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ నిలబెట్టుకుని వెంటనే ప్రత్యామ్నాయ చట్టం అమలులోకి తెచ్చి జి.ఓ నెంబర్ 3. జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రజా సంఘ నాయకులు ఆదివాసి గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఎటపాకలో సంపూర్ణ మన్యం బంద్

**జీవో నంబర్ 3 పునరుద్ధరించాలి**

**1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి**




**ఎటపాక, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** ఆదివాసీ సంఘాల పిలుపు మేరకు ఎటపాక మండలంలో శనివారం మన్యం బంద్ సంపూర్ణంగా జరిగింది. ఆదివాసీ సంఘాల నాయకులు బంద్‌కు పిలుపునివ్వగా, వ్యాపార వర్గాలు స్వచ్ఛందంగా మద్దతు తెలిపి తమ దుకాణాలను మూసివేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ జీవో నంబర్ 3ను పునరుద్ధరించాలని, 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 1/70 చట్టానికి సంబంధించి సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని కోరారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ బంద్‌లో ఆదివాసీ నాయకులు వాసం రాము, గొంది వెంకటేశ్వర్లు, కాక అర్జున్, ఇర్ప అజయ్, సొందే రమేష్, పూనెం వెంకట్రావు, మీడియం సురేష్, వాసం ధర్మరాజు, బుద్దుల నాగేష్, సవలం ముత్తయ్య, తెల్లం శ్రీను, సవలం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతంగా చదివి గొప్ప ప్రయోజకులు కావాలి

**తల్లిదండ్రులు కు ఉపాధ్యాయులు కు మంచి పేరు తీసుకురావాలి: జయన్న**







**గుంతకల్లు ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):** నంద్యాల జిల్లా జూపాడుబంగ్లా అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి మరియు పిడి విజయభాస్కర్ రెడ్డి ఆహ్వానం మేరకు పట్టణంలో స్థానిక యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ యర్రగుంట. జయన్న మరియు రిటైర్డ్ అధ్యాపకులు ధర్మరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులు మరియు సిబ్బంది జయన్న కు ఘన స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశ నుండి పాఠశాలలో మంచి క్రమశిక్షణ మరియు నైతిక విలువలతో కూడిన చదువు చదువుకొని గొప్ప ప్రయోజకులు కావాలని మిమ్మల్ని కన్నవారికి ఉన్న ఊరికి, ఉపాధ్యాయులు కు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి చేరుకోవడానికి నిరంతర శ్రమ పట్టుదల కృషి అవసరమని తెలిపారు. మారుతున్న టెక్నాలజీ పరంగా ప్రతీ ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరుచుకొని నూతన నైపుణ్యాలను పెంపొందిం చుకోవడానికి నిరంతరం ప్రయత్నిస్తూ ఉండాలని చెప్పారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య కు మంచి ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థు ల సమగ్ర అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తూనే ఉంది దీనిని ఉపయోగిం చుకుని ముందుకు వెళ్ళాలని తెలిపారు. మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి డ్రగ్స్, మత్తు పదార్థాలు కు దూరంగా చెడు అలవాట్లు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత స్థాయికి చేరుకోవ డానికి నిరంతర కృషి చేయాలని పిలుపుని చ్చారు. జయన్న విద్యార్థులకు మోటివేషన్ స్పీచ్ ఇస్తూ ప్రతీ ఒక్కరూ లక్ష్యం పెట్టుకుని జీవితంలో విజయం సాధించాలి. చదువు మీ భవిష్యత్తును మార్చగలదు అవకాశాలు మీరే సృష్టించే స్థాయికి ఎదగాలి. విద్యార్థి దశ నుంచి కష్టపడితే ఉన్నతమైన స్థాయిలో ఉండటానికి అవకాశం ఉంటుంది, నిరంతర కృషి తో పట్టుదలతో విజయాలకు పొంగి పోకుండా అపజయాలకు కుంగి పోకుండా మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధించి ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ ప్రోగ్రాం ను పిడి. విజయభాస్కర్ రెడ్డి దగ్గర ఉండి చివరి వరకు పర్యవేక్షించారు. అనంతరం జయన్న ను పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రెండేళ్ల సుపరిపాలన పురస్కరించుకుని విశేషా కార్యక్రమం



**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్: ఆగస్టు 08: శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి:** హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం 10 గంటలకు సంతెబిదునుర్ గ్రామంలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల సుపరిపాలన పురస్కరించుకుని విశేష కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు ప్రతీ ఇంటికీ వెళ్లి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడంతో పాటు సంక్షేమ పథకాల అమలు గ్రామంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల గురించి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పి ఏ లు శ్రీనివాస్ బాలాజీ స హిందూపూర్ రూరల్ మండల కన్వీనర్ హెచ్ ఎన్ రాము మార్కెట్ కమిటీ చైర్మన్ ఆశ్వత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఎం ఆనంద్ కుమార్ తో పాటు స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నిరుద్యోగ సమస్యలపై యువత ఉద్యమించాలి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి)**రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య - డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్ ఆరోపించారు. శనివారం బద్వేల్ పట్టణంలో డివైఎఫ్ఐ నాయకులతో సమావేశమైన అనంతరం వారు మాట్లాడారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. మంత్రి నారా లోకేష్ "యువగళం" పాదయాత్ర సందర్భంగా ప్రతి ఏటా మెగా డీఎస్సీ నిర్వహిస్తామని, ప్రతి ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, ఉద్యోగాలు వచ్చే వరకు ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3000 నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ రెండు సంవత్సరాలు గడిచినా జాబ్ క్యాలెండర్ విడుదల కాలేదని, అరకొర డీఎస్సీ మాత్రమే ఇచ్చారని, నిరుద్యోగ భృతి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ నూతన కమిటీని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షులుగా ఎస్.కె. మస్తాన్ షరీఫ్, కార్యదర్శిగా ఎస్.కె. ఆదిల్, ట్రెజరర్ గా షేక్ ఫాతిమా, ఉపాధ్యక్షులుగా యువరాజ్, సుధాకర్, ఓబుల్ రెడ్డి, నాగేశ్వరి, సహాయ కార్యదర్శులుగా సురేష్, నాగేంద్ర, అరుణ, నాగరత్నమ్మతో పాటు మరో 15 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. ఈ కమిటీ తదుపరి మహాసభల వరకు కొనసాగుతుందన్నారు.

## పేదలకు నాణ్యమైన బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**టిడిపి ఇంచార్జ్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**



**బద్వేలు స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 8 (ప్రజా జ్యోతి)** పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని అందుబాటులోకి తీసుకురావడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బద్వేలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. బద్వేలు పట్టణంలోని మార్కెట్ యార్డ్ కాంప్లెక్స్‌లో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తక్కువ ధరల రైస్ మార్ట్ (నాణ్యమైన బియ్యం విక్రయ కేంద్రం)ను ఆర్డీఓ చంద్రమోహన్‌తో కలిసి ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. బహిరంగ మార్కెట్‌లో నిత్యావసరాల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో, పేద ప్రజలపై భారం పడకుండా ప్రభుత్వం ఈ విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి కుటుంబానికి అవసరమైన సరుకులను సరసమైన ధరలకే అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం అధికారులతో కలిసి ప్రజలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన అమ్మవార్లకు ఆషాడం సారె సమర్పణ

**పోడూరులో వర్షాలు కురవాలని కోరుతూ అమ్మవార్లకు పూజలు**



**పోడూరు, (ప్రజాజ్యోతి), - ఆగస్టు -08 :** పోడూరులో కొలువుదీరి భక్తుల కోర్కెలు తీర్చే అమ్మలగన్నా అమ్మలు గ్రామ దేవతలైన శ్రీ గరగలమ్మ, శ్రీ వెలగలమ్మ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ కనకదుర్గ అమ్మవార్లకు కవురు వెంకన్న, అనసూయ దంపతుల కుమారుడు కవురు ఈశ్వరరావు, హేమపద్మ దంపతులు, కుటుంబ సభ్యులు గ్రామ ఆడపడుచులు, ఆలయాల కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతో కలిసి శనివారం అమ్మవార్లకు ఆషాడ మాసం పురస్కరించుకొని సారే సమర్పించారు. ఈ సారె కవురు ఈశ్వరరావు ఇంటి నుంచి ప్రారంభమై మేళ తాళాలు, గరగల నృత్యాలు, తీన్మార్, బాణసంచాలతో గ్రామోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి మహిళలు పెద్దఎత్తున వచ్చి ఆషాడం సారెను సమర్పించారు. ముందుగా మహిళలు పసుపు నీళ్ల బిందెలతో, సారెకు సంబందించిన వివిధ రకాల స్వీట్లు, అరటిగెలలు, చలివిడి పానకాలు, పసుపు కుంకుమ, చీరలు, జాకెట్లు తీసుకుని ప్రదర్శనగా ఆలయానికి విచ్చేసి అమ్మవార్లకు ఆషాడం సారెను సమర్పించారు. అమ్మవార్లకు ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. వర్షం కురవాలని, పంటలు బాగా పండాలని, అమ్మవార్ల కరుణతో ఆయురారోగ్యాలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని పూజలు చేశారు. గ్రామమంతా అమ్మవార్ల నామస్మరణలతో మారుమ్రోగింది. గ్రామ ప్రజలు, గ్రామస్తులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయుడు స్వర్గీయ కే గంగన్న 13వ వర్ధంతి..



**కంబదూరు ఆగస్టు 8:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఉన్న జయం అదెప్ప సేవా మందిర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతంలో (డ్రాయింగ్) ఉపాధ్యాయుడు గా విధులు నిర్వహించిన, స్వర్గీయ కే గంగన్న, 13వ వర్ధంతి కార్యక్రమం రేపు అనగా 9-8-2026 (ఆదివారం) అనంతపురం నగరంలోని వారి స్వగృహంలో నిర్వహిస్తున్నట్లు అతని కుటుంబ సభ్యులు శనివారం తెలిపారు

# ఇంపార్టెంట్ ఈ వార్త ఫోటోలతో ప్రచురణ చేయగలరు

**అభివృద్ధే మంత్రి నిమ్మల శ్వాస.. ధ్యాస: శ్రీనివాసరావు (వాసు)**

**పాలకొల్లు నియోజకవర్గం అభివృద్ధి.. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మంత్రి కృషి**


**రూ.50 లక్షలతో ఐదు గ్రామాల్లో సిసి రహదాలకు శంకుస్థాపన**





**పోడూరు, (ప్రజా జ్యోతి), - ఆగస్టు -08 :** అన్న నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) ఆశయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహాయ సారథ్యంలో పాలకొల్లు నియోజకవర్గమే కుటుంబంగా ప్రజలే సభ్యులుగా ప్రజల అభివృద్ధి సంక్షేమమే శ్వాస, ధ్యాసగా శక్తివంచన లేకుండా స్థాయికి మించిన సేవే తపనతో పాలకొల్లు నియోజకవర్గంలో పాలకొల్లు, యలమంచిలి, పోడూరు మండలాల అభివృద్ధికి పాలకొల్లు హ్యాట్రిక్ ఎమ్మెల్యే, రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని పోడూరు మండల ప్రధాన కార్యదర్శి, వద్దిపర్రు ఎంపీటీసీ మాజీ సభ్యుడు శీలం శ్రీనివాసరావు(వాసు) స్పష్టం చేశారు. శనివారం పోడూరు మండలంలో వద్దిపర్రు, జిన్నూరు, పెనుమదం, మట్టపర్రు, కొమ్ముచిక్కాల గ్రామాల్లో రూ.10 లక్షల వ్యయంతో ఐదు గ్రామాల్లో మొత్తం రూ. 50 లక్షలతో సిసి రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వద్దిపర్రులో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టిడిపి మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు భూమి పూజలు పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ మంత్రి నిమ్మల రామానాయుడు రెండేళ్లలో గ్రామ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపి రూ.కోట్లాది మంజూరు చేయించారన్నారు. యూనిట్ ఇన్చార్జి, జిన్నూరు నీటి సంఘం అధ్యక్షుడు కుక్కల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి మంత్రి రామానాయుడుకు సాటి ఎవరూ లేరన్నారు. ఎంపీటీసీ సభ్యురాలు విప్పర్తి శారద చిట్టిబాబు మాట్లాడుతూ మంత్రి రామానాయుడు మహిళలు, గ్రామ ఆడపడుచులకు కాళ్లకు మట్టి అంటకుండా సిసి రహదారులు, డ్రైయిన్లు నిర్మాణానికి కృషి కృషి చేస్తున్నారన్నారు. నిండు నూరేళ్లు ఆరోగ్యంతో మరింత అభివృద్ధి పనులు, అందుకు ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. మాజీ సర్పంచి వడ్లపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు అండదండలతో హ్యాట్రిక్ సాధించిన ఎమ్మెల్యే మంత్రి నిమ్మల రామానాయుడు గ్రామంలో రూ.4 కోట్లకు పైగా పనులు చేపట్టారన్నారు. ఇంటింటా ప్రచారంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల లబ్ధితో సంతోషంగా ఉన్నారన్నారు. రెండేళ్ల పాలనలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, డీఎస్సీ భర్తీతో నిరుద్యోగులకు ఉద్యోగాలు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) సాయంతో ప్రజలు మేలు పొందుతున్నారని అందుకు గ్రామం తరపున ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. జనసేన నాయకుడు కడిమి సాయి పుట్టినరోజు సందర్భంగా కేక్ ను కట్ చేసి నాయకులు పంచుకున్నారు. కార్యక్రమంలో జిన్నూరు మాజీ ఉప సర్పంచ్ ఎలకల శ్రీనివాస్, టిడిపి గ్రామ అధ్యక్షుడు మామిడిశెట్టి నాగరాజు, కార్యదర్శి వడ్లపాటి రంగ, తిరుమాని దుర్గాప్రసాద్, మల్లుల గిరీష్, బొక్క నరేష్, కడిమి వెంకటేశ్వరరావు (చిన్ని), బొక్క నాగేశ్వరరావు, కడలి శ్రీనివాసు, పంచాయతీ కార్యదర్శి జె.చిట్టిబాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్రో, ఆర్టీసీ బస్సు కామన్ పాస్




**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ప్రజా రవాణా వ్యవస్తను ఒకే తాటిపైకి తెచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, హైదరాబాద్ మెట్రో రైల్ కీలక ముందడుగు వేశాయి. ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించి, వారి ప్రయాణాన్ని మరింత సులభతరం చేసేందుకు కామన్ పాస్ విధానాన్ని అమలులోకి తీసుకురావాలని నిర్ణయించాయి. ఈ నిర్ణయం హైదరాబాద్ నగర రవాణా రంగంలో ఒక విప్లవాత్మక మార్పుగా నిలవనుంది. ఇప్పటి వరకు ఆర్టీసీ బస్సులకు, మెట్రో రైళ్లకు వేర్వేరుగా టికెట్లు లేదా పాస్‌లు తీసుకోవాల్సిన వచ్చేది. కానీ రాబోయే రోజుల్లో ఒకే పాస్‌తో మెట్రో రైళ్లు, నగరంలోని వివిధ రకాల ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించవచ్చు. అంతేకాకుండా, మెట్రో స్టేషన్ల నుంచి గమ్య స్థానాలకు చేరుకోవడానికి ఆర్టీసీ ఉపయోగించుకునే వెసులుబాటు కల్పించనున్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశాల మేరకు రవాణా శాఖ అధికారులు ఈ కార్యాచరణను వేగవంతం చేశారు. ఇటీవల బస్ భవన్‌లో ఆర్టీసీ, హెచ్ఎంఆర్ఎల్, ఎల్ అండ టీ మెట్రో అధికారులు సమావేశమై దీనిపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కామన్ పాస్ విధానం వెనుక ప్రధానంగా మూడు లక్ష్యాలు ఉన్నాయి. ప్రయాణికులు ఆర్టీసీ బస్ దిగి మెట్రో ఎక్కేటప్పుడు లేదా మెట్రో నుంచి బస్‌కు మారేటప్పుడు పదే పదే టికెట్లు తీసుకోవాల్సి అవసరం ఉండదు. వేర్వరుగా పాస్‌లు తీసుకోవడం కంటే ఒకే పాస్ ఉండం వల్ల ప్రయాణికులకు ఛార్జీల భారం తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం నగరంలో ప్రతి రోజూ 22 లక్షల మంది బస్సుల్లో4.7 లక్షల మంది మెట్రోలో ప్రయాణిస్తున్నారు. ఉమ్మడి పాస్‌లు వస్తే సంఖ్య మరింత పెరగవచ్చు. ప్రస్తుతానికి దీనిపై ప్రాథమిక నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి పాస్‌ల ఛార్జీల నిర్ధారణ, పాస్‌ల రూపకల్పనపై మెట్రో అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ వారంలోనే ఊజఓం ప్రతిపాదించిన ఉమ్మడి మొబైల్ యాప్ గురించి, ఛార్జీల గురించి మరోసారి సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో ధరలపై స్పష్టత వచ్చిన వెంటనే ఈ పాస్‌లను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రస్తుతం ఆర్టీసీలో ఉన్న డైలీ, మంత్లీ పాస్‌లనే మెట్రోకు కూడా వర్తింపజేసేలా అధికారులు ప్లాన్ చేస్తున్నారు. అదనంగా ఇప్పటి వరకు లేని వీక్లీ పాస్ సౌకర్యాన్ని కూడా కొత్తగా ప్రవేశపెట్టనున్నారు. ప్రస్తుతం ఆర్టీనరీ బస్‌లకు నెలకు 1600, మెట్రో ఎక్స్‌ప్రెస్‌కు నెలకు 1800, మెట్రో డీలక్స్‌కు 2200, డైలీ పాస్ 150 రూపాయలుగా వసూలు చేస్తున్నారు. కామన్ పాస్ విధానం వస్తే, మెట్రోరైళ్లతోపాటు ఈ మూడు రకాల బస్‌లలోనూ ఒకే పాస్‌తో ప్రయాణించవచ్చు. అయితే మెట్రో రైళ్లకు మాత్రమే పరిమితమయ్యేలా డైలీ, వీక్లీ, మంత్లీ పాస్‌లను కూడా ప్రత్యేకంగా తీసుకురానున్నారు.

# న్యాయం చేయకపోతే సూసైడ్...

## జీవితాన్ని మార్చేసినా ఒక్క పోస్ట్...

**తిరుపతి :** సోషల్ మీడియాలో నాటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్ట్ పెట్టినందుకు తనను కిడ్నాప్ చేసి భూమన కరుణాకర్ రెడ్డి, ఆయన కుమారుడు అనుచరులు కిడ్నాప్ చేసి చితకబాదారని రాజంపేటకు చెందిన మణి అనే బాధితుడు ప్రెస్‌మీట్ పెట్టాడు. నేటి ఈ కేసులో తనకు న్యాయం జరగలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం న్యాయం చేయకపోతే జగన్ ఇంటి ముందే ఆత్మహత్య చేసుకోవాల్సి ఉంటుందని ప్రకటించారు. బాధితుడు పత్తిమణి తెలిపిన వివరాలు ప్రకారం 2023 జూన్11న ఈ ఘటన జరిగింది. అప్పట్లో అధికార పార్టీలో ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు అభినయ్ రెడ్డి సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. నారా లోకేష్, పవన్ కల్యాణ్‌ను తిరుపతిలో అడుగు పెట్టనివ్వబోమని వార్నింగ్ ఇచ్చారు. దీనికి స్పందించిన రాజంపేటకు చెందిన పత్తిమణి... రియాక్ట్ అయ్యాడు. ఇది రాచరిక పాలన కాదు, ప్రజాస్వామ్యం. ఎవరైనా ఎక్కడికైనా వెళ్లవచ్చు. అని కామెంట్ చేశాడు. ఈ చిన్న వ్యాఖ్యే జీవితాన్ని మార్చేసిందని అంటున్నారు. రాజంపేటలోని ఓ హోటల్‌లో టీ తాగుతున్న తనను భూమన అనుచరులు సుమారు 14 మంది మాటువేసి పట్టుకున్నారని చెప్పాడు. కళ్లల్లో కారం కొట్టి, ఇనుప రాడ్లతో విచక్షణారితంగా చితకబాది, కారులో కిడ్నాప్ చేసి తీసుకెళ్లారని వివరించాడు. 2023 జూన్ 11 ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 3 గంటల మధ్య జరిగినట్టు బాధితుడు చెబుతున్నాడు. తనను తీసుకెళ్లి ఓబులవారిపల్లి ప్రాంతానికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. కేవలం రాజకీయ భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేసినందుకే ఈ దాడి జరిగినట్టు బాధితుడు పేర్కొన్నారు. “ మా గురించి కామెంట్ పెట్టడానికి నీకు ఎంత ధైర్యం’ అంటూ కులం పేరుతో దూషిస్తూ తన ప్రాణాలు తీయడానికి ప్రయత్నించారని పత్తిమణి ఆవేదన వ్యక్తం చేశారు. కిడ్నాప్ చేసిన తర్వాత నిందితులు భూమన కరుణాకర్ రెడ్డికి వీడియో కాల్ చేశారని, ఆ కాల్‌లో పత్తిమణి రక్తసిక్తమైన స్థితిని చూపించారని బాధితుడు వివరించాడు. ‘ వీడి నాలుక కదా మాట్లాడింది, ఆ నాలుక కోసేయండి, చంపేసి శేషాచలం అడవుల్లో పడేయండి” అని భూమన కరుణాకర్ రెడ్డి ఆదేశించినట్టు మణి ఆరోపించారు. వారు చేసిన దాడిలో తన ముక్కు పూర్తిగా దెబ్బతిందని, ప్రస్తుతం ముక్కుతో గాలి పీల్చుకోలే స్థితిలో ఉన్నానని, ఐదు నిమిషాలు మాట్లాడితే ఆయాసం వస్తుందని, కన్ను కూడా దెబ్బతిన ఆపరేషన్ చేయంచుకున్నానని ఆయన తెలిపారు. బాధితుడు చావుబతుకుల మధ్య ఆసుపత్రిలో ఉంటే, అప్పటి రాజంపేట డీఎస్పీ చైతన్య నిందితులను సహకరించారని మణి ఆరోపించారు. నిందితులపై బలహీనమైన సెక్షన్లు పెట్టి 41ం నోటీసులతో వదిలేశారని, పైగా బాధితుడైన తనపైనే రిటర్న్ కేసులు పెట్టించారని ఆయన వాపోయారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినప్పటికీ తనకు ఇంకా బెదిరింపులు వస్తున్నాయని మణి ఆవేదన వ్యక్తం చేశారు. కేసు ఉపసంహరించుకోవాలని, లేదంటే చంపేస్తాని సుధాకర్, చైతన్య యాదవ్ వంటి వారు తన ఇంటికి వచ్చి బెదిరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. 2023 నాటి కిడ్నాప్ కేసును తిరిగి ఓపెన్ చేసి పునర్విచారణ చేయాలని డిమాండ్ చేశారు.

## అంబాపురం శ్రీ అభయాంజనేయ స్వామికి విశేష పూజలు........



**చాగలమర్రి , ఆగస్టు 08( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం అంబాపురం గ్రామంలో ( మూడురాళ్ళపల్లె గ్రామం వెళ్ళే దారిలో ) శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం వద్ద ప్రతి శనివారం వైభవంగా పూజలు నిర్వహిస్తున్నామని ఆలయ ప్రధాన అర్చకులు శంకరాచారి తెలిపారు. పూజారి మారుతి ప్రసాద్ ఆధ్వర్యములో గణపతి పూ జ నిర్వహించారు. ప్రతి శనివారం దాదాపుగా 1000 మందికి పైగా రాత్రి అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భజన బృందంతో ప్రతి శనివారం భజన కార్యక్రమం చేస్తున్నారు. పూజకు కదిరిపురం తాండా వాసులు ఉభయదారులుగా మీటే మీటియ నాయక్ ధర్మపత్ని లక్ష్మీదేవి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## చాగలమర్రిలో కుండపోత వర్షం..

**ప్రధాన రోడ్లపై పొంగిపొలుతున్న మురికి నీరు..**

**పశువుల ఆసుపత్రి వద్ద ప్రవహిస్తున్న మురికి నీరు**

**ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రవహిస్తున్న డ్రైనేజీ కాలువ మురికి నీరు**

**తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో నిలిచి ఉన్న వర్షపు నీరు**



**చాగలమర్రి , ఆగస్టు 8 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** ఉన్నపాటున కురిసిన కుండపోత వర్షంతో వర్షపు నీరు డ్రైనేజీ కాలువలలో నిండి ప్రవహించడంతో మురికి నీరు ప్రధాన రోడ్లపైకి వచ్చాయి. శనివారం మండలంలోని పలు గ్రామాలతో పాటు గ్రామపంచాయతీలో వర్షపు నీరు ప్రవహించాయి. ఆర్టీసీ బస్టాండులో గుంతలలో నిలిచిన వర్షపు నీటితో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. బస్సులు కూడా బస్టాండులోకి రాకుండా వెళ్లిపోయాయి. డ్రైనేజీ కాలువలలో పలువురు చెత్త, పలు వ్యర్థ పదార్థాలు వేయడంతో మురికి నీరు సాఫీగా ప్రవహించకపోవడంతో ఎక్కడికక్కడ డ్రైనేజీ కాలువ నీళ్లు స్తంభించిపోయాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో, పశువుల ఆసుపత్రి ప్రాంగణంలో, తహశి ల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మురుగునీరు నిలిచిపోయాయి. దీంతో దుర్వాసన వస్తుందని స్థానికులు తెలిపారు. నీరు నిలువ లేకుండా దోమలకు ఆవాసాలుగా కాకుండా ఉండేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నూతన స్మశానవాటిక ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా

**ఇరవై లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో**




**దువ్వూరు,ఆగస్టు 8 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలం గుడిపాడు గ్రామంలో 20 లక్షల నిధులతో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిర్మించిన నూతన స్మశానవాటికను శనివారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నామని పేర్కొన్నారు.గుడిపాడు గ్రామ ప్రజలకు ఎంతోకాలంగా అవసరమైన స్మశానవాటికను 20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోరెడ్డి వెంకట రమణారెడ్డి, పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు, ఏపీఓ లక్ష్మి నారాయణ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాకు మేమే మహారాజులం అంటున్న రేషన్ మాఫియా విక్రమార్కులు మమ్మల్ని ఎవరూ ఆపలేరు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అనంతపురం జిల్లా పామిడి పట్టణం లో రేషన్ మాఫియా బియ్యం దందా యధావిధిగా సాగుతుంది పట్టించుకోని అధికారులు ఉన్నంతవరకు మేము సైతం అంటున్నా బియ్యం వ్యాపారస్తులు ఇక్కడ 15 రూపాయలతో కొనుగోలు చేసి పక్క రాష్ట్రం వారికి 45 రూపాయలు నుండి 50 రూపాయల వరకు పోగు చేసుకుంటున్నారు పేద ప్రజలకు ఇచ్చిన బియ్యాన్ని నీలువనా దోచేస్తున్నారు అధికారులకు చెప్పిన చూసి చూడనట్లు పోతున్నారు ఎలిన్ ప్రభావం వల్ల.పంటలకు వర్షం లేక అల్లాడిపోతున్న ప్రజలు ఇప్పుడు పేద ప్రజలకు ఇచ్చిన ఈ రేషను.బియ్యాన్ని పక్క రాష్ట్రాల వారికి అమ్ముతూ డబ్బులు పోగు చేసుకుంటున్నారు ఇప్పటికైనా స్పందించి అధికారులు పేద ప్రజలకు ఇచ్చిన బియ్యాన్ని కాపాడాలని ప్రజలు వాపోతున్నారు ఈ ఎలినో ప్రభావం వల్ల వర్షాలు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అలాగే ఆ దందా చేసే వారిపై చర్యలు తీసుకోలేక పోతున్నారు పక్క సమాచారం అందిన చూసి చూడనట్లు అధికారులు పోతున్నారు.



# ఆసుపత్రి పాలైన అవికా గోర్

## 104 డిగ్రీల జ్వరంలోనూ షూటింగ్ చేసిన 'చిన్నారి పెళ్లికూతురు'

టెలివిజన్ ప్రేక్షకులను ఎంతగానో అలరించిన 'బాలికా వధు' (చిన్నారి పెళ్లికూతురు) ఫేమ్ అవికా గోర్ ప్రస్తుతం అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. గత కొన్ని రోజులుగా తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్న ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించగా డెంగ్యూ పాజిటివ్‌గా తేలింది. ప్రస్తుతం ఆమె ముంబైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అవికా గోర్ భర్త మిలింద్ చంద్వానీ సోషల్ మీడియా వేదికగా ఆమె ఆరోగ్య పరిస్థితిని వెల్లడించారు. గత ఐదు రోజులుగా ఆమె ఏకంగా 104 డిగ్రీల జ్వరంతో బాధపడుతున్నప్పటికీ, షూటింగ్‌కు ఎలాంటి అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో తన వృత్తిపై ఉన్న అంకితభావాన్ని చాటుకున్నారు. నిర్మాతలకు నష్టం జరగకూడదనే ఆలోచనతో ఆమె తీవ్ర అనారోగ్యంలోనూ షూటింగ్‌లలో పాల్గొనడమే కాకుండా, ఒక యాడ్ షూట్ కోసం ఢిల్లీకి కూడా ప్రయాణించారు. అయితే నీరసం మరియు జ్వరం మరింత పెరగడంతో ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. ఆసక్తికరమైన విషయమేమిటంటే, ఆమె నటించిన సరికొత్త హిందీ మ్యూజిక్ ఆల్బమ్ 'బుఖార్' (జ్వరం) విడుదలైన రోజే ఆమె నిజంగానే జ్వరంతో ఆసుపత్రిపాలవడం గమనార్హం. ఆసుపత్రి మంచంపై నుంచే తన పాట విడుదలైన విషయాన్ని అభిమానులతో పంచుకున్న ఆమె, తన ప్లేట్‌లెట్ కౌంట్ తగ్గుతోందని, డెంగ్యూ ప్రభావం చాలా తీవ్రంగా ఉందని పేర్కొంటూ విక్టరీ సింబల్ చూపించారు. బాలనటిగా కెరీర్ ప్రారంభించి దేశవ్యాప్తంగా అపారమైన గుర్తింపు తెచ్చుకున్న అవికా గోర్ త్వరగా కోలుకోవాలని ఆమె అభిమానులు, సినీ ప్రముఖులు ఆకాంక్షిస్తున్నారు.




# కొరియన్ కనకరాజు'.. ఫస్ట్‌డే కలెక్షన్స్ ఎంతంటే..

చాలా రోజుల తర్వాత మెగాహీరో వరుణ్ తేజ్ డీసెంట్ హిట్ కొట్టాడు. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు'. నిన్న(ఆగస్ట్ 7) ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రానికి..తొలి రోజు మిశ్రమ స్పందన లభించింది. కథగా చూస్తే ఈ హారర్ కామెడీ రొటీన్ అయినప్పటికీ.. కామెడీ సీన్లు వర్కౌట్ అయ్యాయని పలు వెబ్‌సైట్లు తమ రివ్యూల్లో పేర్కొన్నాయి. అయితే టాక్‌తో సంబంధం లేకుండా తొలి రోజు ఈ చిత్రం భారీ వసూళ్లనే సాధించింది. మొదటి రోజు ప్రపంచ వ్యాప్తంగా రూ. 10.20 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించిన మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ మధ్యకాలంలో వరుణ్ నటించిన చిత్రాలేవి ఫస్ట్‌డే ఈ స్థాయిలో కలెక్షన్స్ రాబట్టలేదనే చెప్పాలి. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రితికా నాయర్ హీరోయిన్‌గా నటించింది. సత్య, సునీల్ ఇతర కీలక పాత్రలు పోషించారు. తమన్ సంగీతం అందించాడు.

# రవితేజ 'ఇరుముడి' ట్రైలర్‌కు ముహూర్తం ఫిక్స్.. భీమవరంలో గ్రాండ్‌గా రిలీజ్!

మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఇరుముడి'. 'నిన్ను కోరి', 'టక్ జగదీష్' వంటి చిత్రాలతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న శివ నిర్వాణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. ఇప్పటివరకు సినిమాకు సంబంధించి విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్, ఇతర ప్రచార చిత్రాలు ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్‌ను అందుకున్నాయి. ముఖ్యంగా కుటుంబ కథాంశానికి భక్తి అంశాలను జోడించి సినిమాను రూపొందిస్తున్నట్లు తెలుస్తుండటంతో 'ఇరుముడి'పై అంచనాలు మరింత పెరిగాయి.




ఇప్పటివరకు వచ్చిన ప్రమోషనల్ కంటెంట్‌తో సినిమాపై బజ్ క్రియేట్ చేసిన మేకర్స్.. ఇప్పుడు అతిపెద్ద ప్రమోషనల్ అప్‌డేట్‌కు సిద్ధమయ్యారు. అదే 'ఇరుముడి' థియేట్రికల్ ట్రైలర్. తాజా సమాచారం ప్రకారం ఆగస్టు 12న 'ఇరుముడి' ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. భీమవరంలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఈ ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి చిత్ర బృందంతో పాటు అభిమానులు, సినీ ప్రేక్షకులు భారీగా హాజరయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే 'ఇరుముడి' నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై పాజిటివ్ వైబ్స్‌ను తీసుకొచ్చింది. దీంతో ట్రైలర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కుటుంబ భావోద్వేగాలు, భక్తి అంశాలతో పాటు రవితేజకు సంబంధించిన మాస్ ఎలివేషన్స్‌ను ట్రైలర్‌లో ఎలా చూపించారనేది ఆసక్తికరంగా మారింది. ట్రైలర్ కూడా ప్రేక్షకులను మెప్పిస్తే సినిమా విడుదలకు ముందే హైప్ మరింత పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా రవితేజను శివ నిర్వాణ ఏ తరహా పాత్రలో చూపించారనే విషయం ట్రైలర్ ద్వారా స్పష్టత వచ్చే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. ఈ సినిమాలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తున్నారు. రవితేజ కుమార్తె పాత్రలో బేబీ నక్షత్ర కనిపించనుంది. కుటుంబ బంధాలు, భావోద్వేగాలకు ప్రాధాన్యత ఉన్న కథలో ఈ తండ్రీకూతుళ్ల బంధం కీలకంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. మాస్ మహారాజా ఇమేజ్‌కు భిన్నంగా కుటుంబ భావోద్వేగాలను, భక్తి అంశాలను కలగలిపి శివ నిర్వాణ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. దీంతో 'ఇరుముడి' రవితేజ కెరీర్‌లో మరో విభిన్నమైన సినిమాగా నిలుస్తుందా అన్న ఆసక్తి నెలకొంది. కాగా 'ఇరుముడి' ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. రిలీజ్‌కు కేవలం కొద్ది రోజుల ముందు ఆగస్టు 12న ట్రైలర్‌ను విడుదల చేయడం ద్వారా ప్రమోషన్స్‌ను మరింత వేగవంతం చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# నాని--సుజీత్ 'బ్లడీ రోమియో'లో హీరోయిన్‌గా లెనిన్ బ్యూటీ

### మరో క్రేజీ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్?

టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్'తో బిజీగా ఉన్నారు. ఈ సినిమా పూర్తయిన వెంటనే సెన్సేషనల్ డైరెక్టర్ సుజీత్‌తో కలిసి ఓ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటించనున్నారు. ఇప్పటికే 'ఓజీ'తో తన మార్క్ చూపించిన సుజీత్ దర్శకత్వంలో నాని హీరోగా నటిస్తుండటంతో ఈ ప్రాజెక్టుపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు 'బ్లడీ రోమియో' అనే విభిన్నమైన టైటిల్‌ను ఖరారు చేసినట్లు సమాచారం. గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో సాగే యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం అక్టోబర్ నుంచి షూటింగ్ ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. నిహారిక ఎంటర్‌టైన్మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించనుంది. ఇప్పటివరకు ఈ సినిమాలో నాని సరసన ఎవరు హీరోయిన్‌గా నటించనున్నారనే అంశంపై సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం యంగ్ అండ్ గ్లామరస్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేను ఈ ప్రాజెక్ట్ కోసం సంప్రదించినట్లు తెలుస్తోంది. దర్శకుడు సుజీత్, నిర్మాతలు ఇప్పటికే భాగ్యశ్రీతో చర్చలు జరిపినట్లు, కథతో పాటు తన పాత్ర నచ్చడంతో ఆమె కూడా ఈ సినిమాకు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపినట్లు ఫిలింనగర్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయంపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మోడలింగ్ రంగం నుంచి సినిమాల్లోకి వచ్చిన భాగ్యశ్రీ బోర్సే.. మాస్ మహారాజా రవితేజ సరసన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమయ్యారు. తొలి సినిమాతోనే తన స్క్రీన్ ప్రెజెన్స్, గ్లామర్‌తో పాటు నటనతోనూ ఆకట్టుకున్న ఆమెకు మంచి గుర్తింపు లభించింది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ నటించిన 'కింగ్డమ్', రామ్ పోతినేని 'ఆంధ్ర కింగ్ తాలుకా' వంటి చిత్రాల్లో నటించి తన పరిధిని పెంచుకున్నారు. ఇక అక్కినేని అఖిల్ హీరోగా తెరకెక్కిన 'లెనిన్' సినిమాతో భాగ్యశ్రీ బోర్సేకు మరింత క్రేజ్ వచ్చింది. ఈ సినిమాలో ఆమె నటనకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడంతో పాటు, సినిమా విజయం ఆమెకు వరుస అవకాశాలు తెచ్చిపెడుతోంది. ఒకవైపు వరుస విజయాలతో నాని మంచి ఫామ్‌లో ఉండగా.. మరోవైపు 'ఓజీ'తో సుజీత్‌పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ ఇద్దరి కలయికలో 'బ్లడీ రోమియో' తెరకెక్కనుండటంతో సినిమాపై ఇప్పటి నుంచే ఆసక్తి నెలకొంది. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నారన్న వార్త నిజమైతే నాని--భాగ్యశ్రీ జోడీకి ఇదొక కొత్త కాంబినేషన్ కానుంది.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,